నల్లగొండ
# వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
శుక్రవారం 12 డిసెంబర్ 2025 16 పేజీలు





- స్వగ్రామాల్లో ఓటేసిన ప్రజా ప్రతినిధులు
- యాదాద్రి భువనగిరి జిల్లాలో 92.88 శాతం పోలింగ్
- ఓటు హక్కు వినియోగించుకున్న లక్ష 44వేల 483 మంది ఓటర్లు
- అత్యధికంగా బొమ్మలరామారం మండలంలో..
- అత్యల్పంగా ఆలేరు మండలంలో పోలింగ్ శాతం నమోదు

## మొదటి విడత పోలింగ్

# ప్రశాంతం..




యాదాద్రి భువనగిరి జిల్లాలో పంచాయతీ ఎన్నికల పోలింగ్ శనివారం పూర్తి స్థాయిలో ప్రజాస్వామ్యోత్స వాన్ని తలపించింది. ఉదయం 7 గంటలకే చాలా మండలాల్లో పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్ల క్యూలు కనిపించాయి. మధ్యాహ్నం తర్వాత వేడి తగ్గడంతో యువత నుంచి మహిళల వరకు కేంద్రాలవైపు భారీగా తరలి వచ్చారు. చివరకు మొత్తం 92.88 శాతం పోలింగ్ నమోదు కావడం జిల్లాలోనే కాక రాష్ట్ర వ్యాప్తంగా చర్చనీయాంశమైంది.

యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త

పోటెత్తిన ఓటర్లు పెరిగిన పోలింగ్ శాతం.. ఫలించిన అధికారుల వ్యూహాలు 2లో

## మొదటి ఓటే.. చివరి ఓటాయె..

### లారీ ఢీ కొని యువకుడు మృతి



2లో



# పోటెత్తిన ఓటర్లు

2లో

పెరిగిన పోలింగ్ శాతం
ప్రశాంతంగా కొనసాగిన పోలింగ్ సరళి
ఫలించిన అధికారుల వ్యూహాలు
స్వగ్రామాల్లో ఓటేసిన ప్రజా ప్రతినిధులు
యాదాద్రి భువనగిరి జిల్లాలో 92.88 శాతం పోలింగ్

యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త : యాదాద్రి భువనగిరి జిల్లాలో పంచాయతీ ఎన్నికల పోలింగ్ శనివారం పూర్తిస్థాయిలో ప్రజాస్వామ్యోత్సవాన్ని తలపించింది. ఉదయం 7 గంటలకే చాలా మండలాల్లో పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్ల క్యూలు కనిపించాయి. మధ్యాహ్నం తర్వాత వేడి తగ్గడంతో యువత నుంచి మహిళల వరకు కేంద్రాలవైపు భారీగా తరలి వచ్చారు. చివరకు మొత్తం 92.88 శాతం పోలింగ్ నమోదు కావడం జిల్లాలోనే కాక రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాం శమైంది.



### ఎవ్వరూ ప్రతీకార చర్యలకు

# పాల్పడవద్దు..

### ఎన్నికల ప్రక్రియను పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఎస్పీ

2లో

నూతనకల్, ప్రభాతవార్త : మండల కేంద్రంతోపాటు మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో ఎన్నికల ప్రక్రియ లెక్కింపు ను సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందు లాల్ పవర్ ఎస్పీ నరసింహులు గురువారం పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎన్నికలను ప్రశాంతంగా జరిగేందుకు సహకరించాలని గ్రామంలో అలజడులు సృష్టిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

పోటెత్తిన ఓటర్లు పెరిగిన పోలింగ్ శాతం

# మొదటి విడత పోలింగ్ ప్రశాంతం...

ఫలించిన అధికారుల వ్యూహాలు

స్వగ్రామాల్లో ఓటేసిన ప్రజా ప్రతినిధులు

యాదాద్రి భువనగిరి జిల్లాలో **92.88** శాతం పోలింగ్

ఓటు హక్కు వినియోగించుకున్న లక్ష **44**వేల **483** మంది ఓటర్లు

అత్యధికంగా బొమ్మలరామారం మండలంలో..

అత్యల్పంగా ఆలేరు మండలంలో పోలింగ్ శాతం నమోదు

**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త :** యాదాద్రి భువనగిరి జిల్లాలో పంచాయతీ ఎన్నికల పోలింగ్ శనివారం పూర్తిస్థాయిలో ప్రజాస్వామ్యోత్స వాన్ని తలపించింది. ఉదయం 7 గంటలకే చాలా మండలాల్లో పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్ల క్యూలు కనిపించాయి. మధ్యాహ్నం తర్వాత వేడి తగ్గడంతో యువత నుంచి మహిళల వరకు కేంద్రాలవైపు భారీగా తరలి వచ్చారు. చివరకు మొత్తం 92.88 శాతం పోలింగ్ నమోదు కావడం జిల్లాలోనే కాక రాష్ట్రవ్యాప్తంగాచర్చనీయాంశమైంది.

### ప్రశాంతంగా కొనసాగిన పోలింగ్ సరళి..

జిల్లాలోని తొలి విడత ఆత్మకూరు, ఆలేరు, యాదగిరిగుట్ట ,తుర్కపల్లి, బొమ్మలరామారం, రాజాపేట మండలాల్లో ఎన్నికల నిర్వహించారు . తొలి విడత 1503 గ్రామపంచాయతీలకు 12 86 వార్డు స్థానాలకు గాను ఎన్నికల అధికారి ఎన్నికల నిర్వహణకు ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేశారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో మొదటి విడత 16 గ్రామ పంచాయతీలు, 243 వార్డులు ఏకగ్రీవం అయ్యాయి. మిగిలిన 137 గ్రామపంచాయతీ స్థానాలకు 397 మంది అభ్యర్థులు, 1040 వార్డులకు గాను2436 మంది పోటీపడ్డారు . శనివారం జరిగిన పోలింగ్లో ఎటువంటి గందరగోళం లేకుండా ఓటింగ్ ప్రశాంతంగా సాగింది. ఆయా పార్టీల అనుయాయుల మధ్య చిన్నపాటి వాగ్వాదాలు చోటుచేసుకున్నా, పోలీసులు వెంటనే జోక్యం చేసుకోవడంతో పెద్ద సమస్యలు తలెత్తలేదు.

### ఫలించిన అధికారుల వ్యూహాలు..

ఈసారి ఎన్నికల్లో పోలింగ్ శాతం పెరగడానికి అధికార యంత్రాంగం తీసుకున్న ముందస్తు చర్యలు ప్రధాన కారణమని అధికారులు చెబుతున్నారు.గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో ఓటర్ల జాబితాలను పారదర్శకంగా ప్రదర్శించడం,స్వచ్ఛందసేవకులను నియమించి ఓటర్లను ప్రోత్సహించడం,ప్రతి కేంద్రాన్ని మైక్రో అబ్జర్వర్లు, వెబ్‌కాస్టింగ్ పర్యవేక్షణతో కవర్ చేయడం, మహిళల కోసం స్పందన కేంద్రాలు, ప్రత్యేక షెడ్లు ఏర్పాటు ఈ చర్యలు ఓటర్లలో నమ్మకం పెంచి పోలింగ్ శాతాన్ని మరింత పెంచాయి.

### స్వగ్రామాల్లో ఓటేసిన ప్రజా ప్రతినిధులు....

ఎమ్మెల్యే, మాజీ ప్రజాప్రతినిధులు, జడ్పీటీసీ,ఎంపీటీసీలు తమ స్వగ్రామాల్లో కుటుంబ సభ్యులతో కలిసి ఓటు హక్కు వినియోగించారు. ప్రజాప్రతినిధులు ప్రజలతోపాటు సాధారణ ఓటర్ల లైన్లో నిలబడి ఓటు వేయడం ఓ మంచి సందేశంగా మారింది. పలువురు నేతలు ప్రజాస్వామ్యంలో ఓటు విలువను వివరించి యువతను ఎక్కువగా స్పందించేందుకు పిలుపునిచ్చారు. స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ విప్, బీర్ల ఐలయ్య తన స్వగ్రామమైన యాదగిరిగుట్ట మండలం సైదాపురం గ్రామంలో కుటుంబ సభ్యులతో కలిసి ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఆత్మకూరు మండలం పారుపల్లి గ్రామంలో ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్, యాదగిరిగుట్ట మండలం వంగపల్లి గ్రామంలో మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డిలు తమ కుటుంబ సభ్యులతో కలిసి పోలింగ్ కేంద్రాలకు వెళ్లి ఓటు హక్కును వినియోగించుకున్నారు.

### ఏ మండలంలో ఎంత పోలింగ్...

జిల్లాలో మొత్తం లక్ష 44 వేల 483 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించారు. తొలి విడత ఎన్నికలు జరుగుతున్న మండలాల్లో 1,55వేల552 మంది ఓటర్ల కుగాను 1,44,483 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఆలేరు మండలంలో 20వేల 998మంది ఓటర్ల కుగాను 18వేల,912 మంది ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకున్నారు. అలాగే ఆత్మకూరు మండలంలో 24 వేల 948 మంది ఓటర్లకుగాను 23వేల 245 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. బొమ్మలరామారం మండలంలో 27వేల180 మంది ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకోవలసి ఉండగా అందులో 25వేల692 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు .రాజాపేట మండలంలో 29వేల 145 మంది ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకోవాల్సి ఉండగా 26వేల684 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు .తుర్కపల్లి మండలంలో 26వేల361 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవలసి ఉండగా 24వేల789 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. యాదగిరిగుట్ట మండలంలో 26వేల920 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవలసి ఉండగా అందులో 25 వేల 161 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మండలాలవారీగా పరిశీలిస్తే పోలింగ్ సరళి ఆసక్తికరంగా కనిపిస్తోంది.అత్యధిక పోలింగ్ బొమ్మలరామారం మండలంలో నమోదు అయింది.ఈ మండలంలోని పలు గ్రామాల్లో ఉదయం నుంచే ఓటర్లు భారీ సంఖ్యలో కేంద్రాల వద్ద కనిపించారు. గ్రామ పెద్దల, యూత్ సంఘాల చురుకైన పాల్గొనడం, రవాణా సౌకర్యాల కల్పన ఈ మండలంలో పోలింగ్ శాతాన్ని రాష్ట్ర స్థాయిలోనే అధికంగా నిలిపింది. జిల్లాలో అత్యధికంగా 94. 53 శాతం నమోదయింది . అత్యల్ప పోలింగ్ ఆలేరు మండలంలో నమోదు అయింది. పట్టణ ప్రాంతానికి సమీపం కావడంతో ఉదయం,మధ్యాహ్నం ఓటర్లు తక్కువగా రావడం కనిపించింది. బయట ఉద్యోగాలకు వెళ్లిన యువత పెద్ద సంఖ్యలో ఉండటం ఈ అంశాలు ప్రభావం చూపడంతో పోలింగ్ ఇతర మండలాలతో పోలిస్తే తగ్గింది.

### గ్రామీణ ఓటర్లలో కొత్త చైతన్యం..

ఈ ఎన్నికల్లో గ్రామీణ ప్రాంతాల్లో పెద్ద ఎత్తున మహిళలు, మొదటిసారి ఓటు వేసిన యువత ముఖ్య పాత్ర పోషించారు. సామాజిక మాధ్యమాల ప్రచారం కూడా ఈసారి పోలింగ్ శాతాన్ని పెంచిన కారణాల్లో ఒకటి. మద్యం, డబ్బు పంపిణీ వంటి అక్రమాలకు అడ్డుకట్ట వేయడంతో ఓటర్లు స్వచ్ఛందంగా పెద్ద సంఖ్యలో పాల్గొన్నట్లు అధికారులు అంచనా వేస్తున్నారు.జిల్లాలో ఇంత భారీ పోలింగ్ జరగడం అరుదుగా నమోదు అయ్యింది. ఎక్కడ ఎటువంటి ఆవాంఛనీయ సంఘటన తలెత్తకుండా జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ ఎం హనుమంతరావు ,సారథ్యంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఏ .భాస్కర్ రావు ,జిల్లా రెవెన్యూ ఆదనపు కలెక్టర్ జి వీరారెడ్డి ,జిల్లా పంచాయతీ అధికారి విష్ణువర్ధన్ రెడ్డిల పర్యవేక్షణలో చేసిన ఏర్పాట్లు కొనసాగాయి

# మొదటి ఓటే.. చివరి ఓటాయె..

లారీ ఢీ కొట్టి యువకుడి మృతి..



**బొమ్మలరామారం, ప్రభాతవార్త :** లారీ ఢీ కొట్టి యువకుడు మృతి చెందిన సంఘటన మండలంలోని రంగాపూర్ గ్రామంలో చోటు చేసుకుంది వివరాల్లోకి వెళితే రంగాపూర్ గ్రామంలో నర్సరీ ఏర్పాటు చేసుకొని జీవనం చేస్తున్న కుటుంబంలో యువకుడు కొండ సందీప్ వయసు (23) స్థానిక ఎలక్షన్లో ఓటు హక్కు వినియోగిం చుకుని వస్తుం డగా రోడ్డు దాటు తుండడంతో హైదరాబాదు నుండి వస్తున్న లారీ ఢీకొట్ట దంతో గురు వారం అక్కడికక్కడే మృతి చెందాడు బతుకుదెరువు కోసం రంగాపూర్ గ్రామానికి వచ్చిన యువకుడు ఓటు హక్కును వినియో గించుకుని తిరిగి ఇంటికి పోతున్న సమయంలో లారీ గుద్దడంతో అక్కడి కక్కడే మృతి చెందాడు మొదటిసారి ఓటు హక్కును వినియోగించుకుని వెళ్తున్న యువకునికి అదే చివరి ఓటు అయ్యింది. మృతుడి తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు బుగ్గ శ్రీశైలం తెలిపారు ఎస్సై బుగ్గ శ్రీశైలం తెలిపారు.

# తొలి అడుగు కాంగ్రెస్‌దే

మొదటి విడత పంచాయితీ ఎన్నికల్లో

కాంగ్రెస్ బలపర్చిన అభ్యర్థులకు పట్టం కట్టిన పల్లెలు

నాలుగింట మూడు వంతుల్లో కాంగ్రెస్ బలపర్చిన అభ్యర్థులే విజయం..

పరువు నిలబెట్టుకున్న బిఆర్ఎస్, అంతంత మాత్రంగానే బిజెపి పరిస్థితి..

మొదటి విడత పంచాయితీ ఎన్నికల్లో **83.59** శాతం పోలింగ్

**జయశంకర్ భూపాలపల్లి, ప్రభాతవార్త, డిసెంబరు 12:** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో నిర్వహించిన మొదటి విడత పంచాయితీ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీ బలపర్చిన అభ్యర్థులకే పల్లెలు పట్టం కట్టాయి. నాలుగింట మూడు వంతుల గ్రామ పంచాయితీల్లో అధికార పార్టీ అభ్యర్థులే గెలుపొందారు. జిల్లాలో గురువారం జరిగిన మొదటి విడత ఎన్నికల్లో 83.59 శాతం పోలింగ్ నమోదు అయ్యింది. ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు జరిగిన పోలింగ్‌లో ఓటు హక్కు వినియోగించుకునేందుకు ఉదయం నుంచే ఓటర్లు బారులు తీరారు. మధ్యాహ్నం 2 గంటల నుంచి ప్రారంభం అయిన ఓట్ల లెక్కింపు రాత్రి వరకు కొనసాగింది. మేజర్ గ్రామ పంచాయితీల్లో అధికారపార్టీ బలపర్చిన అభ్యర్థులే గెలుపొందారు. అక్కడక్కడ చెదురుముదురు ఘటనలు మినహా ఎన్నికలు ప్రశాంతంగా ముగియడంతో అధికారులు ఊపిరిపీల్చుకున్నారు.

### మొదటి విడతలో 83.59 పోలింగ్

జిల్లాలోని గణపురం, రేగొండ, గోరికొత్తపల్లి, మొగుళ్లపల్లి మండలాల్లో మొత్తం 82 గ్రామాలుండగా వీటిలో 5 గ్రామాలు, 4 సర్పంచి స్థానాలు ఏకగ్రీవం కావడంతో 77 గ్రామాలకు ఎన్నికలు జరిగాయి. మొదటి విడతలో 83.59శాతం పోలింగ్ నమోదు అయ్యింది. గణపురం 79.99, గోరికొత్తపల్లి 54.83, మొగుళ్లపల్లి 85.83, రేగొండ మండలంలో 83.59 శాతం పోలింగ్ నమోదు అయ్యింది. నాలుగు మండలాల్లో 1,07,690 మంది ఓటర్లు ఉండగా 90,021 మంది ఓటర్లు మాత్రమే ఓటు హక్కు వినియోగించుకున్నారు.

# పోటెత్తిన ఓటర్లు

పెరిగిన పోలింగ్ శాతం

ప్రశాంతంగా కొనసాగిన పోలింగ్ సరళి

ఫలించిన అధికారుల వ్యూహాలు

స్వగ్రామాల్లో ఓటేసిన ప్రజా ప్రతినిధులు

యాదాద్రి భువనగిరి జిల్లాలో **92.88** శాతం పోలింగ్

యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త

యాదాద్రి భువనగిరి జిల్లాలో పంచాయతీ ఎన్నికల పోలింగ్ శనివారం పూర్తిస్థాయిలో ప్రజాస్వామ్యోత్సవాన్ని తలపించింది. ఉదయం 7 గంటలకే చాలా మండలాల్లో పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్ల క్యూలు కనిపించాయి. మధ్యాహ్నం తర్వాత వేడి తగ్గడంతో యువత నుంచి మహిళల వరకు కేంద్రాలవైపు భారీగా తరలి వచ్చారు. చివరకు మొత్తం 92.88 శాతం పోలింగ్ నమోదు కావడం జిల్లాలోనే కాక రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశమైంది.

### ప్రశాంతంగా కొనసాగిన పోలింగ్ సరళి

..జిల్లాలోని తొలి విడత ఆత్మకూరు, ఆలేరు, యాదగిరిగుట్ట ,తుర్కపల్లి, బొమ్మలరామారం, రాజాపేట మండలాల్లో ఎన్నికల నిర్వహించారు . తొలి విడత 1503 గ్రామపంచాయతీలకు 12 86 వార్డు స్థానాలకు గాను ఎన్నికల అధికారి ఎన్నికల నిర్వహణకు ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేశారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో మొదటి విడత 16 గ్రామ పంచాయతీలు, 243 వార్డులు ఏకగ్రీవం అయ్యాయి. మిగిలిన 137 గ్రామపంచాయతీ స్థానాలకు 397 మంది అభ్యర్థులు, 1040 వార్డులకు గాను2436 మంది పోటీపడ్డారు . శనివారం జరిగిన పోలింగ్లో ఎటువంటి గందరగోళం లేకుండా ఓటింగ్ ప్రశాంతంగా సాగింది. ఆయా పార్టీల అనుయాయుల మధ్య చిన్నపాటి వాగ్వాదాలు చోటుచేసుకున్నా, పోలీసులు వెంటనే జోక్యం చేసుకోవడంతో పెద్ద సమస్యలు తలెత్తలేదు. ఫలించిన అధికారుల వ్యూహాలు..ఈసారి ఎన్నికల్లో పోలింగ్ శాతం పెరగడానికి అధికార యంత్రాంగం తీసుకున్న ముందస్తు చర్యలు ప్రధాన కారణమని అధికారులు చెబుతున్నారు.గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో ఓటర్ల జాబితాలను పారదర్శకంగా ప్రదర్శించడం,స్వచ్ఛందసేవకులను నియమించి ఓటర్లను ప్రోత్సహించడం,ప్రతి కేంద్రాన్ని మైక్రో అబ్జర్వర్లు, వెబ్‌కాస్టింగ్ పర్యవేక్షణతో కవర్ చేయడం,మహిళల కోసం స్పందన కేంద్రాలు, ప్రత్యేక షెడ్లు ఏర్పాటుఈ చర్యలు ఓటర్లలో నమ్మకం పెంచి పోలింగ్ శాతాన్ని మరింత పెంచాయి. ఏ మండలంలో ఎంత పోలింగ్...జిల్లాలో మొత్తం లక్ష 44 వేల 483 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించారు. తొలి విడత ఎన్నికలు జరుగుతున్న మండలాల్లో 1,55వేల552 మంది ఓటర్ల కుగాను 1,44,483 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఆలేరు మండలంలో 20వేల 998మంది ఓటర్ల కుగాను 18వేల,912 మంది ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకున్నారు. అలాగే ఆత్మకూరు మండలంలో 24 వేల 948 మంది ఓటర్లకుగాను 23వేల 245 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. బొమ్మలరామారం మండలంలో 27వేల180 మంది ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకోవలసి ఉండగా అందులో 25వేల692 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు .రాజాపేట మండలంలో 29వేల 145 మంది ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకోవాల్సి ఉండగా 26వేల684 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు .తుర్కపల్లి మండలంలో 26వేల361 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవలసి ఉండగా 24వేల789 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. యాదగిరిగుట్ట మండలంలో 26వేల920 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవలసి ఉండగా అందులో 25 వేల 161 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు .మండలాలవారీగా పరిశీలిస్తే పోలింగ్ సరళి ఆసక్తికరంగా కనిపిస్తోంది.అత్యధిక పోలింగ్ బొమ్మలరామారం మండలంలో నమోదు అయింది.ఈ మండలంలోని పలు గ్రామాల్లో ఉదయం నుంచే ఓటర్లు భారీ సంఖ్యలో కేంద్రాల వద్ద కనిపించారు. గ్రామ పెద్దల, యూత్ సంఘాల చురుకైన పాల్గొనడం, రవాణా సౌకర్యాల కల్పన ఈ మండలంలో పోలింగ్ శాతాన్ని రాష్ట్ర స్థాయిలోనే అధికంగా నిలిపింది. జిల్లాలో అత్యధికంగా 94. 53 శాతం నమోదయింది .అత్యల్ప పోలింగ్ ఆలేరు మండలంలో నమోదు అయింది.పట్టణ ప్రాంతానికి సమీపం కావడంతో ఉదయం,మధ్యాహ్నం ఓటర్లు తక్కువగా రావడం కనిపించింది.బయట ఉద్యోగాలకు వెళ్లిన యువత పెద్ద సంఖ్యలో ఉండటంఈ అంశాలు ప్రభావం చూపడంతో పోలింగ్ ఇతర మండలాలతో పోలిస్తే తగ్గింది.



# మేడారంలో అభివృద్ధి పనులను వేగంగా పూర్తి చేయాలి

మేడారం సమ్మక్క సారలమ్మ దేవాలయం అభివృద్ధి పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.









**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త.** మేడారం సమ్మక్క సారలమ్మ దేవాలయం అభివృద్ధి పనులను, నిర్ణీత గడువులోగా త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. సూచించారు. గురువారం ఎస్.ఎస్. తాడ్వాయి మండలం సమ్మక్క సారలమ్మ దేవాలయ గద్దెల పునరుద్ధరణ అభివృద్ధి పనులను, దేవాలయ ప్రాంగణంలోని పగిడిద్దరాజు, గోవిందరాజుల గద్దెల రాతి నిర్మాణాలను, ఆలయ ప్రాంగణ ఫ్లోరింగ్ పనులను, రాతి స్తంభాల స్థాపన నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అదనపు లేబర్ ను ఉపయోగించుకొని 24 గంటలు షిఫ్ట్ ల వారిగా పనులు చేయాలని, నిర్మాణ పనులలో నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ పనులల్లో వేగం పెంచి త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులను, గుత్తేదారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి, ఇంజనీరింగ్ అధికారులు, గుత్తేదారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీలల్లో కాంగ్రెస్ హవా

**కట్టంగూర్, డిసెంబర్ 11, ప్రభాతవార్త**

మొదటిదశ స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా గురువారం జరిగిన ఎన్నికల్లో 22 గ్రామ పంచాయతీలకు గాను మల్లారం (బిఆర్ఎస్ పార్టీ), దుగినవెల్లిలో కాంగ్రెస్పార్టీ అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మిగిలిన 20 గ్రామపంచాయతీలకు జరిగిన ఎన్నికల్లో కట్టంగూర్ సర్పంచిగా ముక్కాముల శ్యామలశేఖర్ (కాంగ్రెస్ పార్టీ రెబల్)విజయం సాధించగా, అయిటిపాముల సర్పంచిగా బెల్లి సుధాకర్ (బిఆర్ఎస్), ఈదులూరు సర్పంచిగా ఇప్పలపల్లి అనితాశ్రీను (బిఆర్ఎస్), బొల్లేపల్లి సర్పంచ్ గా వల్లపు వెంకట్ నారాయణరెడ్డి (కాంగ్రెస్ పార్టీ రెబల్), ముత్యాలమ్మగూడెం సర్పంచిగా సుంకరబోయిన సంధ్యావెంకన్న (కాంగ్రెస్ పార్టీ), నారగూడెం సర్పంచిగా కురిమిళ్ల మల్లేష్ (కాంగ్రెస్ పార్టీ రెబల్), నల్లకుంటబోళ్లు సర్పంచిగా పొన్నబోయిన సత్యనారాయణ (కాంగ్రెస్ పార్టీ), ఇస్మాయిల్పల్లి సర్పంచిగా మాద మమత సైదులు (కాంగ్రెస్ పార్టీ), గార్లబాయిగూడెం సర్పంచిగా తేలు సత్తయ్య (కాంగ్రెస్ పార్టీ), విజయం సాధించారు. అదేవిధంగా దుగినవెల్లి సర్పంచిగా మల్లెబోయిన యాదయ్య (కాంగ్రెస్పార్టీ ఏకగ్రీవం కాగా, మల్లారం సర్పంచిగా పెద్ది నాగమణిమల్లేష్ గౌడ్ (బిఆర్ఎస్ పార్టీ) ఏకగ్రీవంగా ఎన్నికయాయ్యరు. భాస్కర్లబాయి సర్పంచిగా ఎన్నా మోనిక (కాంగ్రెస్ పార్టీ), ఎరసానిగూడెం సర్పంచిగా ఆకిటి శంకర్( బిఆర్ఎస్ పార్టీ), పందెనపల్లి సర్పంచిగా కుంభం అనిల్ రెడ్డి (కాంగ్రెస్ పార్టీ), పరడ సర్పంచిగా కొలిపాక సురేందర్ గౌడ్ (కాంగ్రెస్ పార్టీ), పిట్టంపల్లి సర్పంచిగా కనకాల వాణికేశవులు (కాంగ్రెస్పార్టీ), పామనుండ్ల సర్పంచిగా వడ్డె మాధవి సైదిరెడ్డి (బిఆర్ఎస్ పార్టీ), చెర్వు అన్నారం గ్రామ సర్పంచిగా చిలుముల సైదులు (బిఆర్ఎస్ పార్టీ), కలిమెర సర్పంచిగా తోటకూరి జలజ యాదయ్య (కాంగ్రెస్ పార్టీ రెబల్), కురుమర్తి సర్పంచిగా దార సత్తెమ్మబిక్షం (కాంగ్రెస్ పార్టీ), మునుకుంట్ల సర్పంచిగా గెల్లి నరేష్ (కాంగ్రెస్పార్టీ) విజయం సాధించారు. రామచంద్రాపురం సర్పంచిగా కొవ్వాకుల రాంబాబు (కాంగ్రెస్ పార్టీ) విజయం సాధించారు. అనంతరం విజయ సాధించిన అభ్యర్థులు ఆయా గ్రామాల్లో భారీగా ర్యాలీలు నిర్వహించి టపాసులు పేల్చారు.

# పోలీంగ్ కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన ఏర్పాట్లు..

-జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్

**ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి జిల్లా బ్యూరో**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా గణపురం మండలంలో తొలి విడత బసవరాజుపల్లి, పరశురాంపల్లి గ్రామపంచాయతీ ఎన్నికల సరళిని పరిశీలించిన జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ పరిశీలించారు. మొదటి విడత గ్రామపంచాయతీ ఎన్నికలు గురువారం ఉదయం 7 గంటలకు ప్రారంభం కాగా, ఓటర్లు ఉత్సాహంగా పోలింగ్ కేంద్రాలకు తరలివస్తున్నారని జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ తెలిపారు. ఎన్నికలు ప్రశాంతంగా సాగేందుకు ప్రతి పోలింగ్ కేంద్రంలో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయబడినట్టు ఎస్పీ వెల్లడించారు. ఏ విధమైన అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అన్ని



పోలీసు బృందాలు అప్రమత్తంగా పనిచేస్తున్నాయని పేర్కొన్నారు. అదనపు పోలీసు సిబ్బందిని కూడా మోహరించినట్టు తెలిపారు. పోలింగ్ కేంద్రాలను అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తూ, ప్రజలు స్వేచ్ఛగా, భయభ్రాంతులకు గురి కాకుండా తమ ఓటు హక్కును వినియోగించుకునే విధంగా అన్ని ఏర్పాట్లు పూర్తిగా చేసినట్టు ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ వివరించారు.

# జాతీయ రహదారి 163 మల్లంపల్లి వంతెన మరమ్మత్తు.

వాహనదారులు ట్రాఫిక్ మళ్లింపు సూచనలు పాటించాలన్న

జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.

**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త.** జాతీయ రహదారి 163 మల్లంపల్లి వద్ద వంతెన మరమ్మత్తు కొరకు శుక్రవారం, శనివారం ఉదయం 9.30 గంటల 11.30 గంటల వరకు, మధ్యాహ్నం 2.30 గంటల నుండి 4.30 గంటల వరకు ట్రక్స్, లారీలు, బస్సులు వ్యాన్లు, వాహనాలను గూడెంపాడు వయా పరకాల రేగొండ గాంధీనగర్ జంగాలపల్లి ద్వారా ట్రాఫిక్ మళ్లింపు చేయడం జరుగుతుందని, వాహనదారులు సూచనలు పాటించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మల్లంపల్లి కెనాల్ బ్రిడ్జ్ వద్ద, పీఠాలతో పాటు అబట్మెంట్ ఠి1, ఠి2 పూర్తయ్యాయి. ప్రీకాస్ట్ గ్రిడర్ల ఏర్పాటును చేపట్టుటకు, గిర్డర్ లాంచింగ్లో భారీ క్రేన్లు మరియు పెద్ద రవాణా వాహనాలను మోహరించడంతో పాటు కాస్టింగ్ యార్డ్ నుండి బ్రిడ్జ్ సైట్కు గిర్డర్లను ఏర్పాటు చేయడం జరుగుతుందని గూడెప్పాడ్ నుండి పర్కల్, రేగొండ, గాంధీనగర్, జంగాలపల్లి మీదుగా ట్రక్కులు, లారీలు, బస్సులు, వ్యాన్లతో సహా ట్రాఫిక్ను ఈ సమయాల్లో వాహనాలు మళ్లించేలా ఏర్పాటు చేసి పనులు సజావుగా జరిగేలా చూడాలని ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూడాలని కలెక్టర్ ఆ ప్రకటనలో అధికారులకు ఆదేశించారు.

# మొగుళ్లపల్లి మండల సర్పంచ్‌లు వీరే...

-కాంగ్రెస్16, బిఆర్ఎస్ 8, బిజెపి 1 స్థానాల కైవసం..

-84.08 శాతం పోలింగ్ నమోదు..

**చిట్యాల(మొగుళ్ళపల్లి), డిసెంబర్ 11, ప్రభాతవార్త** స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియలో భాగంగా మొగుళ్ళపల్లి మండలంలో మొదటి విడత గ్రామపంచాయతీ ఎన్నికల గురువారం ప్రశాంత వాతావరణంలో జరిగాయి. ఉదయం చలి కారణంగా పోలింగ్ కొంత మందకోడిగా సాగింది. అనంతరం ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు పోలింగ్ కేంద్రాల వద్ద బారులు తీరారు. ఒంటి గంట వరకు 84.08 శాతం కూలింగ్ జరిగినట్లు ఎన్నికల అధికారి సురేందర్ తెలిపారు. మండలంలో గుడి పహాడ్, బద్దంపల్లి పల్లి గ్రామాల సర్పంచులు కుమ్మరి సాంబయ్య, బద్దం రామ్ రెడ్డిలు ఏకగ్రీవంగా ఎన్నికైన విషయం తెలిసిందే. మిగతా 24 గ్రామపంచాయతీలకు, ఎన్నికలు నిర్వహించారు. సర్పంచ్ అభ్యర్థులుగా 83 మంది పోటీపడ్డారు. 216 మంది వార్డు సభ్యులు ఉండగా 41 మంది వార్డు సభ్యులు ఏకగ్రీవమయ్యారు. మిగతా 175 మంది వార్డు సభ్యులకు ఎన్నికల నిర్వహించినట్లు ఎంపీడీవో సురేందర్ తెలిపారు. ఆకినపల్లి సర్పంచ్ గా కట్టంగూరు జ్యోతి సురేష్ రెడ్డి, అంకుషాపూర్ సర్పంచ్ గా కేతరాజు కవిత లింగయ్య, బంగ్లాపల్లి సర్పంచ్ గా కటంకూరి రవీందర్ రెడ్డి, చింతలపల్లి సర్పంచ్ గా కుమ్మరి నరేష్, ఎల్లారెడ్డిపల్లి సర్పంచ్‌గా నల్ల అరుణ, గణేష్‌పల్లి సర్పంచ్‌గా లింగంపల్లి పద్మ-తిరుపతిరెడ్డి, గుడిపహాడ్ సర్పంచ్‌గా కుమ్మరి సాంబయ్య ఏకగ్రీవం అయ్యారు. గుండ్లకర్తి సర్పంచిగా లింగంపల్లి సంజీవరావు, ఇప్పలపల్లి సర్పంచ్‌గా కేతు గ్రామంలో పల్లి శిరీష-తిరుపతిరెడ్డి, కాసులపాడు సర్పంచ్‌గా కురుమ ఐలయ్య, కోర్కి శాల సర్పంచ్‌గా అల్లే విజయ-సాంబయ్య, మెట్టుపల్లి సర్పంచి అభ్యర్థిగా మంద సుధాకర్, మొగుళ్లపల్లి సర్పంచ్‌గా చాట్ల విజయ- రవీందర్, ములకలపల్లి సర్పంచిగా నాంపల్లి శ్రీవాణి-రమేష్, మొట్లపల్లి సర్పంచ్‌గా వెంకట్ రెడ్డి, నర్సింగాపూర్ గ్రామ సర్పంచ్‌గా దూకిరి మల్లయ్య,, పర్లపల్లి సర్పంచ్‌గా జోరుక సదయ్య, పాత ఇస్పేట బోయ గట్టయ్య, పెద్ద కోమటిపల్లి సర్పంచ్‌గా సప్పిడి ఇంద్ర, పిడిసిల్ల సర్పంచ్‌గా నైనా కంటి మమత-ప్రభాకర్ రెడ్డి, పోతుగల్లు సర్పంచ్‌గా బిజెపి అభ్యర్థి ఎలేటి తిరుపతి ఎన్నికయ్యారు. వేములపల్లి సర్పంచ్‌గా ఆరెల్లి రమేష్‌లు ఎన్నికైనట్లు ఎంపీడీవో సురేందర్ తెలిపారు. ఇది ఇలా ఉండగా రంగాపురం సర్పంచ్ అభ్యర్థుల మధ్య టై అవడంతో తిరిగి లెక్కింపు జరుపుతున్నారు.

# రెండో విడత పోలింగ్ సందర్భంగా ప్రచార కార్యక్రమాలు నిషేధం.

జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.

**వెంకటాపూర్ (రామప్ప) ప్రభాతవార్త :** గ్రామ పంచాయతీ ఎన్నికల రెండో విడత పోలింగ్ ప్రక్రియను పురస్కరించుకుని రాష్ట్ర ఎన్నికల సంఘం నియమావళిని అనుసరిస్తూ జిల్లాలో ఈ నెల 14న ఎన్నికలు జరుగనున్న వెంకటాపూర్ మండలం పరిధిలో ఈ నెల 12వ తేదీ సాయంత్రం 5.00 గంటల నుండి ప్రచార కార్యక్రమాలపై నిషేధం అమలులోకి వస్తుందని, ఎన్నికలు ముగిసేంత వరకు ఆంక్షలు అమలులో ఉంటాయని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ దివాకర టి.ఎస్. గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. వెంకటాపూర్ మండలం పరిధిలో 44 గంటల సైలెన్స్ పీరియడ్ సమయంలో పై ఎవరు కూడా బహిరంగ ఎన్నికల ప్రచారం చేయరాదని అన్నారు. ఎఫ్.ఎస్.టి, ఎస్.ఎస్.టి, ఎం.సి.సి. బృందాలు, పోలీస్ అధికారులు అందరూ అప్రమత్తంగా ఉండాలని, కట్టుదిట్టమైన నిఘా కొనసాగించాలని కలెక్టర్ సూచించారు. ఈ నెల 12వ తేదీ శుక్రవారం సాయంత్రం 5.00 గంటల నుండి ఎన్నికలు ముగిసే వరకు పై మండలాల్లో మద్యం షాపులను, కల్లు దుకాణాలను మూసివేయాలని కలెక్టర్ ఆదేశించారు.

# కొండగట్టులో అగ్ని ప్రమాద బాధితులకు చేయూత

**మల్యాల, ప్రభాతవార్త** కొండగట్టు లో జరిగిన అగ్ని ప్రమాదంలో నిర్వాసితులైన బాధితులకు జగిత్యాల లేడీస్ ఎంపోరియం సంఘం సభ్యులు, అనుబంధ హోల్ సేల్ వ్యాపారస్తులు చేయూత అందజేశారు, ఈ మేరకు లేడీస్ ఎంపోరియం అసోసియేషన్ సంఘం అధ్యక్షులు దీటి అజయ్య ఆధ్వర్యంలో సర్వం కోల్పోయిన 8 కుటుంబాలతో పాటు మరో 15 కుటుంబాలకు కూడా లేడీస్ ఎంపోరియం అసోసియేషన్ జగిత్యాల తరఫున నిత్యవసర వస్తువులు అందజేశారు. ఈ కార్యక్రమంలో అజీజ్ నూరి, ఉపాధ్యక్షులు కైలాష్ పతి, ప్రకాష్, కొక్కుల రమేష్, కాంధేశ్ శ్రీనివాస్, శ్రీనివాస్ ,దీటి లక్ష్మణ్, అశోక్, నాంపెల్లి మల్లన్న మార్వాడి గణేష్ పాల్గొన్నారు

# పెన్షనర్ల హక్కులను కాలరాస్తున్న ప్రభుత్వాలు



కోదాడ, డిసెంబర్ 11, ప్రభాతవార్త: విశ్రాంత ఉద్యోగులు పోరాడి సాధించుకున్న హక్కులను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కాలరాస్తున్నాయని జాతీయ పెన్షనర్ల సంఘ సెక్రటరీ జనరల్ సుధాకర్ ఆవేదన వ్యక్తం చేశారు. ర గురువారం స్థానిక విశ్రాంత స్థానికఉద్యోగుల సంఘం భవనంలో ఏర్పాటు చేసిన సమావేశానికి ఆయన ముఖ్య అతిధి గా పాల్గొని మాట్లాడారు. 2025 మార్చి పార్లమెంట్ సమావేశాల్లో కేంద్ర ప్రభుత్వం దొడ్డి దారిన పెన్షన్ రూల్స్ ను సవరిస్తూ పెన్షనర్ల పై పూర్తి అధికారం ప్రభుత్వాలు తీసుకునే విధంగా చట్టాన్ని తీసుకువచ్చిందని, దీనిని వ్యతిరేకిస్తూ జాతీయస్థాయిలో కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఢిల్లీ జంతర్ మంతర్ దగ్గర ధర్నా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఉద్యోగులు, విశ్రాంత ఉద్యోగులు తీసుకున్న నిర్ణయం మేరకే రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని, కానీ రాష్ట్రంలో పెన్షనర్ల పరిస్థితి దీనంగా మారిందన్నారు. విశ్రాంత ఉద్యోగులందరికీ ప్రభుత్వం ఉచిత నగదు రహిత వైద్య సేవలు అందించాలన్నారు. 2024 మార్చి నుండి నేటి వరకు రిటైర్ అయిన ఉద్యోగుల పరిస్థితి దయనీయంగా మారిందని అన్నారు. సభ్యులందరికీ సంక్షేమం, సమస్యల పరిష్కారం కొరకు జాతీయ పెన్షనర్ల సంఘం కృషి చేస్తుందన్నారు. అనంతరం కోదాడ యూనిట్ సంఘ సభ్యులు ఆయనను శా లువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు రావెళ్ల సీతారామయ్య, కోదాడ అధ్యక్షులు వేనేపల్లి శ్రీనివాసరావు, జిల్లా అధ్యక్షులు బొల్లు రాంబాబు, రాజేంద్ర బాబు, లింగన్న, ప్రభాకర్, పొట్ట జగన్మోహన్, జానయ్య, రఘువర ప్రసాద్, విద్యాసాగర్, భ్రమరాంబా, శోభ, నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

## బి ఆర్ ఎస్ అభ్యర్థులను గెలిపించండి ఒంటెద్దు



గరిడేపల్లి, డిసెంబర్ 11, ప్రభాతవార్త : బి ఆర్ ఎస్ బలపరిచిన స్థానిక ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని హుజూర్నగర్ బి ఆర్ ఎస్ నియోజకవర్గ సమన్వయకర్త ఒంటెద్దు నరసింహారెడ్డి కోరారు. గురువారం మండలంలోని కల్మలచెరువు, కీతవారిగూడెం గ్రామాల్లో నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గత బి.ఆర్.ఎస్ ప్రభుత్వంలో కేసీఆర్ రైతు బీమా, రైతు బంధు, పింఛన్లు, కళ్యాణ్ లక్ష్మి వంటి అనేక పథకాలతో పల్లెలను అభివృద్ధి చేశారని గుర్తు చేశారు. ప్రస్తుతం అమలు కాని హామీలతో అధికార కాంగ్రెస్ పార్టీ ప్రజలను ఇబ్బందులు పెడుతున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ వైఫల్యాలను గ్రామాలకు తీసుకెళ్లాలని ఆయన సూచించారు. సిపిఎం బలపరిచిన బి ఆర్ ఎస్ అభ్యర్థులు కలమలచెరువులో బచ్చలకూరి శ్రీను, కీతవారిగూడెంలో బుల్లెపల్లి రామనాథం ను భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు. కీతవారిగూడెంలో బ్యాట్ గుర్తు పోస్టర్, నమూనా బ్యాలెట్ను ఆయన ఆవిష్కరించారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కడియం వెంకట్ రెడ్డి, సీనియర్ నాయకులు కేవీఎన్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ గుత్తికొండ ప్రమీల వెంకటరమణారెడ్డి, మాజీ సర్పంచ్ సీత జ్యోతి రామారావు, బి ఆర్ ఎస్, సిపిఎం నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గుర్తుల గుర్తింపు కై జోరుగా ప్రచారం

మునగాల, డిసెంబర్ 11, ప్రభాతవార్త :రెండో విడత గ్రామపంచాయతీ ఎన్నికల్లో భాగంగా మునగాల మండలంలో నిర్వహించే ఎన్నికపై గుర్తుల గుర్తింపు కై మండల వ్యాప్తంగా జోరుగా ప్రచారం సాగుతుంది. మునగాల మండలంలో 22 గ్రామ పంచాయతీలకు 21 గ్రామాల సర్పంచ్, వార్డు మెంబర్ల గెలుపుకై ఇంటింటి ప్రచారం ముమ్మురంగా సాగుతుంది. పార్టీ గుర్తు లేకపోవడంతో అభ్యర్థులను ఓటర్లు గుర్తించే విధంగా గ్రామంలోని వీధిలో గుండా గుర్తులపై మైకులతో భారీ ఎత్తున ప్రచారం సాగిస్తున్నారు. మండలంలోని మునగాల ,నారాయణ గూడెం, కలకోవ, కృష్ణానగర్, బరాకత్ గూడెం, గణపవరం, విజయరాగపురం, రేపాల, తాడువాయి తదితర గ్రామాల్లో సర్పంచ్ అభ్యర్థులు హోరాహోరీగా ప్రచారం నిర్వహిస్తున్నారు. ఏదేమైనప్పటికీ గెలుపు దిశగా అభ్యర్థుల ప్రచారాలు సాగుతున్నప్పటికీ ఓటర్ల నాడి అంతుచిక్కపోవటంతో అయోమయానికి గురవుతున్నారు. ఇప్పటికే ఓటర్లు సర్పంచుల ఎంపికలో ఒక నిర్ణయానికి వచ్చిన సమయంలో గ్రామాల్లో అభ్యర్థులు పోటీ పడుతున్న తీరుపై పలువురు పలు రకాలుగా చర్చించు కుంటున్నారు. ఇప్పటివరకు లేని అభివృద్ధి ఇకపై చేస్తామని నాయకులు ఇచ్చే హామీలు ఓటర్లలో హాస్యాస్పదాన్ని కలిగిస్తుంది.

## 14న శబరిమలకు ఆర్టీసి బస్సు

నర్సంపేట, డిసెంబర్ 11, ప్రభాతవార్త భక్తులు శబరిమల యాత్ర బస్సును సద్వినియోగం చేసుకోవాలని డిపో మేనేజర్ ప్రసూన లక్ష్మి తెలిపారు. ఆర్టీసీ నర్సంపేట డిపో నుండి శబరిమల యాత్రకు అయ్యప్ప గురు స్వామి శానబోయిన నరేష్ ఆధ్వర్యంలో అయ్యప్ప స్వాములు 14 న ఆదివారం రోజున మధ్యాహ్నం 02గంటలకు సూపర్ లగ్జరి బస్సు బయలుదేరుతుందని తెలిపారు.

## ప్రచారం స్పీడ్ పెంచిన చనుపల్లి బిఆర్ఎస్ అభ్యర్థి



అనంతగిరి డిసెంబర్ 11 ప్రభాత వార్త: మండల పరిధిలోని చనుపల్లి గ్రామంలో బిఆర్ఎస్ అభ్యర్థి నల్ల భూపాల్ రెడ్డి ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో భాగంగా ఉంగరం గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపిస్తే గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దానని అన్నారు.గ్రామంలో ప్రధాన సమస్యలను ఎజెండాగా తీసుకొని గ్రామ పెద్దలతో చర్చించి గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకుపోతానని అన్నారు.ప్రచారంలో భాగంగా గ్రామ ప్రజలతో పలు సమస్యలు అడిగి తెలుసుకొని ముచ్చటించారు.ప్రచారంలో యువత,గ్రామ పెద్దలు,ప్రజలలో మంచి స్పందన వస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు ధనవంతు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించిన ఆర్డిఓ సూర్యనారాయణ



మునగాల, డిసెంబర్ 11, ప్రభాతవార్త : మండల కేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పోలింగ్ కేంద్రాన్ని కోదాడ ఆర్డీవో సూర్యనారాయణ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత ఎన్నికల విషయంలో అధికారులు తగిన జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ఎక్కడ ఎలాంటి లోటుపాట్లు తప్పులు జరగకుండా శ్రద్ధవహించాలన్నారు, పోలింగ్ అధికారులకు అందించే బ్యాలెట్ బాక్స్ లని , బ్యాలెట్ పత్రాల వివరాలను గ్రామాల వారిగా ఆయన అడిగి తెలుసుకున్నారు, ఓటు హక్కు వినియోగించుకునేందుకు పోలింగ్ కేంద్రానికి వచ్చే ఓటర్లకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా అధికారులు తగిన ఏర్పాట్లు చేయాలని ఆయన ఆదేశించారు, ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈవో మండల ప్రత్యేక అధికారి శిరీష,తహశీల్దార్ సరిత, ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్, ఎంపీఓ నరేష్, ఆర్ఐరామారావు, మునగాల పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## బాల్ వివాహ్ ముక్త్ భారత్ పై అవగాహన సదస్సు

చెన్నారావుపేట,డిసెంబర్11,ప్రభాతవార్త చెన్నారావుపేట ఉన్నత పాఠశాలలో వందరోజుల అవగాహన కార్యక్రమంలో భాగంగా గురువారం బాల్ వివాహ్ ముక్తభారత్ పై ప్రత్యేక అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా జిల్లా మహిళా సాధికారిక కేంద్రం జెండర్ స్పెషలిస్ట్ రమాదేవి మాట్లాడుతూ బాలల హక్కులు,మహిళల పిల్లల అక్రమ రవాణా, బాల్య వివాహాలను అరికట్టాలన్నారు.బాల్యవివాహాల వలన నష్టాలు ఎలాంటి శిక్షలు ఉంటాయో,1098 చైల్డ్ హెల్ప్ లైన్ను ఉపయోగించుకోవాలన్నారు.సైబర్ నేరాలపై,మిషన్ వాత్సల్య పథకం,ఫోక్సో చట్టం,బేటీ బచావో బేటి పడావో,లింగ సమానత్వం,అలాగే 1930,100ల అందుబాటులో ఉన్నాయన్నారు.




## ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు



నడిగూడెం, డిసెంబర్ 11, ప్రభాతవార్త : మండల కేంద్రమైన నడిగూడెంలో గురువారం సెమి క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాస్టర్ నాని కరుణాకర్ ఆధ్వర్యంలో ఈ వేడుకలు జరిగాయి. క్రిస్మస్ పర్వదిన ప్రాధాన్యతను తెలియజేశారు. ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సౌజన్య, ఉదయ భాస్కర్, శామ్యూల్, అనిల్, గోపి, బాలకృష్ణ, రాజు, రమణ తదితరులు పాల్గొన్నారు.

## పరీక్షల నిర్వహణలో మార్పులు

నడిగూడెం, డిసెంబర్ 11, ప్రభాతవార్త : ఈ విద్యా సంవత్సరం 10వ తరగతి వార్షిక పరీక్షల నిర్వహణలో అధికారులు మార్పులు చేశారు. ఆరు సబ్జెక్టులు నెల రోజులపాటు నిర్వహించేలా షెడ్యూల్ ప్రకటించారు. ఒక్కొక్క పరీక్షకు మధ్య నాలుగు నుంచి ఐదు రోజులు వ్యవధి వచ్చింది. విద్యార్థులకు ఏ టైం టేబుల్ ప్రయోజనకరంగా ఉంటుంది. ఒక పరీక్ష రాసిన తర్వాత మరో పరీక్ష రాసేందుకు చదువుకోడానికి మంచి అవకాశం కలిగింది. చదువులో వెనుకబడిన విద్యార్థులకు ఈ టైం టేబుల్ ప్రయోజనకరంగా ఉంటుంది. 2026 మార్చి 14 నుంచి పరీక్షలు ప్రారంభం కానున్నాయి. ఏప్రిల్ 16 తో ముగుస్తాయి. గత సంవత్సరం మాదిరిగానే ప్రతి సబ్జెక్టుకు 20 ఇంటర్నల్ మార్కులు ఉంటాయి. వీటి ఆధారంగా సబ్జెక్టుల వారిగా గ్రేడింగ్ ఇస్తారు. సూర్యాపేట జిల్లాలో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో 10వ తరగతి చదువుకునే విద్యార్థులు మొత్తంగా 12 వేలకు పైచిలుకు ఉన్నారు. ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలు 354 ఉన్నాయి. విద్యార్థులు పరీక్షలకు సిద్ధమవుతున్నారు. ఇప్పటికే ప్రత్యేక తరగతులను నిర్వహిస్తున్నారు. మెరుగైన ఫలితాల సాధనకు విద్యాశాఖ అధికారు లు చర్యలు తీసుకుంటున్నారు

## ముమ్మరంగా అభ్యర్థుల ప్రచారం

నడిగూడెం, డిసెంబర్ 11, ప్రభాతవార్త :- రెండో విడత ఎన్నికల ప్రచార గడువు ఈనెల 12 సాయంత్రం తో ముగియనున్నందున మండలంలో వివిధ పార్టీల అభ్యర్థుల ప్రచారము ముమ్మరంగా సాగుతుంది. మండలంలో 16 గ్రామపంచాయతీలు ఉండగా మూడు గ్రామ పంచాయతీల సర్పంచులు ఏకగ్రీవమయ్యారు. బృందావనపురం, చాకిరాల, శ్రీరంగాపురం గ్రామపంచాయతీలు ఏకగ్రీవం కావడంతో ఇక 13గ్రామ పంచాయతీలకు పోలింగ్ జరగనుంది. మండలంలో 148 వార్డులు ఉన్నాయి. ఈనెల 14న పోలింగ్ నిర్వహించేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. ఒక్కొక్క వార్డుకు ఒక పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేసి సౌకర్యాలను కల్పించారు. అధికారులు పోలింగ్ నిర్వహణ ఏర్పాట్లలో నిమగ్నం కాగా వివిధ పార్టీల అభ్యర్థులు ప్రచార పర్వంలో మునిగి తేలుతున్నారు. వీధులన్నీ మైకులతో మారుమోగుతున్నాయి. గుర్తులను ముద్రించి గృహాలకు కరపత్రాలను అంటించారు. గ్రామ వీధుల్లో ఇంటింటికి వెళ్లి ప్రచారం చేస్తున్నారు. గెలిపిస్తే సమస్యలన్నీ పరిష్కరిస్తామని ఇచ్చిన హామీలు నెరవేరుస్తామని సర్పంచ్, వార్డు సభ్యులుగా పోటీ చేసే అభ్యర్థులు హామీ ఇస్తున్నారు. గ్రామాల్లో పొత్తులు విచిత్రంగా ఉన్నాయి. పార్టీలకు అతీతంగా ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో స్థానిక పరిస్థితులకు అనుగుణంగా వివిధ పార్టీల నాయకులు పొత్తులు పెట్టుకుని ప్రచార పర్వాన్ని వేగవంతం చేశారు. కేటాయించిన గుర్తులను విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. నామినేషన్లు ఉపసంహరణ చేసిన తర్వాత సమయం తక్కువగా ఉండటంతో అభ్యర్థులు ఎంతో ఆరాటంగా ప్రచారం చేయాల్సిన పరిస్థితి నెలకొంది. వలస వెళ్లిన ఓటర్లను రప్పించేందుకు చర్యలు తీసుకుంటున్నారు.

# చిట్యాల గ్రామాన్ని అభివృద్ధి చేసేందుకు అవకాశం ఇవ్వండి







**చిట్యాల, డిసెంబర్ 11, ప్రభాతవార్త** జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల గ్రామ పంచాయతీని అన్ని హంగులలో అభివృద్ధి చేయడానికి గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేసిన తన ను అభివృద్ధి చేయడానికి తనకు అవకాశం ఇవ్వాలని బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన తౌటం లక్ష్మి అంతయ్య లు విజ్ఞప్తి చేస్తున్నారు. నీ మేరకు గురువారం బీసీ కాలనీ, రాంనగర్, చింతలపల్లి లలో ప్రచారాన్ని చేపట్టారు. తవటం లక్ష్మి చేపట్టిన ప్రచారానికి ఓటర్లు అడుగడుగునా హారతులతో నీరాజనాలు పలికారు. బిఆర్ఎస్ శ్రేణులు, మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై ఓటర్లను అభ్య ర్థించారు. గ్రామంలో ఉన్న ప్రధాన సమస్యలను పరిష్కరిస్తామని హామీలు ఇచ్చారు. అంకితభావం తో గ్రామ అభివృద్ధిని కాంక్షి ంచి, ప్రజా సమస్యలను తమ సమస్యలుగా తీసుకొని పరిష్కరిస్తామని స్పష్టం చేశారు. తౌటం లక్ష్మి ప్రచార కార్యక్రమాల్లో ముందుకు దూసుకుపోతున్నారు. మాజీ జెడ్పిటిసి గొర్రె సాగర్, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు అల్లం రవీందర్, ప్రచార కార్యక్రమాల్లో పాల్గొన్నారు. బిజెపి మండల అధ్యక్షుడు బుర్ర వెంకటేష్ గౌడ్ పాల్గొని, పార్టీ మద్దతు ప్రకటించారు. చిరకాల వాంఛగా మిగిలిపోయిన గ్రామస్తుల కోరిక మేరకు రామాలయ నిర్మాణం పనులను ప్రారంభించి, పూర్తి చేస్తామని, చలివాగు వరకు గల స్మశాన వాటిక మట్టి రోడ్డును బీటీ వేస్తామని హామీలు ఇచ్చారు. గ్రామంలోని యువతకు గ్రంథాలయాన్ని అందుబాటులోకి తీసుకువచ్చి, క్రీడా మైదానాన్ని ఏర్పాటు చేస్తామని తెలిపారు. గ్రామంలోని వీధులన్నింటిలో ఎల్ఈడి లైట్లు ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. అభివృద్ధి పనుల కోసం ముందుకు వస్తున్న తనను ఆదరించి, ఆశీర్వదించి సర్పంచ్ గా అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థి తౌటం లక్ష్మి అంతయ్య లు విజ్ఞప్తి చేశారు. ప్రత్యర్థులు చేస్తున్న అసత్యపు ప్రచా రాలను నమ్మరాదని విజ్ఞప్తి చేశారు. ఈనెల 14న జరిగే గ్రామపంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్ అభ్యర్థిగా బ్యాటు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని సర్పంచ్ అభ్యర్థి తౌటం లక్ష్మి అంతయ్య, కుమారుడు తౌటం నవీన్, కోడలు జ్యోతి లు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ శ్రేణులు, నాయకులు ,కార్యకర్తలు, మహిళలు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# విద్యార్థినీలలో రక్తహీనత నివారణకు చర్యలు...

-గిరిజన బాలికల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి..

-కాటారం పిహెచ్‌సీ వైద్యాధికారిణీ డాక్టర్ మౌనిక

**కాటారం, డిసెంబర్ 11, ప్రభాతవార్త** విద్యార్థినీలలో రక్తహీనత నివారణకు



చర్యలు తీసుకోవాలని ప్రాథమిర ఆరోగ్య కేంద్రం కాటారం వైద్యాధికారిణీ డాక్టర్ మంతెన మౌనిక అన్నారు. గురువారం కాటారం మండల కేంద్రంలోని గిరిజన గురుకుల బాలికల కళాశాలలో డాక్టర్ మౌనిక ఆధ్వర్యంలో వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా బాలికలకు వైద్య పరీక్షలు నిర్వహించి సికిల్ సేమియా రక్తహీనత పరీక్షలను నిర్వహించి బాలికలకు మందులను పంపిణీ చేశారు. అదేవిధంగా పర్సనల్ హైజిన్, వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత, హ్యాండ్ వాషింగ్, సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించారు. వంటశాలను, స్టోర్ గదిని, వాష్ రూమ్‌లను, శానిటేషన్‌ను పర్యవేక్షించారు. శీతాకాలంలో తీసుకోవలసిన జాగ్రత్తల గురించి తెలియజేశారు. పిల్లలకు ఇచ్చే ఆహారాన్ని ఎప్పటికప్పుడు వేడిగా వడ్డించాలని తెలిపారు. వండిన పాత్రలపై, నీటి పాత్రలపై మూతలు ఉంచాలని తెలిపారు. పిల్లలకు క్రీడల పట్ల, చదువు పట్ల ఆసక్తి పెంచుకోవాలన్నారు. క్రీడలు మానసిక ఉల్లాసానికి తోడ్పడుతాయని తెలియజేశారు. వైద్య ఆరోగ్య శిబిరంలో వైద్యాధికారిణీ డాక్టర్ మౌనిక, కళశాల ప్రిన్సిపాల్ నాగలక్ష్మీ, వైస్ ప్రిన్సిపాల్ సరిత, ఏఎన్ఎం శ్యామతల, స్టాఫ్‌నర్స్ అభినయ, విద్యార్థినీలు ఉన్నారు.

# గ్రామ అభివృద్ధి కోసం నిరంతరం పాటుపడుతా..

-శంకరాంపల్లి కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి కిషన్ నాయక్

-శంకరాంపల్లిలో కిషన్ నాయక్ ముమ్మర ప్రచారం





**కాటారం, డిసెంబర్ 11, ప్రభాతవార్త** గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు దూసుకు పోతున్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఆయా గ్రామాలలో ఇంటింటి ప్రచారం నిర్వహించి తమ గుర్తుకు ఓటు వేసి గెలిపిస్తే అభివృద్ధి దిశగా గ్రామాన్ని పయనించుటకు కృషి చేస్తామని వాగ్దానం చేస్తున్నారు. ఇందులో భాగంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం శంకరాంపల్లి గ్రామంలో రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఆశీస్సులతో సర్పంచ్ బరిలో నిలిచిన అజ్మీరా కిషన్ నాయక్ గత కొద్ది రోజుల నుండి విస్తృత ప్రచారాన్ని చేపట్టారు. తనకు కేటాయించిన ఉంగరం గుర్తుకు తమ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని ఓటరులను కోరారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం మంత్రి శ్రీధర్‌బాబు ఆధ్వర్యంలో అభివృద్ధి జరుగుతుందని ఓటర్లకు వివరిస్తూ ప్రచారాన్ని కొనసాగిస్తున్నారు. గత 10ఏండ్ల పాటు కొనసాగిన బిఆర్ఎస్ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధి పట్ల దృష్టి సారించకపోవడంతో పాటు అభివృద్ధి నిధులను విడుదల చేయనందున అనేకమంది సర్పంచ్‌లు ఆత్మహత్యలకు పాల్పడ్డారని వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయంలో సర్పంచ్‌గా గెలిపిస్తే గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి దిశగా పయనించుటకు కృషి చేస్తానని అజ్మీరా కిషన్ నాయక్ హామీ ఇస్తున్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అన్ని విభాగాల నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# సర్పంచ్‌గా తౌటం లక్ష్మిని గెలిపించాలి

-పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షులు ఎలగొండ రాజేంద్రప్రసాద్



**చిట్యాల, డిసెంబర్ 11, ప్రభాతవార్త** చిట్యాల గ్రామ సర్పంచ్‌గా తౌటం లక్ష్మిని పద్మశాలి కులస్తులంత అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షులు ఎలగొండ రాజేంద్రప్రసాద్ తెలిపారు. చిట్యాల సర్పంచ్ బరిలో నిలిచిన తౌటం లక్ష్మికి పద్మశాలి కులస్తుల సంఘం తరపున మద్దతు ప్రకటించారు. గ్రామాభివృద్ధి కోసం తౌటం లక్ష్మి- అంతయ్య గెలుపు అవసరమని అన్నారు. బీసీ వర్గానికి చెందిన మహిళను పద్మశాలి కులస్తులంతా అత్యధిక మెజార్టీతో గెలిపించాలని రాజేంద్రప్రసాద్ పిలుపునిచ్చారు.

# ప్రచారంలో దూసుకుపోతున్న సర్పంచ్ అభ్యర్థి ఆరేళ్ల సమ్మయ్య



**కాటారం, డిసెంబర్ 11, ప్రభాతవార్త** కాటారం మండలంలోని విలాసాగర్ గ్రామ సర్పంచ్‌గా కాంగ్రెస్ పార్టీ బల పరిచిన ఆరేళ్ల సమ్మయ్య గ్రామంలో విస్తృత ప్రచారం నిర్వ హిస్తున్నారు. ఆరేళ్ల సమ్మయ్యకు కేటాయించిన ఉంగరం గుర్తుకు ఓటు వేయాలని స్థానిక కాంగ్రెస్ నాయకులతో పాటు మండల పార్టీ అధ్యక్షులు వేమునూరి ప్రభాకర్ రెడ్డి కలియ తిరిగి కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా బలపరిచిన ఆరేళ్ల సమ్మయ్య ఉంగరం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో వారితో పాటు సర్పంచ్‌ల ఫోరం మాజీ మండల అధ్యక్షులు, గంగారం మాజీ సర్పంచ్ తెప్పెల దేవేందర్ రెడ్డి, విలాసాగర్ కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ పార్టీకి చెందిన అన్ని విభాగాల నాయకులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలి..

-ప్రజా ప్రభుత్వంలో ప్రజలే పాలకులు...

-భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



**చిట్యాల, డిసెంబర్ 11, ప్రభాతవార్త** గ్రామాల అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పిలుపునిచ్చారు. గ్రామపంచాయతీ ఎన్నికల ప్రచారంలో భాగంగా చిట్యాల మండల కేంద్రంలో గురువారం రాత్రి ప్రచారాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..ప్రజా ప్రభుత్వంలో ప్రజలే పాలకులని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండేళ్లలో ప్రజా సంక్షేమ కార్యక్రమాలతో పాటు, రాష్ట్ర అభివృద్ధిని గణనయంగా జరిగిందని స్పష్టం చేశారు. గత పది ఏళ్ల పాలనలో బిఆర్ఎస్ పార్టీ ప్రజాధనాన్ని దోచుకుని రాష్ట్ర అభివృద్ధిని మార్చారని ఆరోపించారు. సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్రం సస్యశ్యామలంగా ఉందని పేర్కొన్నారు. మరింత అభివృద్ధి కోసం పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. చిట్యాల గ్రామపంచాయతీ అభ్యర్థి కటుకూరి పద్మను గెలిపించాలని ఆయన కోరారు. ఆయన వెంట డీసీసీ అధ్యక్షుడు బట్టు కరుణాకర్, మండల పార్టీ అధ్యక్షుడు గూట్ల తిరుపతి, మార్కెట్ చైర్‌పర్సన్ గుమ్మడి శ్రీదేవి-సత్యనారాయణ, జిల్లా ప్రధాన కార్యదర్శి ముకిరాల మధు వంశీకృష్ణ, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# చండూరు మండలంలో గ్రామపంచాయతీ సర్పంచ్‌లు వీరే

**నచండూరు,11డిసెంబర్,ప్రభాతవార్త:**
1) పడమటితాల్ల గ్రామపంచాయతీ సర్పంచ్ గా గాలెంక రాంబాబు బిఆర్ఎస్ అభ్యర్థి విజయం సాధించారు. 2) గొల్లగూడెం గ్రామపంచాయతీ సర్పంచ్ గా రావుల రజిత బిఆర్ఎస్ అభ్యర్థి విజయం సాధించారు. 3) జోగు గూడెం గ్రామపంచాయతీ సర్పంచ్ గా ఆలేటి యాదయ్య బిఆర్ఎస్ అభ్యర్థి విజయం సాధించారు.. 4) శిర్దపల్లీ గ్రామ పంచాయితీ సర్పంచ్ గా దామర రాములు బిఆర్ఎస్ అభ్యర్థి విజయం సాధించారు. 5) చామలపల్లి సర్పంచ్ గా ముదిగొండ ఆంజనేయులు , బిజెపి అభ్యర్థి విజయం సాధించారు. 6) తాస్కానిగూడెం సర్పంచ్ గా , కొండా రజిత రవి గౌడ్ బిఆర్ఎస్ అభ్యర్థి విజయం సాధించారు.. 7) తిమ్మారెడ్డి గూడెం సర్పంచ్ గా , కొండారెడ్డి అనిత జాన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి విజయం సాధించారు. 8) తుమ్మలపల్లి గ్రామ సర్పంచ్ గా బోయపల్లి రాజేష్ గౌడ్ . విజయం సాధించారు. 9) గుండ్రపల్లి గ్రామ సర్పంచిగా ఉజ్జిని ఉష అనిల్ రావు బిఆర్ఎస్ అభ్యర్థి విజయం సాధించారు.. 10) ఉడుతలపల్లి గ్రామ సర్పంచ్ గా కావలి శివాని సురేష్ కాంగ్రెస్ అభ్యర్థి విజయం సాధించారు. 11) ధోని పాముల గ్రామ సర్పంచ్ గా దాసరి అలివేలు స్వామి కాంగ్రెస్ అభ్యర్థి విజయం సాధించారు.. 12) బంగారిగడ్డ గ్రామ సర్పంచ్ గా బోయపల్లి సునీత శీను విజయం సాధించారు.. 13) ఇడి కూడ గ్రామపంచాయతీ సర్పంచిగా పాల్వాయి రమాదేవి విజయం సాధించారు. 14) కొండాపురం గ్రామపంచాయతీ సర్పంచ్ గా గిరి కరుణాకర్ గౌడ్ , అభ్యర్థి విజయం సాధించారు. 15) కస్తాల గ్రామం పంచాయతీ సర్పంచ్ గా లేదన్న సత్యం సిపిఐ అభ్యర్థి విజయం సాధించారు.. 16) నేర్మట గ్రామ పంచాయతీ సర్పంచ్ నారపాక వసంత ధనయ్య బిఆర్ఎస్ అభ్యర్థి విజయం సాధించారు... 17) పుల్లెంల గ్రామపంచాయతీ సర్పంచ్ గా ముక్కాముల వెంకన్న కాంగ్రెస్ అభ్యర్థి విజయం సాధించారు 18) బోడంగిపర్తి గ్రామపంచాయతీ సర్పంచ్ గా బొమ్మల సుగుణమ్మ కాంగ్రెస్ అభ్యర్థి విజయం సాధించారు 19) చొప్పరి వారి గూడెం గ్రామపంచాయతీ సర్పంచ్ గా ఏకగ్రీవంగా జాల వెంకన్న ఎన్నికయ్యారు....

# క్యాన్సర్ పై అవగాహన పెంచుకోవాలి

## ప్రముఖ క్యాన్సర్ వైద్యుత్ నిపుణులు భాస్కర్ రెడ్డి

**నర్సంపేట, డిసెంబర్ 11, ప్రభాతవార్త**
ప్రస్తుత రోజుల్లో ప్రతి ఒక్కరూ క్యాన్సర్ పై అవగాహన పెంచుకోవాలని ప్రముఖ క్యాన్సర్ వైద్య నిపుణులు డాక్టర్ జి భాస్కర్ రెడ్డి అన్నారు. గురువారం గ్రీన్ స్టార్ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో క్యాన్సర్ క్యాంపు ను ఏర్పాటు చేశారు. క్యాంపుకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన డా. జి భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ మారుతున్న పరిస్థితుల వల్ల కెమికల్ తో కూడిన ఆహారం మరియు బయట నుండి తీసుకునే జంక్ ఫుడ్, ఆయిల్ ఫుడ్ వల్ల క్యాన్సర్ వస్తుందని బిపి షుగర్ లాగానే క్యాన్సర్ కూడా పెరుగుతుందని ఆహారపు అలవాట్లలో మార్పులు జీవనశైలిలో మార్పులు చేసుకుంటే క్యాన్సర్ ను నివారించుకోవచ్చని 40 సంవత్సరాలు దాటిన ప్రతి ఒక్కరు ప్రతి ఆరు నెలలకు ఒకసారి క్యాన్సర్ టెస్టులు చేసుకోవడం వల్ల మొదటి స్టేజీలో ఉన్నప్పుడే క్యాన్సర్ను గుర్తిస్తే ఆ రోగి రికవరీ అయ్యే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని తెలిపారు. కానీ మూడు నాలుగవ స్టేజికి క్యాన్సర్ వచ్చాక బయటపడడంతో రికవరీ అయ్యే అవకాశాలు తక్కువగా ఉంటున్నాయని అన్నారు. గ్రీన్ స్టార్



హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ లెక్కల విద్యాసాగర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి 15 రోజులకు ఒకసారి క్యాన్సర్ డాక్టర్ అందుబాటులో ఉంటాడని ఈ అవకాశాన్ని ఈ ప్రాంత ప్రజలు ఉపయోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనరల్ సర్జన్ డా, బాలరాజు, డీఎంవో డాక్టర్ సిందూ, పిఆర్ఓ రవీందర్ రెడ్డి, డైరెక్టర్లు, గోనె యువరాజు, బీరం నాగిరెడ్డి, చారి పాల్గొన్నారు.

# మెలకువలు పాటించి వ్యవసాయం సాగు చేస్తే అధిక దిగుబడును

**ఖానాపురం, డిసెంబర్ 11, ప్రభాతవార్త**
రైతులు వ్యవసాయ సాగులో మెలకువలు పాటించి సాగు చేస్తే అధిక దిగుబడులు పొందవచ్చునని జిల్లా వ్యవసాయ అధికారిణి కె.అనురాధ అన్నారు . గురువారం రంగాపూర్ గ్రామంలోని మొక్కజొన్న చేల క్షేత్ర పర్యటన చేశారు. రైతులు మొక్కజొన్న విత్తనాలను జంట సాళ్ల పద్ధతిలో విత్తుకొని సాగు చేయాలని తెలిపారు. ఈ పద్ధతిలో, నీరు, ఎరువుల వాడకం తక్కువై అధిక దిగుబడులు వచ్చునని, తద్వారా రైతుకు లాభం చేకూరునని తెలిపారు. అలాగే మొక్కజొన్న పంటలో కలుపు యాజమాన్యం, పురుగుల, తెగుళ్ల యాజమాన్యం కీలకమని సూచించారు. అలాగే, వారధి మ్యాక్స్, కొత్తూరు రంగాపురం వరి కొనుగోలు కేంద్రాన్ని



సందర్శించి, రైతులు తమ వరి ధాన్యాన్ని, ప్యాడి క్లీనర్ ద్వారా శుభ్రపరచి, నాణ్యత ప్రమాణాలకు అనుగుణమైనటువంటి వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు విక్రయిస్తే, రైతుకు లాభం జరుగునని రైతులకు సూచించారు. యూరియా సరఫరాలో ఎలాంటి కొరతలేదని, పంట విస్తీర్ణమును అనుసరించి, పంటలకు సరిపడా యూరియా ప్రభుత్వం అందిస్తుందని, రైతులు ఎలాంటి ఆందోళన చెందవలసిన అవసరం లేదని, శాస్త్రవేత్తలు సూచించిన మేరకే యూరియా మరియు ఇతర ఎరువులను వాడాలని, తద్వారా పర్యావరణం, భూమి,అన్ని జీవరాసులు, మానవుల ఆరోగ్య సమతుల్యత సాధించగలమని తెలిపారు. ఈ పర్యటనలో వ్యవసాయ విస్తరణ అధికారి, ఖానాపూర్ క్లస్టర్ కె. చందన, మండల వ్యవసాయ అధికారి, ఖానాపూర్ బి . శ్రీనివాస్ ,రైతులు పాల్గొన్నారు

# చండూరు మండలంలో పోలింగ్ ప్రశాంతం...

**చండూరు,11డిసెంబర్,ప్రభాతవార్త:**
మండలంలో గ్రామపంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. మండలంలోని 19 గ్రామపంచాయతీలలో ఒక సర్పంచ్ స్థానం ఏకగ్రీవంకాగా, మిగతా 18స్థానాలలో బిఆర్ఎస్, కాంగ్రెస్‌పార్టీలు బలపరిచిన అభ్యర్థులు పోటీ పోటీగా తలపడి,చెరో 7స్థానాలను దక్కించుకున్నారు.ఇక సిపిఐ 1,బిజెపి 1,ఇండిపెండెంట్ అభ్యర్థులు ముగ్గురు గెలుపొందారు.మండలంలో గ్రామాలవారిగా సర్పంచ్‌లుగా గెలుపొందిన వారి వివరాలు ఇలా ఉన్నాయి.పడమటితాల్ల గ్రామ సర్పంచ్‌గా బిఆర్ఎస్ అభ్యర్థి గాలెంక రాంబాబు విజయం సాధించారు.అదేవిదంగా గొల్లగూడెం గ్రామపంచాయతీ సర్పంచ్‌గా బిఆర్ఎస్ అభ్యర్థి రావుల రజిత,జోగుగూడెం గ్రామ సర్పంచ్‌గా ఆలేటి యాదయ్య బిఆర్ఎస్ అభ్యర్థి విజయం సాధించారు.శిర్దపల్లీ గ్రామ సర్పంచ్‌గా బిఆర్ఎస్ అభ్యర్థి దామర రాములు,చామలపల్లి సర్పంచ్‌గా బిజెపి అభ్యర్థి ముదిగొండ ఆంజనేయులు విజయం సాధించారు.తాస్కానిగూడెం సర్పంచ్‌గా బిఆర్ఎస్ అభ్యర్థి కొండా రజిత రవిగౌడ్ విజయం సాధించారు.తిమ్మారెడ్డిగూడెం సర్పంచ్‌గా కొండారెడ్డి అనిత జాన్‌రెడ్డి కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థి విజయం సాధించారు.తుమ్మలపల్లి గ్రామ స ర్పంచ్‌గా బోయపల్లి రాజేష్ గౌడ్ విజయం సాధించారు.గుండ్రపల్లి గ్రామ సర్పంచిగా ఉజ్జిని ఉష అనిల్‌రావు బిఆర్ఎస్ అభ్యర్థి గెలుపొందారు.ఉడుతలపల్లి గ్రామ సర్పంచ్‌గా కాంగ్రెస్ అభ్యర్థి కావలి శివాని సురేష్ విజయం సాధించగా,ధోని పాముల గ్రామ సర్పంచ్‌గా దాసరి అలివేలు స్వామి కాంగ్రెస్ అభ్యర్థి విజయం సాధించారు.బంగారిగడ్డ గ్రామ సర్పంచ్ గా బోయపల్లి సునీత శీను,ఇడికూడ గ్రామసర్పంచిగా పాల్వాయి రమాదేవి,కొండాపురం గ్రామ సర్పంచ్‌గా గిరి కరుణాకర్ గౌడ్ విజయం సాధించారు.కస్తాల గ్రామ సర్పంచ్‌గా సిపిఐ అభ్యరి లేదన్న సత్యం విజయం సాధించారు.నేర్మట గ్రామ సర్పంచ్‌గా నారపాక వసంత ధనయ్య బిఆర్ఎస్ అభ్యర్థి విజయం సాధించారు. బోడంగిపర్తి గ్రామసర్పంచ్‌గా కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థి బొమ్మ సుగుణమ్మ,పుల్లెంల గ్రామ సర్పంచ్‌గా కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థి ముక్కామల వెంకన్న విజయం సాధించారు.కాగా చొప్పరివారిగూడెం గ్రామపంచాయతీ సర్పంచ్‌గా జాల వెంకన్న ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

# మునుగోడు వార్త

## సిపిఆర్ విధానంపై విద్యార్థులకు అవగాహన



**కొండమల్లేపల్లి,11డిసెంబర్,ప్రభాతవార్త:**
ప్రసుత్తం వయసుతో సంబంధం లేకుండా పలువురు గుండెపోటుకు గురవుతున్నారని, సిపిఆర్ చేసి కొంతమేర వారికి జీవం పోయవచ్చని స్థానిక శ్రీక్రాంతి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ గుంటోజు ఆంజనేయులు తెలిపారు.గురువారం కళాశాలలో విద్యార్థులకు సిపిఆర్ చేసే విధానంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రమాదాలకు గురైనవారికి వెంటనే ప్రథమ చికిత్స అందించాలని,తక్షణమే సమీపంలో గల ఆసుపత్రికి తరలించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో దుండిగళ్ల అశోక్,యర్రమాద గోవర్ధన్‌రెడ్డి,చిన్నా నాయక్,శేఖర్,నాగయ్య,లింగారెడ్డి,శివ,తదితరులు పాల్గొన్నారు.

## బధిరుల పాఠశాలలో జన్మదిన వేడుకలు



**కొండమల్లేపల్లి,11డిసెంబర్,ప్రభాతవార్త:**
స్థానిక ఎస్‌బిఐ బ్రాంచ్ అసిస్టెంట్ మేనేజర్ నాగార్జున జ్యోత్స్న దంపతుల కుమార్తె అన్విక షారోన్ పుట్టిన రోజు సందర్భంగా గురువారం హైద్రాబాద్‌రోడ్డులో గల సోలిడార్ తెలంగాణ బదిరుల ఆశ్రమపాఠశాలలో విద్యార్థులకు ప్రత్యేకంగా భోజన ఏర్పాట్లు చేశారు. అనంతరం పండ్లు పంపిణి చేశారు.దాతల సహకారంతో విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దుతున్న నిర్వాహకులను ఈ సందర్భంగా కొనియాడారు. కార్యక్రమంలో సంస్థ నిర్వాహకులు దార్ల భాస్కర్,చంద్రయ్య,సైదా నాయక్,తడకమళ్ల వెంకటేశ్వర్లు,తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాభివృద్ధి.. పజాప్రభుత్వంతోనే సాధ్యం

**బచ్చున్నపేట, డిసెంబరు 11 ప్రభాతవార్త :**
బచ్చున్నపేట మండలంలోని చిన్నరామన్ చర్ల గ్రామంలో గ్రామపంచాయతీకి జరుతున్న సర్పంచ్ ఎన్నికల్లో పోటీచేస్తున్న కావ్య శ్రీరెడ్డి తన బ్యాట్ గుర్తుకు ఓటు వేయాలని కోరుతూ ఇంటింటా ఓటర్లను కలుస్తూ ప్రచారంలో దూసుకపోతున్నారు. బ్యాట్ గుర్తు కరపత్రాలను చేతిలో పట్టుకొని ఇంటింటికి వెళ్లి తనకు ఓట్లువేసి గెలిపించడం ద్వారా ప్రజా ప్రభుత్వం అధికార కాంగ్రెస్ పార్టీ సహకారంతో గ్రామ సమస్యలను పరిష్కరించడం, ప్రజలకు అందుబాటులో ఉండి ఎల్లవేళలా సేవ చేస్తానని భరోసా కల్పిస్తూ పిన్నింటి కావ్య శ్రీరెడ్డి ముమ్మరంగా ప్రచారం సాగించారు. గ్రామంలోని వృద్ధులు మహిళలు, యువకులను, కలుస్తూ ఆప్యాయంగా పలకరిస్తూ ప్రజలను ఆకట్టుకుంటూ ప్రచారంలో ముందుకు సాగుతున్నారు. గ్రామప్రజలు అధికార పార్టీ అభివృద్ధి వైపు ఉన్నారనే నమ్మకంతో సర్పంచ్ అభ్యర్థిగా బ్యాట్ గుర్తుపై ఓట్లు వేసి మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను కలుస్తూ ప్రచారంలో దూసుకవెళ్తున్నారు.

# ప్రశాంతంగా ముగిసిన మొదటి విడుత పోలింగ్

మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త: మహబూబాబాద్ జిల్లాలోని ఐదు మండలాలు గూడూరు, మహబూబాబాద్, కేసముద్రం, ఇనుగుర్తి, నెల్లికుదురు మండలాల్లో మొదటి విడుత పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. మండలంలోని మ ల్యాల గ్రామంలో పది వార్డులకు గాను పది వార్డులు బిఆర్ఎస్ పార్టీ కైవసం చేసుకొని బిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థిగా ఆవుల వెంకన్న గెలుపొందారు. మండలంలోని బ్రహ్మ ణపల్లిలో బిఆర్ఎస్ అభ్యర్థి కోట ఎల్లేష్, వి.ఎస్ లక్ష్మీపురంలో కాంగ్రెస్ అభ్యర్థి మీసాల నిర్మల వెంకన్న, వేంనూరు కృష్ణాపురంలో బిఆర్ఎస్ అభ్యర్థి సుశీలనాను, ఇందిరానగర్ గ్రామపంచాయతీలో బిఆర్ఎస్ అభ్యర్థి మహ్మద్ షరీఫ్, పర్వతగిరిలో కాంగ్రెస్ అభ్యర్థి చల్ల అనితవెంకటేశ్వర్లు, జంగిలిగొండలో కాంగ్రెస్ అభ్యర్థి





గుండెల రేణుక, మాదవపురంలో కాంగ్రెస్ అభ్యర్థి వెంపటి రమేష్, మొట్లతండా గ్రామపంచాయతీలో కాంగ్రెస్ అభ్యర్థి మూడు నీలమ్మబిచ్చనాయక్ విజయం సాధించారు. అదేవిధంగా మహబూబాబాద్ ఎమ్మెల్యే సొంత గ్రామం సోమ్లతండాలో కాంగ్రెస్ రెబల్ అభ్యర్థి బాలాజీనాయక్ గెలువడం చర్చనీయాంశంగా మారింది. మరికొన్ని సర్పంచ్ అభ్యర్థుల ఫలితాలు తెలియాల్సి ఉంది. అధికారుల పర్యవేక్షణ, పోలీస్ బందోబస్తు నడుమ ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ప్రశాంతంగా ముగిశాయి.

## గ్యాస్ పొయ్యి గుర్తుకు ఓటేద్దాం

### -14వ వార్డు అభ్యర్థి శాంతను గెలిపిద్దాం

బయ్యారం,డిసెంబర్11,ప్రభాతవార్త:



బయ్యారం మేజర్ గ్రామపంచాయతీ కాంగ్రెస్ పార్టీ బలపర్చిన 14వ వార్డు అభ్యర్థినిగా పోటీ చేస్తున్న పెద్దినేని శాంత(బేబి) గ్రామ పంచాయతీ 14వ వార్డులో ఎన్నికల ప్రచారం ముమ్మరంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండల కేంద్రంతో పాటు కట్టుగూడెం గ్రామంలో 14వ వార్డు విస్తరించి ఉన్నందున గ్రామాల్లో అభివృద్ధికి ఒక్క అవకాశం ఇస్తే అభివృద్ధి చేసి చూపిస్తా అన్నారు. వార్డుస్థాయిలో నిజమైన మార్పును తీసుకరావడమే తన లక్ష్యమని పేర్కొన్నారు. ప్రభుత్వ నిధులతో పనులు పారదర్శకంగా పూర్తి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ నేపథ్యంలో గ్రామస్థులు తమ ఓటు హక్కు వినియోగించుకొని తమకు కేటాయించిన గ్యాస్‌పొయ్యి గుర్తుకు ఓటు వేసి తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని 14వ వార్డు అభ్యర్థి పెద్దినేని శాంత(బేబి) ఓటర్లను కోరారు.

## ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్‌ను కలసిన కేటీఆర్ కాలనీవాసులు

మహబూబాబాద్ టౌన్,డిసెంబర్11,ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్ వెంకటయ్యను గురువారం స్థానిక కేటీఆర్ కాలనీ వ్యవస్థాపకులు కొండ్ర ఎల్లయ్య కాలనీవాసులతో కలసి మర్యాదపూర్వకంగా కలిశారు. కాలనీలో గత పది సంవత్సరాలుగా నివాసం ఉంటున్న కాలనీవాసులకు రోడ్డు సౌకర్యం కల్పించాలని కోరారు. కాలనీకి ప్రభుత్వ భూమి నుండి రహదారి ఇప్పించాలని వారు కోరారు. అదేవిధంగా కాలనీవాసులపై పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఎత్తివేయాలని విజ్ఞప్తి చేశారు. అధికారులతో మాట్లాడి సమస్యలను పరిష్కరిస్తానని కమిషన్ చైర్మన్ హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపేందర్, శ్రీనివాస్, సుధారాణి, జయలక్ష్మి, పద్మ, రమ తదితరులు ఉన్నారు.

## వాడేపల్లి వెంకటేశ్వరస్వామి ఆలయ ట్రస్ట్ సభ్యునిగారాంచందర్‌రావు

మహబూబాబాద్ అగ్రికల్చర్, డిసెంబర్11,ప్రభాతవార్త:



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని వాడేపల్లి వెంకటేశ్వరస్వామి ఆలయ ట్రస్ట్ సభ్యునిగా కొండపల్లి రాం చందర్‌రావు నియామకం పట్ల టీటీడీపీ పార్లమెంట్ మాజీ అధికార ప్రతినిధి ప్రేమ్‌చంద్ వ్యాస్ సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారికి ప్రత్యేక శుభా కాంక్షలు తెలిపారు. ఇలాంటి పదవులు మరెన్నో అది రోహించాలని వారు ఆకాంక్షించారు.

## భీమారం సర్పంచులు వీరే

మేడిపల్లి / భీమారం, ప్రభాతవార్త :

మొదటి విడత ఎన్నికల్లో భాగంగా భీమారం మండలంలో జరిగిన ఎన్నికల్లో సర్పంచులు గెలుపొందారు. మండలంలోని మన్నెగూడెం సర్పంచుగా దుంపల నివేదిత, కమ్మరిపేట సర్పంచుగా కోటగిరి గంగరాజు, భీమారం సర్పంచుగా చెక్కపెల్లి సంజీవ్, దమ్మన్నపేట సర్పంచుగా తొగరి గంగరాజు, రాగోజీపేట సర్పంచుగా అజితరావు, పసునూర్ సర్పంచుగా దాసరి గణేష్, ఒడ్యాడు సర్పంచ్ బొమ్మెన ప్రశాంత్, దేశాయిపేట సర్పంచ్ గా ఇట్టేడి రాజారెడ్డి, రాజలింగంపేట సర్పంచ్ గా రాపర్తి రమేష్ లు గెలుపొందారు. మేడిపల్లి సర్పంచులు వీరే... మేడిపల్లి మండలంలోని పోరుమాల్ల సర్పంచ్ గా గుయ్య అంజన్న, తొంబర్రావుపేట సర్పంచ్ గా నల్లగంగారెడ్డి, గుండ్లపల్లి సర్పంచ్ గా తోపారపు శ్రావణి, వల్లంపెల్లి సర్పంచ్ గా రమేష్, విలయతబాద్ సర్పంచ్ గా లింబాద్రి, మాచపూర్ సర్పంచ్ గా పెటేరి రోజా లు గెలుపొందారు.

## దిశ రిపోర్టర్ కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే


బయ్యారం,డిసెంబర్11,ప్రభాతవార్త:



బయ్యారం మండలకేంద్రంలోని మండల దిశ రిపోర్టర్, సీనియర్ జర్నలిస్ట్, వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా జిల్లా అధ్యక్షుడు నాయిని ఇంద్రారెడ్డి తండ్రి నాయిని పుల్లారెడ్డి ఈ నెల 5న అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కోరం కనకయ్య, బయ్యారం సొసైటి చైర్మన్ మూల మధుకర్‌రెడ్డిలు బుధవారం రాత్రి వారి కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. అధైర్యపడొద్దని అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సొసైటి డైరెక్టర్ తిరుమల ప్రభాకర్‌రెడ్డి, వెంకటపతి, నాయకులు సుధాకర్‌రెడ్డి, శ్రీనివాస్, భాస్కర్‌రెడ్డి, ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు, వార్త రిపోర్టర్ సుమన్‌రెడ్డి, కపిల్, ప్రకాష్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

## బయ్యారం ధాన్యం కొనుగోలు కేంద్రంలో దొంగల కలకలం

బయ్యారం,డిసెంబర్11,ప్రభాతవార్త:



బయ్యారం మండలకేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్ సమీపంలో సాయిబాబా గుడి ఎదురుగా ఉన్న మైదాన ప్రాంతంలో సొసైటి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద రైతులు ధాన్యం ఆరబోయగా బుధవారం రాత్రి దొంగలు ధాన్యాన్ని దొంగలించినట్లు ఆరోపిస్తున్నారు. మండలకేంద్రానికి చెందిన చింతకుంట్ల వెంకటరెడ్డి తన ధాన్యాన్ని సొసైటి కొనుగోలు కేంద్రం వద్ద ఆరబోసి పట్టా కప్పగా గురువారం ఉదయం వచ్చి చూడగానే సుమారు మూడు,నాలుగు బస్తాల ధాన్యం దొంగతనానికి గురైనట్లు తెలిపారు. దీనిపై ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యం దొంగలు రైతులకు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నట్లు రైతులు వాపోతున్నారు.

## స్టూలు గుర్తుకు ఓటేయ్యండి

### -6వ వార్డు మెంబర్‌గా గెలిపించాలి:తిరుమల స్వర్ణలత

బయ్యారం,డిసెంబర్11,ప్రభాతవార్త:



సిపిఐ, సిపిఎం పార్టీలు బలపర్చిన కాంగ్రెస్ బయ్యారం గ్రామ పంచాయతీ 6వ వార్డు సభ్యురాలిగా పోటీచేస్తున్న తిరుమల స్వర్ణలత గురువారం నాయకులు, కార్యకర్తలతో కలసి ప్రచారం నిర్వహించారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటానని తమకు కేటాయించిన స్టూలు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను కోరారు. ప్రభుత్వం అందించే నిధులతో పాటు తమవంతు ఆర్థిక సేవలు అందించి 6వ వార్డు అభివృద్ధిలో ముందంజలో ఉండే విధంగా కృషిచేస్తానని ప్రజల మద్దతుతో వార్డును, గ్రామాన్ని మరింత అభివృద్ధిలోకి తీసుకొచ్చేందుకు కృషిచేస్తానని తిరుమల స్వర్ణలత ఓటర్లకు తెలిపారు.

## సేవ చేయాలనే తపన ఉంది.. బలాన్ని ఇవ్వండి

### -మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్

చిన్నగూడూరు,డిసెంబర్11,ప్రభాతవార్త:



స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలంలోని ఉగ్గంపల్లి, గుండంరాజుపల్లి, పగిడిపల్లి, చిన్నగూడూరు, జయ్యారం, మన్నెగూడెం గ్రామాల్లో నిర్వహించిన ప్రచారంలో మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్ పాల్గొని మాట్లాడారు. సేవా చేయాలనే తపన ఉంది బిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థులను గెలిపించి నాకు మీరు బలాన్ని ఇవ్వండి మీకు సేవ చేస్తానని తెలిపారు. మండలాన్ని తెచ్చింది నేనే అభివృద్ధి చేసేది కూడా నేనే అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మహిళలను మోసం చేసిందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట మండలపార్టీ అధ్యక్షుడు రాంసింగ్, ధారాసింగ్, చెన్నయ్య, శ్రీరాములు, నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

# చిట్యాలలో ప్రశాంతంగా ముగిసిన పోలింగ్

### మండలంలో 91.93 శాతం పోలింగ్

### ఓటు హక్కు వినియోగించుకున్న 32,852

### ఉరుమడ్లలో బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకుల మాటల యుద్ధం

**చిట్యాల రూరల్, డిసెంబర్ 11, ప్రభాతవార్త :** స్థానిక సంస్థలు ఎన్నికల్లో భాగంగా చిట్యాల మండల వ్యాప్తంగా గురువారం జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. మండలంలోని 18 గ్రామ పంచాయతీలను 180 పోలింగ్ కేంద్రాలుండగా మొత్తం 35,735 ఓటర్లున్నారు. ఇందులో పురుషులు 17,760 మంది, మహిళలు 17,975 మంది ఉన్నారు. ఈ ఎన్నికల్లో మొత్తం 32,852 మంది ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకోగా వీరిలో పురుషులు 16,392 మంది, మహిళలు 16,460 మంది ఓటర్లు ఉన్నారు. మండల వ్యాప్తంగా 91.93 శాతం పోలింగ్ నమోదైంది. మండలంలోని వెలిమినేడు గ్రామంలో పలు పోలింగ్ కేంద్రం వద్ద 2 గంటల వరకు పోలింగ్ జరిగింది. పోలింగ్ కేంద్రాల వద్ద దివ్యాంగులకు ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లను చేశారు. గ్రామాలలో



ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా సీఐ కైగూరి నాగరాజు, ఎస్ఐ మామిడి రవి కుమార్ సిబ్బందితో పర్యవేక్షించారు. వెలిమినేడు గ్రామంలోని పోలింగ్ కేంద్రాన్ని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ సందర్శించారు. వట్టిమర్తి గ్రామంలోని పోలింగ్ కేంద్రాన్ని జిల్లా సాధారణ ఎన్నికల పరిశీలకురాలు, రాష్ట్ర వేర్ హౌసింగ్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ కొర్ర లక్ష్మి ఎన్నికల ప్రక్రియను పరిశీలించారు. ఆమె వెంట ఆర్డీవో వై. అశోక్ రెడ్డి, డీపీవో వెంకటయ్య, ఎంపీడీఓ ఎస్పీ జయలక్ష్మి, ఇంఛార్జ్ తహశీల్దార్ విజయ, ఎంపీవో అనుముల కోటేష్ తదితరులు ఉన్నారు.

# ఎన్నికల వేళ ఉరుమడ్లలో ఉద్రిక్త వాతావరణం

### కంచర్ల వర్సెస్ గుత్తా

### ఉరుమడ్లలో బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకుల ఉద్రిక్తత



**చిట్యాల రూరల్, డిసెంబర్ 11, ప్రభాతవార్త :** గ్రామపంచాయతీ ఎన్నికల పోలింగ్ సందర్భంగా చిట్యాల మండలంలోని ఉరుమడ్ల గ్రామంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకుల మధ్య మాటల వాగ్వాదం చోటుచేసుకుంది. నల్గొండ మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి (బీఆర్ఎస్), తెలంగాణ డెయిరీ అభివృద్ధి సహకార సమాఖ్య చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి (కాంగ్రెస్), మదర్ డెయిరీ మాజీ చైర్మన్ గుత్తా జితేందర్ రెడ్డి (కాంగ్రెస్) బహిరంగంగానే బూతులు తిట్టుకుంటూ మాటల యుద్ధానికి దిగారు. ఇరువర్గాల నాయకులు తమ స్వగ్రామంలో తమ అభ్యర్థులను గెలిపించుకునేందుకు రెండు రోజులుగా ప్రచారం చేస్తున్నారు. గురువారం ఓటింగ్ కావడంతో పోలింగ్ కేంద్రం వద్దకు ఒక్కసారిగా ఇరువర్గీయులు చేరుకోవడంతో మాటామాటా



పెరిగింది. కంచర్ల భూపాల్ రెడ్డి, గుత్తా అమిత్ రెడ్డి బహిరంగంగానే వాగ్వాదానికి దిగారు. దీంతో అక్కడి పరిస్థితి కొంత ఉద్రిక్తంగా మారింది. పరిస్థితులను అదుపులోకి తెచ్చేందుకు నార్కట్ పల్లి సీఐ కైగూరి నాగరాజు, చిట్యాల ఎస్ఐ మామిడి రవికుమార్ ఆధ్వర్యంలో పోలీసులు వెంటనే రంగంలోకి దిగి ఇరువర్గాలను చెదరగొట్టారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా అదనపు బలగాలను మోహరించారు. కొద్ది సేపు ఉద్రిక్తత నెలకొన్నా, తర్వాత పరిస్థితి సాధారణ స్థితికి చేరుకుంది. కొద్దిసేపటి తర్వాత బీఆర్ఎస్ నాయకులు పోలింగ్ కేంద్రంలో ప్రచారం చేస్తున్నారంటూ కాంగ్రెస్ నాయకులు కూడా పోలింగ్ కేంద్రంలోకి దూసుకెళ్లే ప్రయత్నం చేశారు. పోలీసులు అడ్డుకుని పోలింగ్ కేంద్రంలో ఉన్న నాయకులను బయటకు పంపి ఆందోళనకారులపై పోలీసులు లాఠీ చార్జి చేశారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు నాయకులంతా గ్రామంలోనే ఉండటంతో రోజంగా ఉద్రిక్త వాతావరణంలో ఎన్నికలు జరిగాయి.

## ఓటుహక్కు వినియోగించుకున్న ప్రముఖులు

**చిట్యాల రూరల్, డిసెంబర్ 11, ప్రభాతవార్త :**



గ్రామపంచాయతీ ఎన్నికల్లో భాగంగా చిట్యాల మండలానికి చెందిన పలువురు ప్రముఖులు గురువారం ఆయా గ్రామాల్లో ఓటు హక్కు వినియోగించు కున్నారు. చిట్యాల మండలంలోని ఉరుమడ్ల గ్రామంలో తెలంగాణ శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర



డైయిరీ అభివృద్ధి సహకార సమాఖ్య చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి దంపతులు, మదర్ డెయిరీ మాజీ చైర్మన్ గుత్తా జితేందర్ రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కంచర్ల కృష్ణారెడ్డి తమ కుటుంబ సభ్యులతో కలిసి ఓటు హక్కును వినియోగించుకున్నారు. గుండ్రాంపల్లి గ్రామంలో ఉమ్మడి నల్గొండ జిల్లా డీసీసీబీ వైస్ చైర్మన్ ఏసిరెడ్డి దయాకర్ రెడ్డి తన ఓటు హక్కును వినియోగించుకున్నారు.

## చిన్న రామక్రిష్ణ మృతి బాధాకరం

### మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్

**చింతపల్లి డిశంబర్ 11 ప్రభాత వార్త :** పోలే చిన రామకృష్ణ మృతి పార్టీ కి తీరనిలోటని, బిఆర్ఎస్ పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షులు దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.గురువారం వింజమూర్ గ్రామంలో చిన్న రామక్రిష్ణ మృత దేహానికి పూల మాల వేసి నివాళు లర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.. చిన్న రామక్రిష్ణ మృతి బాధాకరం అని ఆయన పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థించారు. ఆయన వెంట బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేతావత్ బిల్యా నాయక్,కంకణాల వెంకట్ రెడ్డి, దండేటికర్ ప్రసాద్, అరెకంటి జంగయ్య, దండేకర్ మోహన్,బాల్ సింగ్, అరెకంటి మురళి,చందర్, కల్యాణ్, శంకర్, తదితరులు పాల్గొన్నారు.






## డిండి సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తా

**డిండి, డిసెంబర్ 11, ప్రభాతవార్త,**



తనను డిండీ సర్పంచ్ గా గెలిపిస్తే గ్రామాభివృద్ధి లక్ష్యంగా పని చేస్తానని కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి వావిళ్ళ సలయ్య వెల్ల డించారు. గురువారం డిండి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి వావిళ్ళ సాలయ్య ఇంటింటి ప్రచారం నిర్వహించి ఈ సందర్భంగా మాట్లాడారు. మీ ముందుకు వస్తున్న ఆశీర్వదించండి అభివృద్ధి నా ధ్యేయం నన్ను గెలిపించినట్లయితే నా గ్రామ ప్రజలను కంటికి రెప్పలా కాపాడుకుంటానని తెలిపారు. గ్రామంలో ఉన్న పలు సమస్యలు కోతుల బెడద, కుక్కల బెడద, త్రాగునీటి సమస్య, ప్రతి ఒక్క పని చేసి చూపిస్తానని ప్రజలకు అభివాదం చేశారు. బ్యాట్ గుర్తుపై ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


## చిట్యాల మండలంలో గెలిచిన సర్పంచులు వీరే..

**చిట్యాల రూరల్, డిసెంబర్ 11, ప్రభాతవార్త :**

చిట్యాల మండలంలోని 18 గ్రామపంచాయతీ ఎన్నికల్లో గురువారం ఎన్నికల అనంతరం గెలిచిన సర్పంచ్ అభ్యర్థుల వివరాలను ఎన్నికల అధికారులు ప్రకటించారు. పెద్దకాపర్తిలో కాటం వెంకటేశం (కాంగ్రెస్), చిన్నకాపర్తిలో ఆవుల సుందర్ యాదవ్ (కాంగ్రెస్), వనిపాకలలో కొన్ రెడ్డి మహిపాల్ రెడ్డి (కాంగ్రెస్), బొంగోనిచెర్వులో కట్ట ఆశయ్య (కాంగ్రెస్), వట్టిమర్తిలో మేడి శ్రీలత (కాంగ్రెస్), నేరడలో మిరియాల వెంకటేశం (కాంగ్రెస్), సుంకెనపల్లిలో ఆవుల సునీత (కాంగ్రెస్), ఎలికట్టెలో సాగర్ల యాదమ్మ (కాంగ్రెస్), పిట్టంపల్లిలో అందె అండాలు (కాంగ్రెస్), ఉరుమడ్లలో సాగర్ల భానుశ్రీ (కాంగ్రెస్), ఆరెగూడెంలో నాగంపల్లి శ్యాంసుందర్ (కాంగ్రెస్ రెబల్) అభ్యర్థులు విజయం సాధించారు. ఏపూరులో పాలెం మహేష్ (బీఆర్ఎస్), వెంబావిలో గుణగంటి అలివేలు (బీఆర్ఎస్), పేరేపల్లిలో రూపని సోనియా (బీఆర్ఎస్), బోయగుబ్బలో రేగులగడ్డ స్వామి (బీఆర్ఎస్), గుండ్రాంపల్లిలో బత్తుల లక్ష్మీప్రసన్న (బీఆర్ఎస్), వెలిమినేడులో బొంతల చంద్రారెడ్డి (సీపీఎం) సర్పంచ్ అభ్యర్థులుగా ఘన విజయాన్ని సాధించారు. తాళ్లవెల్లంల గ్రామ సర్పంచ్ ఫలితం రాత్రి 10గంటల వరకు ప్రకటించలేదు.

## పల్లెపహాడ్ సర్పంచ్‌గా సిపిఐ పార్టీ అభ్యర్థి గెలుపు

**నార్కట్ పల్లి ప్రభాతవార్త డిసెంబర్ 11** మొదటి దశ స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా గురువారం నార్కెట్పల్లి మండలంలోని పల్లెపహాడ్ గ్రామ సర్పంచ్ సిపిఐ పార్టీ అభ్యర్థి గా బరి లో దిగిన సంగిశెట్టి రాణమ్మా 185 ఓట్ల మెజారిటీ తో ప్రత్యర్థి పై గెలుపొందారు. ఈ సందర్భంగా ఆ గ్రామంలో పార్టీ శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమం లో సిపిఐ పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి లోడంగి శ్రవణ్ కుమార్, మండల కార్యదర్శి పెండ్యాల శంకరయ్య, మండల సహాయ కార్యదర్శి వనం వాసు, గ్రామ శాఖ కార్యదర్శి ఆలకుంట నర్సింహా, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.



## జిల్లాలో మొదటి విడత ఎన్నికల ప్రక్రియ పూర్తి

**92.88 శాతం పోలింగ్ నమోదు**

**జిల్లా కలెక్టర్ ఎం .హనుమంతరావు**



యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త:

2వ సాధారణ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో..జిల్లాలో మొదటి విడత ఎన్నికల ప్రక్రియ ప్రశాంతం గా పూర్తి చేయడం జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హనుమంత రావు తెలిపారు. గురువారం జిల్లాలోని ఆలేరు, రాజాపేట, యాదగిరిగుట్ట, ఆత్మకూర్ (ఎం), బొమ్మలరామారం, తుర్కపల్లి మండలంలో జరిగిన మొదటి విడుత ఎన్నికల సందర్భంగా...92.88 శాతం పోలింగ్ నమోదు అయ్యిందన్నారు.జిల్లాలో పంచాయతీ ఎన్నికలు పకడ్బందీగా జరిగేందుకు పూర్తి స్థాయిలో చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు.మొదటి విడత ఎన్నికల ప్రక్రియలో సూక్ష్మ పరిశీలకులు, ఫ్లయింగ్ స్క్వాడ్, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, పంచాయతీ, కార్యదర్శులు, పోలీస్ సిబ్బంది, పోలింగ్ అధికారులు సమన్వయంతో సమర్థవంతంగా విధులు నిర్వహించారని తెలిపారు. ఎలాంటి ఇబ్బందులు లేకుండా పారదర్శకమైన ఎన్నికలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ నెల 14, 17 తేదీలలో జరగనున్న 2వ, 3వ విడతల ఎన్నికలను కూడా అధికారులు ప్రశాంత వాతావరణంలో జరిగే విధంగా సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు......మొదటి విడత గ్రామ పంచాయతీ ఎన్నికల్లో గెలుపొందిన అభ్యర్థులు, వారి ప్రతినిధులు కానీ ఎవ్వరు విజయోత్సవ ర్యాలీలు, జరుపుకోవద్దని,గ్రామ పంచాయతీ ఎన్నికలు మూడు విడతలు ఎన్నికలు జరిగిన తర్వాత కూడా, కోడ్ ముగిసిందని ప్రకటించే వరకు కోడ్ అమలులో ఉంటుందని తెలిపారు.నియమ నిబంధనలు అతిక్రమించిన వారిపై చర్యలు తప్పని అన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలి

**మాజీ శాసనసభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డి**

భువనగిరి రూరల్ డిసెంబర్ 11 ప్రభాతవార్త:

గ్రామాల అభివృద్ధి బిఆర్ఎస్ తోనే సాధ్యమని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు గడుస్తున్నా ఇచ్చిన హామీలు అమలు చేయడంలో విఫలమైందని మాజీ శాసనసభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డి అన్నారు.సర్పంచ్ ఎన్నికల్లో భాగంగా గురువారం భువనగిరి మండలం నాగిరెడ్డిపల్లి గ్రామంలో ఇంటింటి ప్రచారంలో హాజరైన సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి చెక్క రాఘవేందర్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ అమరేందర్ గౌడ్, మాజీ పిఏసిఎస్ చైర్మన్ ఎడ్ల సత్తిరెడ్డి,బల్గూరి మదుసూదన్ రెడ్డి,మాజీ మున్సిపల్



చైర్మన్ లు పెంట నరసింహ, ఎనబోయిన ఆంజనేయులు, జిల్లా రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షులు కొలుపుల అమరేందర్,అబ్బగాని వెంకట్ గౌడ్, బీరు మల్లయ్య, కేశవపట్నం రమేష్, కస్తూరి పండు, మధు, దేవేందర్, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు ఏవి కిరణ్, రచ్చ శ్రీనివాస్ రెడ్డి, ఇట్టబోయిన గోపాల్, ఏవిముజీబ్, తాడెం రాజశేఖర్, గ్రామస్తులు పాల్గొన్నారు.

# నార్కెట్పల్లి మండలంలో ప్రశాంతంగా పోలింగ్



**నార్కెట్పల్లి ప్రభాతవార్త డిసెంబర్ 11**

నార్కట్పల్లి మండల మండలంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా మొదటి విడత పోలింగ్లో మండలంలోని 27 గ్రామ పంచాయతీలలో గురువారం పోలింగ్ జరిగింది. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా పోలింగ్ జరిగింది. మండలంలో మొత్తం 29 గ్రామపంచాయతీలు ఉండగా రెండు ఏకగ్రీవమయ్యాయి. 27 గ్రామపంచాయతీలలో గురువారం 89!! పోలింగ్ నమోదయింది. నార్కెట్పల్లి మేజర్ గ్రామపంచాయతీలో 14 వార్డులలో పోలింగ్ ముగిసే సమయానికి 82!! ఓటర్లు తమ ఓటుహక్కులు వినియోగించుకున్నారు. నార్కెట్పల్లి మేజర్ గ్రామపంచాయతీ పట్టణ కేంద్రంలో రెండు గంటల వరకు మధ్యాహ్నం రెండు గంటల వరకు పోలింగ్ కొనసాగింది ఎన్నికల పోలింగ్ సరళిని ఏర్పాట్లను గ్రామపంచాయతీ ఎన్నికల జిల్లా సాధారణ పరిశీలకురాలు ఐఏఎస్ అధికారి కోర లక్షి ్మ పరిశీలించారు నార్కెట్పల్లి జిల్లా పరిషత్ హై స్కూల్ లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికల సరళిని వార్డుల కోసం ఏర్పాటు చేసిన పోలింగ్ బూత్లను పోలీసు బందోబస్తు తదితర అన్ని అంశాలను ఆమె పరిశీలించారు. ఇప్పటివరకు వెలువడిన ఫలితాలలో భాగంగా కాంగ్రెస్ పార్టీ మద్దతిచ్చిన 15 మంది అభ్యర్థులు, బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థులు ఆరుగురు,సిపిఐ ఒకరు,కాంగ్రెస్ రెబల్ ముగ్గురు సర్పంచులుగా గెలుపొందారు. మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో పట్టణంలోని 14 వార్డులలో కూడా అనూహ్యంగా భారతీయ జనతా పార్టీ అభ్యర్థులు గెలుపొందడం అందరిని విస్మయానికి గురిచేసింది. ప్రధాన ప్రతిపక్షాలైన కాంగ్రెస్ బిఆర్ఎస్ సిపిఐ లు కూడా బిజెపి అభ్యర్థుల గెలుపు పట్ల ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. నార్కెట్పల్లి మేజర్ గ్రామపంచాయతీలో 14 వార్డులలో బిజెపి బలపరిచిన అభ్యర్థులు గెలవడంతో ఉప సర్పంచ్ ఎన్నిక కీలకంగా మారనుంది. నార్కెట్పల్లి మండలంలో నిర్వహించిన ఎన్నికల సరళిని జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకురాలు కొర్ర లక్షి ్మ నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఎస్పి శరచంద్ర పవర్ పరిశీలించారు.పోలీసులు అన్ని పోలింగ్ కేంద్రాలలో కూడా బందోబస్తు ఏర్పాటు చేసి ఎక్కడ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా భద్రత ఏర్పాట్లు చేశారు.





## భువనగిరి వార్త

## భూదాన్ పోచంపల్లి 0|లయన్స్ క్లబ్ నూతన అధ్యక్షునిగా ముస్కూరి నరసింహ

**భూదాన్ పోచంపల్లి,డిసెంబర్11, ప్రభాత వార్త:**




మున్సిపల్ కేంద్రంలోని దానస్తి ఫంక్షన్ హాల్ లో లయన్ క్లబ్ నూతన అధ్యక్షునిగా ముస్కూరి నరసింహ, ప్రధాన కార్యదర్శిగా రాపోలు వేణు, కోశాధికారిగా కర్ణాటక నరసింహ, ఉపాధ్యక్షులుగా బండారు లక్ష్మయ్య, రామిడి యాదిరెడ్డి, సహాయ కార్యదర్శులుగా దుద్యాల రామకృష్ణ, కోఆర్డినేటర్ మంగళపల్లి రమేష్, రామిడి నరేందర్ రెడ్డి, గంజి బాలరాజ్, రచ్చ భాస్కర్, కూరపాటి స్వామి, ఏలే హరి శంకర్, సీత భాస్కర్, డైరెక్టర్లుగా కేసారం బాల్ రెడ్డి,వనం మనోహర్, సంగెం నవీన్, కుడికాల రామ్ నర్సింహ, రామిడి వెంకట్ రెడ్డి, రాపోలు శ్రీనివాస్, బోద్దుల పాండు, సిద్ధ గోని రాజ మల్లేష్ ఎన్నికవ్వడం జరిగింది.

## నూతన సర్పంచ్లు వీరే

**.నాగారం డిసెంబర్ 11**

మండలంలో జరిగిన మొదటి విడత గ్రామపంచాయతీ ఎన్నికల ఫలితాలు గురువారం వెలువడ్డాయి. మండలంలో మొత్తం 14 గ్రామపంచాయతీలు, 132 వార్డులు ఉండగా, వీటిలో 4 వార్డులు ఏకగ్రీవమైనాయి. కాగా 14 సర్పంచ్, 128 వార్డులకు ఎన్నికలు జరగగా....కాంగ్రెస్ అభ్యర్థులు-10, బీఆర్ఎస్-02, సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ-01, స్వతంత్ర్య అభ్యర్థి 01 స్థానాన్ని గెలుసుకున్నారు. నాగారంలో బీఆర్ఎస్ అభ్యర్థి గుంటకండ్ల రామచంద్రారెడ్డి, వర్ధమానుకోటలో కాంగ్రెస్ అభ్యర్థి ఆకుల బుచ్చిబాబు, డి.కొత్తపల్లిలో సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ అభ్యర్థి దోమలపల్లి సంధ్యగోవర్ధన్, పసునూర్లో కాంగ్రెస్ అభ్యర్థి కమటం సునీత శ్రీనివాస్, పస్తాలలో కాంగ్రెస్ అభ్యర్థి బుక్క శ్రీను, ఫణిగిరిలో కాంగ్రెస్ అభ్యర్థి ఎర్ర సావిత్రియాదగిరి, ఈటూరులో .మామిడిపల్లిలో కాంగ్రెస్ అభ్యర్థి అంబటి శ్రీనివాస్, మాచిరెడ్డిపల్లిలో కాంగ్రెస్ అభ్యర్థి వడ్డె వెంకన్న, నాగారంబంగ్లాలో కాంగ్రెస్ అభ్యర్థి బయ్యం సుజాతవెంకన్న, లక్ష్మాపురంలో కాంగ్రెస్ అభ్యర్థి గుగులోతు రవీందర్నాయక్, శాంతినగర్లో కాంగ్రెస్ అభ్యర్థి ఎస్కె.షాహిన్యాకూబ్వలీ, నర్సింహులగూడెంలో బీఆర్ఎస్ అభ్యర్థి తరాల కవితఆంజనేయులు, పేరబోయినగూడెంలో కాంగ్రెస్ అభ్యర్థి గండమల్ల లక్ష్మయ్యలు తమ సమీప ప్రత్యర్థులపై విజయం సాధించారు.



## పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన ఎస్పీ

**తుంగతుర్తి, డిసెంబర్ 11,**

గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా మొదటి విడత ఎన్నికల సందర్భంగా పలు గ్రామాల్లో జరుగుతున్న పోలింగ్ కేంద్రాలను జిల్లా ఎస్పీ నర్సింహ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాల లోజరుగుతున్న ఓటింగ్ ప్రక్రియను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలని అన్నారు. అనంతరం పోలింగ్ కేంద్రాల వద్ద పరిసరాలను పరిశీలించి సిబ్బందికి పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు. వారి వెంట అడిషనల్ ఎస్పీ జనార్ధన్ రెడ్డి, సీఐ నరసింహారావు, ఎస్సై క్రాంతి కుమార్, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# మాతృత్వపు మమకారంతో ఉచిత సంతాన సాఫల్య వైద్య శిబిరం

### డాక్టర్ రమాదేవి వెంకట్ యాదవ్

మిర్యాలగూడ, డిసెంబర్ 11 ప్రభాతవార్త

సంతానం లేని దంపతులకు మాతృత్వపు మమకారం అందించడమే లక్ష్యంగా ఉచిత సంతాన సాఫల్య వైద్య శిబిరం ఏర్పాటు చేసినట్లు రమా మల్టీ స్పెషాలిటీ నిర్వాహకులు డాక్టర్ రమాదేవివెంకట్ యాదవ్ అన్నారు. గురువారం మిర్యాలగూడ పట్టణం రెడ్డికాలనీలోని ఆసుపత్రిలో బూన్ ఐవిఎఫ్, ఫెర్టిలిటీ సెంటర్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బెంగళూరుకు చెందిన ప్రముఖ వైద్యురాలు ఇన్ ఫెర్టిలిటీ స్పెషలిస్ట్ డాక్టర్ శ్రావ్య తాళ్ళపురెడ్డి సుమారు 70 మంది మహిళలకు వైద్య పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ రమాదేవివెంకట్



యాదవ్ మాట్లాడుతూ సంతానలేమిని అధిగమించేందుకు అదునాతన సాంకేతిక పద్ధతులతో ఐవీఎఫ్ ఇన్ఫర్టిలిటీ సౌకర్యం తమ ఆసుపత్రిలో అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. ఐ వీ ఎఫ్ కోసం వచ్చే వారికి ఉచిత వసతి కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆస్పత్రి డైరెక్టర్ బట్టు వెంకట్ యాదవ్, సిబ్బంది శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# జీవోను వెంటనే ఉపసంహరించుకోవాలి

### :రాష్ట్ర కన్వీనర్ దశరథ్ నాయక్

మిర్యాలగూడ, డిసెంబర్ 11 ప్రభాతవార్త

తెలంగాణ పంచాయతీరాజ్ శాఖ ఆద్వర్యంలో నిర్వహించబడుతున్న 2వ సాధారణ ఎన్నికల విధుల్లో పాల్గొనే ఉపాధ్యాయులకు చెల్లించే టీఏ/డిఎ రెమ్యునరేషన్ చెల్లించే విషయంలో పంచాయతీరాజ్ శాఖ అధికారులు తీసుకవచ్చిన జీవోను వెంటనే ఉపసంహరించుకోవాలని బంజారా ఉద్యోగుల సంఘం తెలంగాణా రాష్ట్ర కన్వీనర్ మాలోత్ దశరథ్ నాయక్ డిమాండ్ చేశారు.గురువారం మిర్యాలగూడలోని ఎంపిడిఓ కార్యాలయం వద్ద స్టేజ్ 2 అధికారులతో కలిసి మాట్లాడుతూ ఉపాధ్యాయులకు చెల్లించే టిఏ/ డిఎ రెమ్యునరేషన్ విషయంలో గత ఏడేళ్ల కిందట అమలు పరచిన విధానాన్ని అమలు పర్చకపోగా స్టేజ్ 1, స్టేజ్2 గా పని చేస్తున్న గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు,సీనియర్ ఉపాధ్యాయులకు రోజు 200 రూపాయలు చెల్లించాలని ఉత్తర్వులు జారీ చేయడం ఎంతవరకు సమంజసం అన్నారు. 8రోజుల ఎన్నికల నిర్వహణ,3రోజుల ట్రైనింగ్ కు కలిపి 2200నుండి



3000 చెల్లిస్తామని ప్రకటించడం ఎంతవరకు సమంజసమని పేర్కొన్నారు. ఎన్నికల కమిషన్ గతంలో ఇచ్చిన నిబంధనల ప్రకారం ఉపాధ్యాయులకు వారి వేతన బేసిక్ ఆధారంగా టిఏ/డిఎ చెల్లించాలని డిమాండ్ చేశారు. కనీస అవగాహన లేకుండా పంచాయతీ రాజ్ అధికార్లు జీవో తీసుకువచ్చారని పిఓలకంటే స్టేజి1,స్టేజ్2 అధికారులకు తక్కువ ఇవ్వడం అవగాహన రాహిత్యమన్నారు.టిఏ/డిఏల చెల్లింపుల విషయంలో పంచాయతి అధికారులు తీసుకొచ్చిన జీవోను వెంటనే ఉపసంహరించుకోవాలని కోరారు. నిబంధనల ప్రకారం వారు సర్వీస్, హోదా ఆధారంగా డిఎ/డిఎ చెల్లించకపోతే ఉపాధ్యాయులు ఆందోళన చేస్తారని హెచ్చరించారు.కార్యక్రమంలో స్టేజ్ టూ అధికారులు సైదిరెడ్డి,గంగాధర్, బాబు,కర్ణాకర్ రెడ్డి, సైదా నాయక్,బాబ్లనాయక్,స్వామి,శ్రీను, శ్రీనివాస్,శీనయ్య,సైదులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించండి

### . అభివృద్ధికి బాటలు వేయండి ఎమ్మెల్యే బిఎల్ఆర్

మిర్యాలగూడ డిసెంబర్ 11 ప్రభాతవార్త

గ్రామాల సమగ్ర అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను సర్పంచులుగా గెలిపించి అభివృద్ధికి బాటలు వెయ్యాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. గ్రామపంచాయతీ ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం మిర్యాలగూడ మండలంలోని దొండవారిగూడెం, తక్కెళ్ళపాడుతండా, ఊట్లపల్లి గ్రామాలలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ హయాంలోనే గ్రామాల అభివృద్ధి జరిగిందన్నారు. మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత నిధిస్తూ ప్రభుత్వ సహకారంతో గ్రామాలను అభివృద్ధి చేసుకోవాలన్నారు. గ్రామాలలో సర్పంచిగా పోటీ చేసిన అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలన్నారు.



ఈ కార్యక్రమంలో సర్పంచ్ అభ్యర్థులు లింగంపల్లి శ్రీనివాస్, మన్యం మనోహర్ రెడ్డి, మాజీ సర్పంచ్ తక్కెళ్ళపల్లి శ్రీనివాస్, నాయకులు మేడ సురేందర్ రెడ్డి, నరేందర్ గౌడ్, బొంగరాల కిరణ్, వార్డు సభ్యులు వెంకటయ్య, శాంతమ్మ,రమణ, సాయి, లక్షి ్మ తదితరులు పాల్గొన్నారు.

# తుంగతుర్తి మండలంలో గెలుపొందిన సర్పంచ్ అభ్యర్థులు

తుంగతుర్తి . డిసెంబర్ 11. ప్రభాతవార్త

తుంగతుర్తి మండలంలో మొత్తం 24 గ్రామపంచాయతీలో 1) అన్నారం కుంచాల శ్రీనివాస్ రెడ్డి టిఆర్ఎస్ పార్టీ 2) బాపనపాయ తండా బికోజి కాంగ్రెస్ పార్టీ 3) బండ రామారం కోరి కొప్పుల నరేష్ గౌడ్ స్వతంత్ర అభ్యర్థి 4) దేవుని గుట్ట తండా గుగులోతు స్వాతి కాంగ్రెస్ 5) గానుగుబండ మాతంగి వెంకటమ్మ టిఆర్ఎస్ 6) గొట్టిపర్తి చిలుకల మంజుల వెంకన్న కాంగ్రెస్ 7 గుడి తండా గుగులోతు ఝాన్సీ కాంగ్రెస్ 8) కరివిరాల మోర సంధ్య కాంగ్రెస్9) కాశి తండా జాటోతు పూలమ్మ కాంగ్రెస్ 10) కేశవపురం మిరియాల శీను స్వతంత్ర అభ్యర్థి 11) కొత్తగూడెం. మేడ్డుల రమేష్ టిఆర్ఎస్ 12) మానాపురం నాగమ్మ శీను నాయక్ కాంగ్రెస్ 13) మంచ్య తండా లాకావత్ రామదాసు కాంగ్రెస్14) రామన్నగూడెం తండా రాజశేఖర్ స్వతంత్ర అభ్యర్థి 15) రావులపల్లి చింతకుంట్ల మనోజ్ టిఆర్ఎస్ 16) రావులపల్లి ఎక్స్ రోడ్ తండా జ్యోతి రాము నాయక్ కాంగ్రెస్ 17) సంగం కలకోట్ల మల్లేష్ కాంగ్రెస్ 18) సింగారం తండా గుగులోతు సుధాకర్ కాంగ్రెస్ 19) సూర్య తండా లాకావత్ రాజు భాయ్ కాంగ్రెస్ 20) తుంగతుర్తి మల్లెపాక సాయి బాబా బిజెపి 21) తూర్పు గూడెం దాసరి శ్రీను కాంగ్రెస్ ఏకగ్రీవం 22) వెలుగుపల్లి సోలిపురం అశ్విని రెడ్డి కాంగ్రెస్ 23) వెంపటి తప్పట్లే ఎల్లయ్య టిఆర్ఎస్ 24) ఏనకుంట తండా బానోతు రమేష్ కాంగ్రెస్.తుంగతుర్తి మండలంలోని 24 గ్రామపంచాయతీలో నేడు ఫలితాలు విడుదల కాగా 16కాంగ్రెస్ పార్టీ,4 బి ఆర్ ఎస్ 3 స్వతంత్రం, 1బిజెపి పార్టీలు గెలుపొందాయి. అత్యధిక ఓట్లు బిజెపి అభ్యర్థి మల్లెపాప సాయిబాబాకు1789, అత్యల్పం కరివిరాలలో 2 ఓట్లు రావడం గమనార్హం.

# ముగిసిన మొదటి విడత ఎన్నికల ప్రక్రియ

నూతనకల్... డిసెంబర్ 11 ప్రభాతవార్త

.మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని ఆయా గ్రామాలలో జరిగిన ఎన్నికల ప్రక్రియ గురువారంతో ముగిసింది.కాగా మండలంలో మొత్తం 17 గ్రామపంచాయతీలకు గాను కాంగ్రెస్ 6,రెబల్ కాంగ్రెస్ (మిత్రపక్షాలు) 1, బిఆర్ఎస్ 9, సిపిఐ(ఎం)1 స్థానాలను కైవసం చేసుకున్నారు.మండలములో గెలుపొందిన సర్పంచ్ ల వివరాలు..నూతనకల్ మహేశ్వరం మల్లికార్జున్ బిఆర్ఎస్ పార్టీ విజయం.ఎర్ర పహాడ్ గాడుదుల లింగరాజు యాదవ్ బిఆర్ఎస్ విజయం.దిర్శనపల్లి పాండవుల లింగన్న కాంగ్రెస్ పార్టీ విజయంపెదనెమిల సురకంటి లావణ్య మధు బిఆర్ఎస్ విజయంబికుమల్ల రామ సహాయం మమత అనుపమ్ రెడ్డి కాంగ్రెస్ విజయం.మాచినపల్లి గుగులోతు కోటేష్‌బి ఆర్ ఎస్ విజయంలింగంపల్లి మాదాసు చిన్న వెంకన్న బీఆర్ఎస్ పార్టీ విజయం.మిర్యాల అనంతుల శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ విజయం.చిల్పకుంట్ల అంజపల్లి నర్సమ్మ లక్ష ్మయ్య సిపిఐ(ఎం) విజయం.వెంకేపల్లి ఇమ్మడి జయకుమార్ కాంగ్రెస్ విజయం.(మిత్రపక్షాలు బలపరిచిన)యడవల్లి జటంగి కృష్ణ బి ఆర్ ఎస్ విజయం..తాళ్ల సింగారం జటంగి నాగలక్షి ్మ గణేష్ యాదవ్ కాంగ్రెస్ విజయంటీక్యా తండ స్వతంత్ర అభ్యర్థి లావుడ్య జ్యోతి సుధాకర్ విజయం. బక్క హేమ్లా తండా గుగులోతు కృష్ణా నాయక్ కాంగ్రెస్ విజయంసోమ్లా తండ గుగులోతు దీప శంకర్ కాంగ్రెస్ విజయంఅలుగునూరుబిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కాస నరేందర్ విజయం.కొత్త తండాబానోతు శ్రీను కాంగ్రెస్ విజయం.




# నేడు విద్యుత్ సరఫరా లో స్వల్ప అంతరాయం

త్రిపురారం, డిసెంబర్ 11. ప్రభాతవార్త:.

త్రిపురారం 33/11 విద్యుత్ ఉపకేంద్రం నుండి నిడమనూరు మండలం ముకుందాపురం 11 కె.వి పారిశ్రామిక ఫీడర్ పరిధిలో బ మ రమత్తు పనులు ఉన్నందున ఈనెల 12న ఉదయం పదిన్నర గంట నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయపడుతున్నట్లు విద్యుత్ ఏఈ అడా వత్ బా లు తెలిపారు. గురువారం ఆయన ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేస్తూ ఫీడర్ పరిధిలోని కంప సాగర్ ఆదర్శ పాఠశాల, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం, కృషి విజ్ఞాన కేంద్రం, వ్యవసాయ పరిశోధనా స్థానం, పాలిటెక్నిక్ కళాశాల పరిధిలోని విద్యుత్ వినియోగదారులకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతున్నందున వినియోగదారులు విద్యుత్ సిబ్బంది, అధికారులకు సహకరించాలన్నారు.

# గంగపుత్రులంతా ఐక్యత చాటాలి మెట్టు సాయికుమార్

త్రిపురారం, డిసెంబర్ 11. ప్రభాతవార్త:.



గంగపుత్రులందరూ ఐక్యతంగా పని చేసి పెద్ద దేవుల పల్లి సర్పంచ్ గా అంబటి రాము ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని రాష్ట్ర ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్ అన్నారు. మండలంలోని పెద్దదేవులపల్లి గ్రామంలో గురువారం అంబటి రాము విజయాన్ని కాంక్షి స్తూ గంగపుత్రుల కుల సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్ అమలులో భాగంగా బీసీ జనరల్ కి కేటాయించిన సర్పంచ్ స్థానాన్ని గంగపుత్రులకు కేటాయించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ గంగపుత్రులందరూ ఐక్యమత్యంతో పనిచేసి తమ సత్తాను చాటి ఆయనను, వార్డు సభ్యులందరినీ గెలిపించాలన్నారు. గంగపుత్రుల సమస్యల పరిష్కారం కొరకు తన వంతు సహకారం అందిస్తానని అందుకు తమ ప్రతినిధిగా అంబటి రాముని సర్పంచ్ గా గెలిపించడంలో సంఘ బాధ్యులు అందరూ స్వచ్ఛందంగా సమిష్టిగా పని చేయాలన్నారు. అనంతరం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షులు అంబటి సోమయ్య, సర్పంచ్ అభ్యర్థి అంబటి రాము, కవి, గాయకులు అంబటి వెంకన్న, మున్సిపల్ మాజీ కౌన్సిలర్ గడిగే శ్రీనివాస్, గంగపుత్ర రాష్ట్ర యువజన అధ్యక్షులు అంబటి సుధాకర్, మంగి లి పల్లి శంకర్ సంఘం నాయకులు వెంకటేశ్వర్లు తదితరులున్నారు.

# బీటెక్ విద్యార్థి అదృశ్యం

మిర్యాలగూడ, డిసెంబర్ 11 ప్రభాతవార్త

బీ టెక్ ఫైనల్ ఇయర్ చదువుతున్న విద్యార్థి అదృశ్యం అయిన ఘటన పై గురువారం మిర్యాలగూడ వన్ టౌన్ లో కేసు నమోదు అయింది. సీఐ నాగభూషణరావు తెలిపిన వివరాల ప్రకారం.... పట్టణంలో ని వడ్డెర గూడెం కాలనీ కి చెందిన విడియాల శేఖర్, స్వాతి ల కుమారుడు సంతోష్ (21)బీ టెక్ ఫైనల్ ఇయర్ చదువు తున్నాడు. వ్యసనాలకు అలవాటు పడిన సంతోష్



స్నేహితుల వద్ద అప్పులు చేశాడు. ఇటీవల అప్పుల విషయం తల్లి స్వాతికి తెలియగా, సంతోష్ ని ఇంటికి తీసుకొచ్చింది. ఈ నెల 7వ తేదీ మధ్యాహ్నం ఇంట్లో నుంచి బయటకు వెళ్లిన సంతోష్ తిరిగి రాకపోవడంతో బంధువులు, స్నేహితులను విచారించిన జాడ తెలియలేదన్న తల్లి ఫిర్యాదు మేరకు, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు పేర్కొన్నారు. సంతోష్ ఆచూకీ తెలిసినవారు 8712670149, 9492505287 నెంబర్లకు సమాచారం ఇవ్వవలసిందిగా కోరారు.

# కాంగ్రెస్ పార్టీ నాయకులు ముమ్మరంగా ప్రచారం

**పాలకవీడు, నవంబర్, 11, ప్రభాతవార్త**

పాలకవీడు మండలంలోని జాన్ పహాడ్ దర్గా, కల్మెట్ తండా లో సర్పంచ్ ఎన్నికల ప్రచారంలో భాగంగా మండల పార్టీ అధ్యక్షులు ఎన్ వి సుబ్బారావు కాంగ్రెస్ పార్టీ బలపర్చిన సర్పంచ్ అభ్యర్థి భూక్య చరణ్ సింగ్, వార్డ్ మెంబర్ అభ్యర్థులతో కలిసి జాన్ పహాడ్ దర్గాలో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం గడప, గడపకు ప్రచారం చేస్తూ కాంగ్రెస్ పార్టీ చేసిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ తమ అభ్యర్థిని గెలిపించాలని కోరారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. దేశంలో ఎన్నడూ లేని విధంగా రెండు లక్షల రుణ మాఫీ చేసిందని కాంగ్రెస్ ప్రభుత్వం అంటే పేదల ప్రభుత్వం అని అందుకే ప్రతీ పేద వాడికి సన్న బియ్యం, నూతన రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ళు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందించిందని .కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 500 రూపాయల గ్యాస్ సబ్సిడీ, వడ్డీ లేని రుణాలు ఇలా అనేక సంక్షేమాలు తీసుకోచ్చింది అని అన్నారు..భూక్యా చరణ్ సింగ్ కత్తెర గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రజల ను కోరారు ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, భూక్య, శోభన్ నాయక్ గ్రామ నాయకులు, వార్డు మెంబర్స్ అభ్యర్థులు,



కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు..

# డాక్టరేట్ సాధించిన బచ్చు శ్రీకాంత్

**గరిడేపల్లి, డిసెంబర్ 11, ప్రభాతవార్త :**

గరిడేపల్లి మండలం ఎర్రకుంట గ్రామానికి చెందిన బచ్చు శ్రీకాంత్ డాక్టరేట్ సాధించారు. ఉస్మానియా యూనివర్సిటీలో ఫిజిక్స్ విభాగంలో ఇన్వెస్టిగేషన్ అన్ స్ట్రక్చరల్, మ్యాగ్నెటిక్ అండ్ డైలెక్ట్రిక్ ప్రాపర్టీస్ ఆఫ్ వై టైప్ అండ్ డబ్ల్యు టైప్ హెక్సా పే రైట్స్ అనే అంశంపై పరిశోధన చేయగా ఉస్మానియా యూనివర్సిటీ గుర్తించి శ్రీకాంత్ కు డాక్టర్ ప్రధానం చేసింది. డాక్టరేట్ పొందిన బచ్చు శ్రీకాంత్ మాట్లాడుతూ ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ ఎం శ్రీనాథ్ రెడ్డి పర్యవేక్షణలో పరిశోధనలు కొనసాగించి సంబంధిత గ్రంథాన్ని యూనివర్సిటీకి సమర్పించినట్లు తెలిపారు. పరిశోధన పరిశీలించిన విశ్వవిద్యాలయం ఇటీవల డాక్టరేట్ ప్రధాన చేసినట్లు ఆయన తెలిపారు. తాను చేసిన పరిశోధనలకు సహకరించిన శాస్త్రవేత్త డాక్టర్ వి రాఘవేంద్ర రెడ్డి, రిటైర్డ్ ప్రొఫెసర్ పి యాదగిరి రెడ్డి, మహాత్మా గాంధీ యూనివర్సిటీ మాజీ విసి ప్రొఫెసర్ సిహెచ్ గోపాల్ రెడ్డి లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. శ్రీకాంత్ తల్లిదండ్రులు బచ్చు వెంకటేశ్వర్లు భద్రమ్మ సామాన్య కుటుంబానికి చెందినవారు. శ్రీకాంత్ ప్రాథమిక విద్యను గ్రామాల్లోని చదవగా ఇంటర్ కోదాడలోని నలందా కళాశాలలో పూర్తి చేశారు. ఉన్నత విద్య కోసం హైదరాబాదు వెళ్లి అక్కడ నిజాం కళాశాలలో బీఎస్సీ డిగ్రీ పూర్తి చేసి అనంతరం ఉస్మానియా యూనివర్సిటీలో నిర్వహించిన ప్రవేశ పరీక్షలో ఉత్తీర్ణత సాధించి 2018 లో భౌతిక శాస్త్రంలో ఎమ్మెస్సీ పీజీ కోర్సును పూర్తి



చేశారు. పీజీ పూర్తి చేసిన అనంతరం సి ఎస్ ఐ ఆర్ ఎన్ ఈ టి (జె ఆర్ ఎఫ్) కు అర్హత సాధించి ఉస్మానియా యూనివర్సిటీలో పరిశోధన విద్యార్థిగా చేరినట్లు శ్రీకాంత్ తెలిపారు. చిన్నతనంలో రోడ్డు ప్రమాదానికి గురై దాన్నుంచి బయటపడి ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొని కుటుంబాల్లోని ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ఎంతో కష్టపడి అనేక ఆటుపోట్లను ఎదుర్కొని ఉన్నత స్థానాలకు చేరుకోవాలని లక్ష్యంతో ముందుకు వెళ్లి పీహెచ్డీ పట్టాను అందుకున్నందుకు శ్రీకాంత్ ను స్నేహితులతో పాటు గ్రామస్తులు అభినందించారు.

## ఎన్నికల విధులలో ఉన్న అధికారులు పోస్టల్ బ్యాలెట్ సౌకర్యాన్ని వినియోగించుకోవాలి.



**చింతలపాలెం (ప్రభాతవార్త) డిసెంబర్ 11 :**

స్థానిక సంస్థల ఎన్నికల విధులలో ఉన్న ప్రభుత్వ అధికారులు పోస్టల్ బ్యాలెట్ సౌకర్యాన్ని వినియోగించుకోవాలని ఎంపీడీవో రామచంద్రరావు తెలిపారు. గురువారం మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని మండల విద్యా వనరుల కేంద్రం నందు ఏర్పాటుచేసిన పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ సెంటర్ ను సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 10, 12, 13, 15 తేదీలలో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు పోస్టల్ బ్యాలెట్ లను జారీ చేస్తారని ప్రతి ఒక్క ప్రభుత్వ ఉద్యోగి పోస్టల్ బ్యాలెట్ ను వినియోగించుకోవాలని అన్నారు కార్యక్రమంలో మండల పోస్టల్ బ్యాలెట్ నోడల్ అధికారి నాగేశ్వరరావు రిట ర్నింగ్ ఆఫీసర్ (స్టేజ్ 2), ఎంపీ ఓ భూపాల్ రెడ్డి, పాల్గొన్నారు

## ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులకు ఎన్నికల నియమావళి అవగాహన సమావేశం

**చింతలపాలెం (ప్రభాతవార్త) డిసెంబర్ 11:**

ఎన్నికల్లో పోటీ చేసే సర్పంచ్ అభ్యర్థులకు, వార్డు సభ్యులకు జిల్లా కలెక్టర్ ఆదేశాలను సారం నేడు మండల కేంద్రంలోని మండల విద్యా వనరుల కేంద్రం (ఎం ఆర్ సి) నందు ఎన్నికల నియమావళి, ఎన్నికల ఖర్చు తదితరాంశాలపై అవగాహన కల్పించుటకు సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో రామచంద్ర రావు గురువారం ప్రకటన ద్వారా తెలిపారు. ఈ సమావేశానికి ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు పోటీ చేస్తున్న అభ్యర్థులకు సమాచారాన్ని చేరవేసి సమావేశానికి సకాలంలో హాజరయ్యేలా చూడాలని సూచించారు.

## నేడు న్యాయవాదుల సమావేశం

**హుజూర్ నగర్ క్రైమ్, డిసెంబర్ 11 , ప్రభాతవార్త :**

ఈనెల 21 న జరగనున్న లోక్ అదాలత్ నిర్వహణ ఏర్పాట్ల గురించి చర్చించటానికి శుక్రవారం స్థానిక కోర్టు లోని రెండవ అదనపు జిల్లా కోర్టు హాల్ నందు న్యాయవాదులతో సమావేశం ఏర్పాటు చేస్తున్నట్లు బార్ అసోసియేషన్ అధ్యక్షులు సాముల రాంరెడ్డి, ప్రధాన కార్యదర్శి చనగాని యాదగిరి, అధికార ప్రతినిధి కాల్వ శ్రీనివాసరావు లు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశంలో రెండవ అదనపు జిల్లా న్యాయమూర్తి రాధాకృష్ణ చౌహాన్, ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి మారుతి ప్రసాద్ లు పాల్గొని లోక్ అదాలత్ నిర్వహణకు సంబంధించి దిశా నిర్దేశం చేయనున్నట్లు వారు తెలిపారు. న్యాయవాదులందరూ ఈ సమావేశానికి హాజరు కావలసినదిగా వారు ఆ ప్రకటన లో కోరారు.

## పెరటి కోళ్ల పెంపకంతో ఆర్థిక అభివృద్ధి

**గరిడేపల్లి, డిసెంబర్ 11, ప్రభాతవార్త :**



పెరటి కోళ్ల పెంపకంతో షెడ్యూల్ కులాలకు చెందిన రైతులు ఆర్థిక అభివృద్ధిని పొందవచ్చునని కె వి కె ఇంచార్జ్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ డి నరేష్ అన్నారు. మండలంలోని గడ్డిపల్లి కృషి విజ్ఞాన కేంద్రంలో ఐ సి ఏ ఆర్ అటారి హైదరాబాద్ వారి ఆర్థిక సహకారంతో షెడ్యూల్డ్ కులాల రైతులకు పెరటి కోళ్లను (రాజశ్రీ) గురువారం ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ నిరుపేద రైతులకు పెరటి కోళ్ల పెంపకం ద్వారా ఆర్థిక అభివృద్ధి సాధించవచ్చు అన్నారు. పెరటి కోళ్ల పెంపకం తో కుటుంబ సభ్యులకు రోజువారి ఆహారంలో మాంసకృతులు లభించడమే కాక పోషకాహార లోపాన్ని తగ్గించుకోవచ్చు అన్నారు. వీటి గుడ్ల ఉత్పత్తి, మాంసపు ఉత్పత్తిని సాధించడంతోపాటు పోషకాహారాన్ని పొందటమే గాక వాటిని అమ్మడం ద్వారా ఆర్థికంగా ఎదగవస్తున్నారు. కార్యక్రమంలో గృహ విజ్ఞాన శాస్త్రవేత్త ఎం సుగంధి, శాస్త్రవేత్తలు సిహెచ్ నరేష్, మోతే మండలానికి చెందిన గ్రామ మహిళలు, 50 మంది రైతులు తదితరులు పాల్గొన్నారు.




## కాంగ్రెస్ లో చేరిన సోమవరం బిజెపి గ్రామ అధ్యక్షుడు



**నేరేడుచర్ల డిసెంబర్ 11 ప్రభాతవా ర్త**

నేరేడుచర్ల మండలం సోమవరం బిజెపి గ్రామ శాఖ అధ్యక్షుడు కారంగుల శ్రీనివాస్ గౌడ్, నంది పాటి కర్ణాకర్, మరో20 మంది బిజెపి కార్యకర్తలు, బీజేపీ గ్రామ మహిళా కమిటీ మెంబర్లు. కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై గురువారం కాంగ్రెస్ పార్టీలో చేరిగ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొణతం చిన్న వెంకట రెడ్డి వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు, ఈ కార్యక్రమం లో మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కట్టా రామారావు, సోమవరం గ్రామపంచాయతీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి షేక్ రహీముద్దీన్, మాజీ మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాష్, రాచకొండ అజయ్, మండల యూత్ అధ్యక్షుడు షేక్ ఇస్తియాక్, సోమవరం కాంగ్రెస్ పార్టీ నాయకులు, అజయ్, పాండు, పర్వతం వెంకన్న, ప్రవీణ్, అజ్జిద్, మామడి వెంకటేశ్వర్లు, వినోద్, శ్రీనివాస్ సోమవరం గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ శాఖ ప్రజా బాట

**నేరేడుచర్ల డిసెంబర్ 11 ప్రభాతవార్త**



నేరేడు చర్ల మున్సిపాలిటీ పరిధిలో పోస్ట్ ఆఫీస్ వీధిలో విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో గురువారం ప్రజా బాట కార్యక్రమాన్ని నిర్వహించారు , ఈ సందర్భంగా విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్లు చుట్టూ ఉన్న పిచ్చి మొక్కలను కంపచెట్లను తొలగించారు, కిందికి వేలాడుతున్న విద్యుతులైన్లను సక్రమంగా ఉండే విధంగా ఏర్పాటు చేశారు, ఈ కార్యక్రమంలో హుజూర్ నగర్ ఏ డి ఈ సిహెచ్ నాగిరెడ్డి , నేరేడుచర్ల ఏఈ కె. సృజన విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు

## ఘనంగా శ్రీసాయినాథుని పల్లకీసేవలు

**మేళ్ళచెరువు డిసెంబర్11 ప్రభాతవా ర్త**

స్థానిక శ్రీషిర్డిసాయిబాబా ఆలయంలో గురువారం సందర్భముగా పల్లకీ సేవలు, హారతులు, సహస్రనామార్చనలు, అభిషేకములు, దైవనామస్మరణభజనలు, గుడిసేవలు, శ్రీదత్తాత్రేయస్వామివారికి, శ్రీ గణపతిస్వామివారికి అష్టోత్తరశతనామార్చనలు, విశేషపూజలు, అర్చనలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో కొంకపాక శివవిష్ణువర్ధన శర్మ, శివధనుంజయ శర్మ, అధికసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## మేళ్ళచెరువులో డిప్యూటీ డి.యం. హెచ్.ఓ. విచారణ

**మేళ్ళచెరువు డిసెంబర్11 ప్రభాతవా ర్త**

స్థానిక ప్రాథమిక ఆరోగ్యకేంద్రములో గురువారం డిప్యూటీ డి.యం.హెచ్.ఓ. మాధవ కుమార్ విచారణ కార్యక్రమాలు నిర్వహించారు. ఆరోగ్యకేంద్రములో రేవూరు హెల్త్ ప్రొవైడర్గా యం.యల్.హెచ్.టి. గార్ పనిచేస్తున్న ఆరోగ్యశాఖా సిబ్బంది విజయ తనను అనేక రకాలుగా మండల వైద్యాధికారి డాక్టర్ సీతామహాలక్ష్మి వేధిస్తున్నారని, ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఇటీవల డి.యం.హెచ్.ఒ.కు లిఖితపూర్వకముగా పిర్యాధు చేసారు. విషయంపై డిప్యూటి డి. యం.హెచ్.ఓ. విచారణ జరిపారు. ఇరువురు చెప్పిన విషయాలను శ్రద్ధగా విన్నారు. శాంతియుతంగా మంచి మనస్సుతో ఉద్యోగభాద్యతలు నిర్వహించాలని గ్రామీణ ప్రజలకు సక్రమంగా ఆరోగ్యసేవలు అందించి వైద్య ఆరోగ్యశాఖకు మేళ్ళచెరువు ప్రాథమిక ఆరోగ్యకేంద్రమునకు మంచి పేరు తేవాలని ఇద్దరికి గట్టిగా చెప్పారు.

# 92 శాతం ఓటింగ్ తో ఓటెత్తిన రాజాపేట

. రాజాపేట, డిసెంబర్ 11 ప్రభాతవార్త

గ్రామపంచాయతీ ఎన్నికల పోలింగ్ గురువారం జరగగా రాజాపేట మండలంలో ఓటర్లు భారీ స్థాయిలో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. 92 ఓట్లతో రాజాపేట మండలంలో గతంలో ఎన్నడూ లేని విధంగా రికార్డు స్థాయిలో ఓట్లు వేశారు. మొత్తం 23 గ్రామపంచాయతీలకు గాను రెండు గ్రామపంచాయతీలు పుట్టగూడెం మొల్లగూడెం లో ఏకగ్రీవం కాగా మిగిలిన 21 గ్రామపంచాయతీలలో ఉదయం నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు ఓటింగ్ జరిగింది. మండలంలో మొత్తం 29వేల 145 ఓట్లు ఉండగా, 26,684 ఓట్లు పోలయ్యాయి. దీంతో 91.5 6 పోలింగ్ నమోదు అయింది. అత్యధికంగా కొండ్రెడ్డి చెరువు గ్రామంలో 97 3 5 ఓట్లు పోలుకాగా, తర్వాత స్థానం నర్సాపురం గ్రామంలో 96 ఓట్లు పోలయ్యాయి. చివరి స్థానంలో మండల కేంద్రమైన రాజాపేట లో 88.96 శాతం ఓట్లు నమోదు అయ్యాయి. 58 మంది పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకోగా, ఎంపీడీవో నాగవేణి, ఎంపీవో ఆవుల కిషన్ ఎంఈఓ చందా రమేష్ సూపరిండెంట్ ఇన్నారెడ్డిల ఆధ్వర్యంలో ఎలాంటి అవాంఛ ఘటనలు జరగకుండా ప్రత్యేక పోలీసులు ఎప్పటికప్పుడు తగు చర్యలు తీసుకున్నారు. మండలంలో మొత్తం పురుషుల ఓట్లు 14,430 ఉండగా 13,354 ఓట్లు నమోదు అయ్యాయి. 14,715 ఓట్లు మహిళలు ఉండగా 13330 ఓట్లు నమోదు అయ్యాయి. ఉదయం 7 గంటల నుండి పోలింగ్ సరళి అంతకంతం పెరుగుతుండడం విశేషం. వివిధ ప్రాంతాల్లో



నివసిస్తున్న రాజాపేట ఓటర్లు చురుకుగా వచ్చి తమ ఓటును వినియోగించుకున్నారు. పోలింగ్ మెటీరియల్ లో పాము : మండల కేంద్రమైన రాజాపేట పోలింగ్ మెటీరియల్ లో పాము ఉండగా సిబ్బంది అప్రమత్తతతో ఎలాంటి ప్రమాదం జరగలేదు. బుధవారం సాయంత్రం రాజాపేట లో ఎన్నికలు నిర్వహించే సిబ్బంది తమ పోలింగ్ మెటీరియల్ ను గోనెసంచిలో తీసుకొని వెళ్లారు. పోలింగ్ కేంద్రం వద్ద మెటీరియల్ ను సరిచేసుకుంటున్న సమయంలో కట్లపాము గోనెసంచి నుండి బయటకు రాగా సిబ్బంది అప్రమత్తమై పామును చంపేశారు దీంతో ప్రమాదం తప్పింది.

# కాంగ్రెస్ పార్టీతోనే గ్రామాల అభివృద్ధి

మోటకొండూర్, డిసెంబర్ 11, ప్రభాతవార్త:

కాంగ్రెస్ పార్టీతోనే గ్రామాల అభివృద్ధి జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థులను గెలిపించాలని ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు మోటకొండూర్ మండలంలో గురువారం కాటపల్లి , కదిరినిగూడెం గ్రామంల్లో మూడో విడుత గ్రామపం చాయతీ ఎన్నికల సందర్భంగా బీర్ల ఐలయ్య ప్రచారంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా బీర్ల అయిలయ్య మాట్లాడు తూ ఎమ్మెల్యేగా నాకు జోడుగా గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థులను గెలిపిస్తే ఎద్దుల బండి లాగా ముందుకు వెళ్లి నిధులు తెచ్చి గ్రామాల అభివృద్ధి చేస్తామని తెలిపారు.కాటాపల్లి కదిరేనిగూడెం గ్రామాలను దత్తత తీసుకొని గ్రామాలు అభివృద్ధి చేస్తానని అన్నారు. కాటేపల్లి గ్రామ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పచ్చిమట్ల జయమ్మ మదర్ గౌడ్ కత్తెర గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని అలాగే కదిరిని గూడెం గ్రామ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పైళ్ళ మమత కత్తెర గుర్తు ఓటు వేసి గెలిపిం చాలని అన్నారు. సర్పంచ్ అభ్యర్థులతో పాటు వార్డు సభ్యులను కూడా గెలిపించాలని కోరారు గతంలో కెసిఆర్ ప్రభుత్వం అందిం చిన చీరలు బావిల వద్ద, గడ్డి మో పులకు,పంట బెదురుకు వాడు కున్నారని కానీ ఇప్పుడు ప్రజాపా లన లో ఇచ్చిన ఈ చీర గ్రామాల్లో ప్రతి ఒక్కరు కట్టుకుం టున్నారని అన్నారు. పది సంవత్స రాల కాలంలో టిఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క డబుల్ బెడ్ రూమ్ లు కానీ తెల్ల రేషన్ కార్డులు, ఏకకాలంలో లక్ష రూపాయల రుణమాఫీ చేయలేదని అన్నారు. ధనిక రాష్ట్రంలో చేయలేని పనులు అప్పుల రాష్ట్రంలో మా ప్రభుత్వం చేస్తుందని అన్నారు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, ఇందిరమ్మ చీరలు,తెల్లరేషన్ కార్డులు,



ఇంది రమ్మ ఇండ్లు, రెండు లక్షల లోపు రుణమాఫీ, సన్న బియ్యం, మహి ళలకు మహిళా సంఘాల ద్వారా వరి ధాన్యం కొనుగోలు, పెట్రోల్ బంకులు , ఆర్టీసీ బస్సులు మా ప్రభుత్వం మహిళలకు పెద్దపీట వేస్తుందని తెలిపారు .ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గంగాపురం మల్లేష్, మాజీ వైస్ ఎంపీపీ ఇల్లందుల మల్లేష్, పచ్చిమట్ల మధు గౌడ్, నాగ మల్లేష్ ,అమర్ , వెంకటేష్, పచ్చిమట్ల మాధవి బాబు ,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్య కర్తలు, సర్పంచ్ ఎన్నికల్లో బరిలో ఉన్న వార్డ్ అభ్యర్థులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు




## నర్సాపురం ఆదర్శ గ్రీన్ పోలింగ్ కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్



రాజాపేట, డిసెంబర్ 11, ప్రభాతవా

రాజాపేట మండలం నర్సాపురం ఆదర్శ గ్రీన్ పోలింగ్ కేంద్రాన్ని గురువారం జిల్లా కలెక్టర్ హనుమంతరావు సందర్శించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ ఇంద్రాకర్ అనిత పుష్పగుచ్ఛం అందజేసి కృతజ్ఞతలు తెలుపుచూ ఆహ్వానించారు. గ్రామంలో వార్డులు ఓటర్ల సంఖ్య ఇతర వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. పోలింగ్ కేంద్రాన్ని పచ్చని తోరణాలతో స్వాగత ఏర్పాట్లతో పూలమాలలతో అందంగా అలంకరించారు. అరటి కొబ్బరి మట్టలు మామిడి తోరణాలతో అలంకరణ జరిగింది. ప్లాస్టిక్ రహిత సమాజం లో అందరూ భాగస్వామ్యం కావాలంటూ ఎక్కడా కూడా ప్లాస్టిక్ ని వాడకుండా అరిటాకు భోజనాలతో కార్యక్రమం నిర్వహించారు. ప్రత్యేక కరపత్రం ఆవిష్కరణ చేశారు. మొదటగా వచ్చిన ఐదుగురు ఓటర్లకు పూల మొక్కలు అందజేసి తహసిల్దార్ స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ఇంద్రకర్ అనిత, నాయబ్ తహసిల్దార్ ఉపేందర్, ఆర్ ఐ నరసింహ, ఏపీఎం మురహరి, ఏఎస్ఓ శ్రీకాంత్ రెడ్డి, జిపిఓ లు, పంచాయతీ కార్యదర్శులు, పోతర్ల వెంకటేశం, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో ఓటేసిన పలువురు ప్రముఖులు




రాజాపేట డిసెంబర్ 11 ప్రభాతవా

గ్రామపంచాయతీ ఎన్నికల పోలింగ్ సందర్భంగా గురువారం పలువురు ప్రముఖులు తమ గ్రామాలలో ఓటు వేశారు. మాజీమంత్రి మోత్కుపల్లి నర్సింలు తన సొంత గ్రామమైన పారుపల్లిలో ఓటేశారు. రాజాపేట మండల కేంద్రంలో బిజెపి జిల్లా అధ్యక్షులు ఊట్కూరు అశోక్గౌడ్, చల్లూరు గ్రామంలో బిజెపి జిల్లా మహిళా అధ్యక్షురాలు బుల్లెట్ మాధురి చంద్ర ఓటును వినియోగించుకున్నారు.

## టంగుటూరులో బీఆర్ఎస్ అభ్యర్థి అనిల్‌కు ఘన విజయం 1003 భారీ మెజారిటీతో గెలుపు

ఆలేరు, డిసెంబర్ 11, ప్రభాతభవార్త:



ఆలేరు మండలం టంగుటూరు గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి, జర్నలిస్ట్ జుకంటి అనిల్ 1003 ఓట్ల భారీ మెజారిటీతో ఘన విజయం సాధించారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి దుసరి రాఘవేంద్రపై అధిక మెజారిటీతో గెలిచి గ్రామ ప్రజల విశ్వాసాన్ని అందుకున్నారు. విజయవార్త తెలియగానే గ్రామంలో సంబరాలు ఉత్సాహంగా జరిగాయి. గ్రామ ప్రజలు, జర్నలిస్టులు ఆనందోత్సాహాలతో బాంబులు పేల్చి, మిఠాయిలు పంచుకొని విజయం జరుపుకున్నారు

## ఓటింగ్ సరళిని పరిశీలించిన రాష్ట్ర ఎన్నికల పరిశీలకులు

తుర్కపల్లి, డిసెంబర్ 11 ప్రభాత వా ర్త

తుర్కపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో భాగంగా రాష్ట్ర ఎన్నికల అబ్జర్వర్ గౌతమి ఎన్నికల సరళిని పరిశీలించారు ఈ సందర్భంగా ఎన్నికల నిర్వహణపై పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో మండల ఎన్నికల అధికారి ,అడిషనల్ డిఆర్డిఓ గుర్రం సురేష్, ఎంపీడీవో లెంకల గీతారెడ్డి పాల్గొన్నారు

## ఓటు హక్కును వినియోగించుకున్న ఎమ్మెల్సీ

తుర్కపల్లి ,డిసెంబర్ 11 ప్రభాతవా ర్త



మాదాపూర్ గ్రామంలో గ్రామ పంచాయతీ మొదటి విడత సర్పంచ్ ఎన్నికల్లో భాగంగా తెలంగాణ రాజ్యాధికార పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ఓటు హక్కును వినియోగించుకున్నారు.తన సొంత ఊరిలో తన సతీమణితో కలిసి ఓటు హక్కును వేశారు ఓటు హక్కును వినియోగించుకున్న ఆర్థిక కమిషనర్. తుర్కపల్లి మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ మొదటి విడత సర్పంచ్ ఎన్నికల్లో భాగంగా సంతూర్ లో తన కుటుంబ సభ్యులతో కలిసి రాష్ట్ర ఆర్థిక కమిషనర్ బోరెడ్డి అయోధ్య రెడ్డి ఓటు హక్కును వినియోగించుకున్నారు

## ఓటు హక్కు వినియోగించుకున్న టీపీసీసీ

ఆలేరు, డిసెంబర్ 11,ప్రభాతవా ర్త

కొల్లూరు గ్రామం లో టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ బలపరిచిన కొల్లూరు సర్పంచ్ అభ్యర్థి జనగాం సుధా రాణి తో పాటు గ్రామంలో తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు.

## ఓటు హక్కు వినియోగించుకున్న ప్రభుత్వ విప్

యాదగిరిగుట్ట, డిసెంబర్ 11,ప్రభాతవార్త:



యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం సైదాపూర్ గ్రామంలో గ్రామ పంచాయితీ ఎన్నికల సందర్భంగా కుటుంబ సమేతంగా ఓటు హక్కును తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐల్లయ్య వినియోగించుకున్నారు.ప్రజలంతా సకాలంలో ఓటు వేయాలి,ఓటు చాలా విలువైనదని,ఓటు హక్కును ప్రజలంతా వినియోగించుకోవాలి అని ఆయన అన్నారు.

## సైదాపురం ఆదర్శ గ్రీన్ పోలింగ్ కేంద్రాన్ని సందర్శించిన జాయింట్ కలెక్టర్

యాదగిరిగుట్ట, డిసెంబర్ 11, ప్రభాతవార్త:

యాదగిరిగుట్ట మండలం సైదాపురం ఆదర్శ గ్రీన్ పోలింగ్ కేంద్రాన్ని గురువారం జిల్లా జాయింట్ కలెక్టర్ భాస్కర్ రావు సందర్శించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ గణేష్ నాయక్ పుష్పగుచ్ఛం అందజేసి కృతజ్ఞతలు తెలుపుచూ ఆహ్వానించారు. గ్రామంలో వార్డులు ఓటర్ల సంఖ్య ఇతర వివరాలను జాయింట్ కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. పోలింగ్ కేంద్రాన్ని పచ్చని తోరణాలతో స్వాగత ఏర్పాట్లతో పూలమాలలతో అందంగా అలంకరించారు. అరటి కొబ్బరి మట్టలు మామిడి తోరణాలతో అలంకరణ జరిగింది. మొదటగా వచ్చిన ఐదుగురు ఓటర్లకు పూల మొక్కలు అందజేసి తహసిల్దార్ స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ గణేష్ నాయక్ , ఎస్పెండిచర్ అబ్జర్వర్ శ్రీనివాస్, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# మొదటిసారి ఓటును వినియోగించుకున్న యువత

**తుంగతుర్తి, డిసెంబర్ 11, ప్రభాత వా**

స్తానిక సంస్థల ఎన్నికల్లో తొలిసారిగా మండల వ్యాప్తంగా యువత ఓటును వినియోగించుకున్నారు. ఓటు అనే ఆయుధంతో మంచి వ్యక్తిత్వం గల నాయకులను ఎంచుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని యువత అన్నారు. గురువారం మండల పరిధిలోని పలు గ్రామాల్లో జరిగిన స్థానిక సంస్థ ఎన్నికల్లో గ్రామ భవిష్యత్ కోసం ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఓటు హక్కు వినియోగించుకోవాలని యువతీయువకులు సందేశమిచ్చారు. మొదటిసారి ఓటు హక్కు వచ్చిన యువతీ యువకులు తోపాటు 90 ఏళ్లకు పైబడిన వృద్ధులు సైతం ఓటింగ్ లో పాల్గొన్నారు.ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును తప్పక సద్వినియోగం చేసుకోవాలని కొత్త ఓటర్లు అన్నారు. ఓటు



అనే ఆయుధంతో మనకు నచ్చిన మంచి వ్యక్తిత్వం గల నాయకులను ఎంచుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అభిప్రాయపడ్డారు. పోలింగ్ బూత్ లో తల్లిదండ్రుల తో కలిసి మొదటి సారిగా తన ఓటు హక్కును పలువురు యువతీ యువకులు వినియోగించుకున్నారు. తొలిసారి ఓటు వేసినందుకు తనకు ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. యువత ఓటు వేయడానికి ముందుకు రావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.

# అయ్యప్పలకు అన్నదానం మహాభాగ్యం

**సూర్యాపేట టౌన్, డిసెంబర్11, ప్రభాతవార్త**

:అయ్యప్పలకు అన్నదానం మహాభాగ్యం అని కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు డాక్టర్ ఊర రామ్మూర్తి యాదవ్ అన్నారు. గురువారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని హౌసింగ్ బోర్డు కాలనీలో ఉన్న అయ్యప్ప స్వామి దేవాలయంలో డాక్టర్ ఊర రామ్మూర్తి, గాయత్రి పెళ్లిరోజు సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. మాలధారణ చేసిన అయ్యప్ప భక్తులు కఠిన నియమలతో దీక్ష చేస్తారు అని అన్నారు. ఉదయాస్తమ సంధ్యలలో స్వామికి పూజలు చేస్తూ ఏకభుక్తం తింటూ 41 రోజుల పాటు దీక్షను కొనసాగిస్తారు అని తెలిపారు.స్వాములకు అన్నదానం పుణ్యకార్యం అన్ని దానాల కన్నా అన్నదానం గొప్పది అని మా పెళ్లి రోజు సందర్భంగా స్వాములకు అన్నదానం చేయడం ఎంతో సంతోషంగా ఉంది అని తెలిపారు. ఆధ్యాత్మిక హిందూ పురాణాల ప్రకారం,



దానాల్లో ఉత్తమమైన దానం అన్నదానమని పెద్దలు చెబుతారు అని ఒకపూట భోజనం పెట్టి ఆకలితో ఉన్న వారి కడుపు నింపొచ్చు అని ఇతరుల కడుపు నింపడం వల్ల ఎంతో పుణ్యం లభిస్తుందని చాలా మంది నమ్ముతారని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో స్వాములు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ నిమ్మల వెంకన్న, జ్యోతి కరుణాకర్, బైరబోయిన శ్రీనివాస్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా పోలింగ్

**తిరుమలగిరి డిసెంబర్ 11 ప్రభాతవార్త**

తిరుమలగిరి మండలంలోని వివిధ గ్రామాలలో గురువారం జరిగిన స్థానిక సంస్థల సర్పంచ్ ఎలక్షన్లలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా ఎన్నికలు జరిగాయి ఉదయము 7:00 నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ఎన్నికలు నిర్వహించి రెండు గంటల నుండి కౌంటింగ్ ప్రారంభించగా రాత్రి 8:30 వరకు కౌంటింగ్ జరిగాయి ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని సజావుగా జరగడంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు స్థానిక సంస్థలు సర్పంచి ఎలక్షన్లు కావడంతో పార్లమెంటు లోక్సభ ఎన్నికల కంటే అధికంగా పోలింగ్ శాతం జరిగింది స్థానిక సంస్థలు ఎన్నికల కావడంతో సర్పంచ్ వార్డు మెంబర్ అభ్యర్థులు వెంట ఉండి వారి వారి ఓటు హక్కును వినియోగించుకోవడానికి వారి ఇంటి చుట్టు తిరిగి ఇతర ప్రాంతాలలో ఉన్నటువంటి వారిని తరలించి ఓటు హక్కును వినియోగించుకునే లాగా చేశారు అదే కాకుండా గ్రామంలో ఉన్న



వికలాంగులు వృద్ధులకు ప్రత్యేకంగా ఆటోలు ఏర్పాటు చేసి పోలింగ్ కేంద్రాల వద్దకు తీసుకువచ్చి ఓటు హక్కును వినియోగించుకునే లాగా ఏర్పాటు చేశారు ఏడు గంటల నుండి సాయంత్రం ఒకరినింటి వరకు ఈ కార్యక్రమం నిర్వహించుకున్నారు దానితో ఎక్కువగా ఓటింగ్ నమోదు జరిగింది ఎక్కడ కూడా 12 గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణలో ఎలాంటి అలజడులు జరగకుండా శాంతియుత వాతావరణంలో ఎన్నికలు జరిగాయి.

# సర్పంచ్ విజేతలు వీరే

**తిరుమలగిరి డిసెంబర్ 11 ప్రభాత వార్త**

తిరుమలగిరి మండలంలో గ్రామపంచాయతీ ఎన్నికలలో గురువారం నాడు భారీగా పోలింగ్ నమోదయింది మండలంలో 16 గ్రామ పంచాయతీల గ్రామం ఇప్పటికే నాలుగుర్లు సర్పంచులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు మిగిలిన 13 గ్రామ పంచాయతీలలో 12 గ్రామ సర్పంచులకు 95 వార్డు మెంబర్లకు పోలింగ్ జరిగింది మండలంలో 108 పోలింగ్ కేంద్రాలలో 15979 మంది ఓటర్లకు గాను 14546 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు మండలంలో మొత్తం 91.03!! పోలింగ్ నమోదు అయింది

**బారులు తీరిన ఓటర్లు.**

గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ఉదయము ఏడు గంటలకు పోలింగ్ ప్రారంభం కాగానే ఓటర్లు తమ ఓటు హక్కును నమోదు చేసుకోవడానికి కేంద్రాలకి. సర్పంచ్ వార్డు సభ్యులుగా నిలబడిన అభ్యర్థులు గ్రామాలలోని ఓటర్లను ఆటోలు వివిధ వాహనాల ద్వారా పోలింగ్ కేంద్రాలకు ఓటర్లను తరలించారు ముఖ్యంగా వృద్ధులు దివ్యాంగులను ప్రత్యేకంగా పోలింగ్ కేంద్రాలకు తీసుకెళ్లి ఓట్లను వేయించారు. మండలంలో చింతలకుంట తండా గ్రామపంచాయతీలో అత్యధికంగా 94.88!! ఓటింగ్ నమోదు అయింది అత్యల్పంగా మొండి చింత తండ గ్రామపంచాయతీ పరిధిలో 74.6 ఏడు శాతం నమోదు అయింది.

**భారీ బందోబస్తు..**

మండలంలోని వివిధ గ్రామాలలో పోలింగ్ కేంద్రాల వద్ద పోలీసులు భారీ



బందోబస్తు ఏర్పాటు చేశారు
బుధవారం అర్ధరాత్రి నుండే పోలింగ్ కేంద్రాలలో ప్రతిష్టమైన బంధువస్తు ఏర్పాట్లను జిల్లా ఎస్పీ నరసింహ పరిరక్షి ంచారు పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా 144 సెక్షన్ విధించి ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

# తుంగతుర్తి అత్యధిక ఓట్ల మెజార్టీ

**1780, అతిశల్ప మెజారిటీ మోర సంధ్య బిక్షం 2 ఓట్లు**

**తుంగతుర్తి. డిసెంబర్ 11. ప్రభాత వార్త**

స్తానిక సంస్థ ల ఎన్నికలలో వెలువడిన ఫలితాలలో తుంగతుర్తి మండలంలో తుంగతుర్తి గ్రామపంచాయతీ ఎన్నికలలో బిజెపి అభ్యర్థి మల్లెపాక సాయిబాబా 17 80 ఓట్ల మెజార్టీ తో జిల్లాలోని అత్యధిక మెజార్టీ వచ్చినట్లు తెలుస్తుంది. అలాగే మండలంలోని కరివిరాల గ్రామపంచాయతీ లో కాంగ్రెస్ అభ్యర్థి మోరసంధ్య రెండు ఓట్ల మెజార్టీతో గెలుపొందింది దీంతో మండలంలో అత్యల్ప ఓట్ల తో గెలుపొందినది.

# సూర్యాపేట వార్త



# జాజిరెడ్డిగూడెం మండలంలో ప్రశాంతంగా పోలింగ్

**జాజిరెడ్డిగూడెం డిసెంబర్ 11 (ప్రభాతవార్త)**



జాజిరెడ్డిగూడెం మండల పరిధిలోని మొత్తం 17 గ్రామపంచాయతీల్లో గురువారం జరిగిన సర్పంచ్ ఎన్నికలు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా పూర్తి స్థాయి శాంతియుత వాతావరణంలో చోటు చేసుకున్నాయి. ఉదయం 7 గంటలకు ప్రారంభమైన పోలింగ్ మధ్యాహ్నం 1 గంట వరకు కొనసాగి, ప్రతీ పోలింగ్ కేంద్రాన్ని అధికారులు క్షుణ్ణంగా పర్యవేక్షి ంచారు. దాంతో ఎక్కడా ఇబ్బందులు ఎదురుకాలేదు.పోలింగ్ పూర్తయిన వెంటనే మధ్యాహ్నం 2 గంటలకు కౌంటింగ్ ప్రారంభమై, రాత్రి 8:30 గంటలకల్లా అన్ని బూతుల్లో లెక్కింపు పూర్తి అయ్యింది. మొత్తం ప్రక్రియలో ఎక్కడా చిన్నపాటి ఉద్రిక్తత కూడా చోటుచేసుకోకపోవడం ఎన్నికల సిబ్బందికి, అధికారులకు ఉపశమనాన్ని కలిగించింది.ఈసారి స్థానిక సంస్థల ఎన్నికలు కావడంతో పార్లమెంట్, అసెంబ్లీ పోలింగ్ కంటే ఎక్కువ శాతం ఓటింగ్ నమోదైంది. అభ్యర్థులు తమ గ్రామాల్లో ఇంటింటికి వెళ్లి ఓటర్లను పోలింగ్ కేంద్రాలకు తీసుకురావడంలో చురుకుగా వ్యవహరించారు. వృద్ధులు, వికలాంగుల కోసం ప్రత్యేకంగా ఆటోలు మరియు వాహనాలు ఏర్పాటు చేసి వారికి ఓటు వేయడానికి సహాయపడ్డారు.ఉదయం నుంచీ మధ్యాహ్నం వరకు ఓటర్లు నిరంతరంగా పోలింగ్ కేంద్రాలకు తరలివచ్చారు. దాంతో చాలా గ్రామాల్లో గణనీయంగా ఓటింగ్ నమోదు అయ్యింది. మొత్తం మీద జాజిరెడ్డిగూడెం మండలంలోని 17 గ్రామపంచాయతీలలో ఎన్నికలు ఎలాంటి అంతరాయం లేకుండా

రెండో సారి విజయం సాదించిన ఇర్పా ఉభారీ మెజార్టీ నమోదుచర్ల,డిసెంబర్ 11,( ప్రభాతవార్త ) చర్ల మండలం సి,కత్తిగూడెం పంచాయతీ లో కాంగ్రెస్ పార్టీ రెండు వర్గాలుగా చీలిపోయి సర్పంచ్ బరిలో నిలిచారు.మార్కెట్ కమిటి చైర్మన్ ఇర్పా శ్రీనివాసరావు ( వర్గం)ఇర్పా వసంత్ వర్గాల మధ్య హోరాహోరీగా గెలుపు కోసం ప్రయత్నాలు చేయగా అనుస్యంగా ఇర్పా వసంత్ వర్గం వార్ ఒన్ సైడ్ అయ్యింది.ఎనిమిది వార్డు సభ్యులతోపాటు సర్పంచ్ అభ్యర్థి ఘనవిజయాన్ని సాధించారు.గత పంచాయతీ ఎన్నికల్లో విజయం సాదించిన ఇర్పా ఉమ రెండవసారి కూడా విజయం సాదించి పంచాయతీ లో పాగా వేసింది.ఈ సందర్భంగా నూతన సర్పంచ్ ఉమా ప్రభాతవార్త తో మాట్లాడుతూ నా విజయానికి కృషిచేసిన అందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

## నాల్గవసారి సర్పంచ్ గా ఎన్నికైన సరియం రాజమ్మ

దుమ్ముగూడెం. ప్రభాతవార్త దుమ్ముగూడెం మండలంలో ఆసక్తికరంగా ఫలితం కోసం ప్రజలు ఎదురుచూసిన లక్ష్మీ ్మ నగరం గ్రామపంచాయతీ సర్పంచ్ ఎన్నికల పోటీల్లో సిపిఎం బలపరిచినసరియం రాజమ్మ నాలుగవసారి సర్పంచ్ గా విజయం సాధించింది సిపిఎం పార్టీ కార్యకర్తగా ఐద్వా నాయకురాలుగా పార్టీలో పనిచేసిన రాజమ్మ 2006 సంవత్సరంలో లక్ష్మీ ్మనరం గ్రామపంచాయతీ సర్పంచ్ గా పోటీ చేసి మొదటిసారి ఎన్నికయింది మూడుసార్లు సర్పంచ్గా గెలిచిన రాజమ్మను నాలుగవసారి కూడా ఆ పార్టీ లక్ష్మీ ్మనగరం పంచాయతీలో బరిలో దింపింది హోరా హోరీగా జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మడకం ఐశ్వర్య పై రాజమ్మ 23 ఓట్ల మెజార్టీతో గెలుపొందింది దీంతో సిపిఎం పార్టీ మద్దతు దారుల్లో ఆనందం వెల్లువిరిసాయి అందరితో చనువుగా ఉంటూ అందరి సర్పంచిగా పేరుగాంచిన రాజమ్మ నాలుగోసారి విజయం సాధించడం రికార్డుగా ఉంది గ్రామపంచాయతీ ఎన్నికల్లో తనను గెలిపించినందుకు గ్రామ పంచాయతీ ఓటర్లకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు అలాగే మండల హెడ్ క్వార్టర్ అయిన లక్ష్మీ ్మనగరం గ్రామపంచాయతీ అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని ఆమె అన్నారు

# స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ హవా

## అధిక సర్పంచ్‌లు కాంగ్రెస్‌కే

### 2వ స్థానంలో బిఆర్ఎస్,3వ స్థానంలో బిజేపి

నెల్లికుదురు,డిసెంబర్ 11, ప్రభాతవార్త











తొలివిడుత స్ధానిక సంస్థల ఎన్నికల్లో మండలంలో ఎక్కువ మొత్తం కాంగ్రెస్ సర్పంచ్‌లు ఎన్నికకాగ,బిఅరన్ఎస్‌తోపాటు బిజేపికి కొన్ని గ్రామసర్పంచ్‌లను గెలుపొందాయి,మొత్తంగా మండలంలో కాంగ్రెస్ పార్టీ హవా కొనసాగింది.గ్రామ పంచాయతీల వారిగా ప్రటించిన సర్పచ్‌ల ఫలితాల్లోకి వెళితే......కాంగ్రెస్ పార్టీ గెలు పొందిన సర్పంచ్‌లు 1) నెల్లికుదురు పులి వెంకన్న కాంగ్రెస్ 2)వావిలాల గోగుల మమత కాంగ్రెస్ 3) బంజర మాలోతు బాలక్రిష్ణ కాంగ్రెస్ 4)నల్లగుట్ట తండ గుగులోతు హేమలత కాంగ్రెస్ 5) హేనుమాన్‌నగర్ తండ గుగులోతు అశోక్ కాంగ్రెస్ 6)జామ్లు తండ గుగులోతు సోమన్న కాంగ్రెస్ 7) దుర్గా భవాణితండ భూక్య వీరన్న కాంగ్రెస్ 8) హేమ్లా తండ గుగులోతు అరుణ కాంగ్రెస్ 9)బడితండ భిలావత్ ధనమ్మ ఇండిపెండెంట్ 10) సౌళ్ళతండ గుగులోతు సుజాత కాంగ్రెస్ 11) పార్వతమ్మ గూడెం ఎదెళ్ళ పూలమ్మ (సర్పంచ్ ఏకగ్రీవం) 12) సీతరాం పురం ధరావత్ బాస్కర్ కాంగ్రెస్ 13) వస్త్రాం తండ గుగులోతు కరుణ కాంగ్రెస్ 14) రాజ్యతండ ధరావత్ విజయ కాంగ్రెస్ 15) బోటిమీదితండ జాటోతు రాంసింగ్ ఇంటిపెండెంట్ 16) రాజులకొత్తపల్లి కొండ జనార్ధన్‌రెడ్డి బిఅర్ఎస్ 17) బ్రాహ్మణకొత్తపల్లి చిర్ర యాకాంతం గౌడ్ బిఅర్ఎస్ 18) నర్సింహులగూడెం గొడుగు జ్యోతి బిఅర్ఎస్ 19)



రామన్నగూడెం బండి శ్రీను బిఅర్ఎస్ 20) రత్తిరాంతండ గుగులోతు సుజాత బిజేపి 21) మేచరాజుపల్లి పెద్దతండ బానోతు సుధారాణి బిజేపి 22) నైనాల యాసం రమేస్ బిఅర్ఎస్ 23)కాశ్యతండ బోడ నర్సింహా బిఅర్ఎస్ 24) ఎర్రబెల్లిగూడెం గుండెబోయిన ఉషారాణి కాంగ్రెస్ రెబల్ 25) శ్రీరామగిరి మాదిరి ప్రశాంత్ కాంగ్రెస్ 26) ఆలేరు నాయిని పద్మ కాంగ్రెస్ 27) మేచరాజుపల్లి తూర్పాటి శంకర్ బిఅర్ఎస్ 28) రావిరాల కత్తుల కళ్యాణి కాంగ్రెస్ 29) మదనతూర్తి వడ్లకొండ రాధ బిఅర్ఎస్ 30) కాచికల్ ఇట్టె లీల కాంగ్రెస్ 31) మునిగలవీడు బొల్లికొండ చైతన్య కాంగ్రెస్ గెలిపొందినట్లు సమాచారం.

## కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపిస్తేనే గ్రామాల అభివృద్ధి

### -ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి

సంగెం, డిసెంబర్ 11, ప్రభాతవార్త

కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపిస్తేనే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని పరకాల నియోజకవర్గ ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు. గ్రామపంచాయతీ స్థానిక ఎన్నికల ప్రచారంలో భాగంగా గుంటూరుపల్లి, కాపుల కనపర్తి, ఆశలపల్లి, గవిచర్ల, రామచంద్రాపురం, లోహిత, షాపూర్, తీగరాజుపల్లి, సోమ్లాతండా, కొత్తగూడెం, తిమ్మాపురం, నరసానగర్, ఏలుగూరు స్టేషన్, బికోజినాయక్ తండ, ఎలుగురు రంగంపేట గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ అధికార కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను మాత్రమే సర్పంచులు, వార్డు నెంబర్లుగా గెలిపించి తమ గ్రామాలను అన్ని రంగాల్లో అభివృద్ధి పరుచుకొని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుకోవాలని ఆయన అన్నారు. త్వరలోనే రాష్ట్రంలో నూతన పింఛన్లను మార్చి 31 తర్వాత అర్హులైన లబ్ధిదారులకు కొత్త పింఛన్లను అందిస్తామని, గత ఎన్నికల్లో మహిళలకు ఇచ్చిన హామీల్లో భాగంగా మహిళలకు 2500 పథకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసి తీరుతుందని మహిళలు ఎలాంటి అపోహలకు గురికావద్దని ఆయన అన్నారు. రైతులకు మూడు కోట్ల 67 లక్షల రుణమాఫీ చేశామని, అదేవిధంగా రైతులకు 18 లక్షల 50వేల సన్న వడ్ల బోనస్ త్వరలోనే తమ అకౌంట్లోకి జమ చేస్తుందని ఆయన అన్నారు. గత ఎన్నికల మ్యానిఫెస్టోలో పెట్టిన ఆరు గ్యారెంటీలతోపాటు ఇతర హామీలను కూడా దశలవారీగా పూర్తిగా అమలు చేసి తీరుతుందని, గత కెసిఆర్ కుటుంబ పాలనలో చేసిన అప్పులకు నేడు కాంగ్రెస్ ప్రభుత్వం నెలకు 6, 500 కోట్లు చెల్లిస్తుందని ఆయన తెలిపారు. నాడు కేసీఆర్ సంక్షేమాల పేరుతో రాష్ట్రాన్ని దోచుకొని వేలకోట్లకు అధిపతి అయ్యాడని ఇంతవరకు ఉమ్మడి తెలుగు రాష్ట్రంలో ఏ ముఖ్యమంత్రి సంపాదించని సంపాదన దోచుకొని తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చాడని నాటి కెసిఆర్ పాలనపై రేవూరి గాటుగా విమర్శించారు. ఇందిరమ్మ ఇండ్లు రెండవ విడత త్వరలోనే మంజూరు చేస్తామని, ప్రతి ఒక్క అర్హులైన పేదవారికి పార్టీలకు అతీతంగా రేషన్ కార్డు కలిగిన ప్రతి కుటుంబానికి ఇండ్లు ఇస్తామని ఆయన హామీ ఇచ్చారు. ప్రతిపక్షాలు చేస్తున్న ప్రేలారోపణలు ఎవరు నమ్మవద్దని వారి మాటలను నమ్మి మోసపోయి ఓటును దుర్వినియోగం చేసుకోవద్దని, కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులకు ఓటు వేసి అత్యంత అధిక మెజారిటీతో గెలిపించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు కొండేటి కొమరారెడ్డి, సంగెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చోల్లేటి మాధవరెడ్డి, మండల నాయకులు గుమ్మడి హరిబాబు కాపుల కనపర్తి సొసైటీ చైర్మన్ దొమ్మటి సంపత్ గౌడ్ ,కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులు కరుజుగుత్త గోపాల్, ధనికల కవిత శ్రీనివాస్, వేల్పుల సంపత్, పులి రమేష్ ,భాషపాక సదయ్య, కొంగర మల్లమ్మ, సదరం చంద్రమోళి, బానోతు మోహన్ నాయక్, ఆయా గ్రామాల సర్పంచ్ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. నాయకులు అంజన్ రావు, ఎండి పాషా, ఇటుకల సుమన్, కందికొండ వెంకన్న, ఇటుకల రాములు రంగరాజు, మహేష్ చంద్ర, మైనాల రవీందర్, సొసైటీ డైరెక్టర్ సోల గుడి భాస్కర్, సోషల్ మీడియా ఇన్చార్జి కందికొండ సన్నీ, ఇటుకాల వీరయ్య, కరుజు గుత్త గోపాల్, గజ్జల ఏలియా, యూత్ నాయకులు సోలగుడి ప్రమోద్, ఇటుకాల రంజిత్, ఇటుకాల పవన్, కార్తీక్, భరత్, స్థానిక నాయకులు రంగరాజు బిక్షపతి, ఇటుకాల రాములు, మైనాల చిరంజీవి, వార్డు మెంబర్ల అభ్యర్థులు, తదితర నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





## టాస్‌లో గెలుపొందిన ఎల్లారెడ్డిగూడెం సర్పంచ్ స్వతంత్ర అభ్యర్థి

రఘునాథపల్లి, డిసెంబరు 11 ప్రభాతవార్త :



తొలిదశ స్థానిక సంస్థల ఎన్నికల్లో రఘునాథపల్లి మండలంలోని ఎల్లారెడ్డిగూడెం గ్రామంలో గురువారం పోలింగ్ నిర్వహించగా గ్రామంలో మొత్తం 473ఓట్లు ఉండగా 427 ఓట్లు పోలయ్యాయి. అందులో కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి గంపల నరసయ్యకు 210రాగా, స్వతంత్ర అభ్యర్థి గడ్డం జోజికి 210ఓట్లు పోల్ అయ్యాయి. అందులో 7ఓట్లు చెల్లకుండా పోయాయి. దీంతో ఇద్దరికీ సమానంగా ఓట్లు పోల్ కావడంతో అభ్యర్థులు రీకౌంటింగ్ చేయాలనీ ఎన్నికల రిటర్నింగ్ అధికారిని కోరగా ఎన్నికల అధికారులు మళ్లీ కౌంటింగ్ చేయగా మళ్లీ ఇద్దరికీ సమానంగా ఓట్లు పోలైనట్లు అధికారులు లెక్క తెల్చారు. దీంతో ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఎన్నికల నిబంధన మేరకు టాస్ వేయగా స్వతంత్ర అభ్యర్థి గడ్డం జోజి గెలుపొందినట్టు ఎన్నికల అధికారుల ప్రకటించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు గట్టి బందబస్తు ఏర్పాటు చేశారు.

## అంతరాయాలు లేకుండా ఎన్నికల ప్రక్రియ సజావుగా జరగాలి..

### -సాధారణ ఎన్నికల పరిశీలకులు ఫణీంద్ర రెడ్డి

### -పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన ఎన్నికల పరిశీలకులు

ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి జిల్లా బ్యూరో




గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణలో భాగంగా ఘనపురం, రేగొండ, మొగుళ్లపల్లి మండలాల్లో ఏర్పాటు చేసిన వివిధ పోలింగ్ కేంద్రాలను ఎన్నికల సాధారణ పరిశీలకులు ఫణీంద్ర రెడ్డి గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన పోలింగ్ కేంద్రాల్లో సాగుతున్న పోలింగ్ సరళిని సమీక్షి ంచి, పోలింగ్ స్థావరాల్లో ఏర్పాటు చేసిన సౌకర్యాలను పరిశీలించారు. ఓటర్లు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు ప్రతి పోలింగ్ కేంద్రంలో తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. అలాగే, పోలింగ్ ప్రక్రియను పూర్తిగా పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. ఎటువంటి వివాదాలు, అంతరాయాలు లేకుండా ఎన్నికల ప్రక్రియ సజావుగా కొనసాగుతున్నట్లు ఆయన పేర్కొన్నారు.

## బిఆర్ అంబేద్కర్ యూనివర్సిటీ పీజీ తరగతులు వాయిదా

ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 11 ప్రభాతవార్త :

ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో గల డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయ స్టడీ సెంటర్‌లో 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించి ఈనెల 14న జరిగే పీజీ మొదటి సంవత్సరం తరగతులను గ్రామ పంచాయితీ ఎన్నికల కారణంగా వాయిదా వేయడం జరిగిందని కోఆర్డినేటర్ సుంకరి జ్యోతి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.

# మొదటి విడత పోలింగ్‌తీరును పరిశీలించిన అబ్జర్వర్, కలెక్టర్

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

జనగామ జిల్లాలోని చిల్పూర్, స్టేషన్‌ఘన్‌పూర్, రఘునాథపల్లి, జఫర్‌గడ్, లింగాలఘణపురం మండలాల్లో గ్రామపంచాయతీ ఎన్నికల్లో భాగంగా గురువారం జరుగుతున్న మొదటి విడత పోలింగ్ తీరును ఎన్నికల అబ్జర్వర్ రవికిరణ్, జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా క్షేత్రస్థాయిలో సందర్శించి పరిశీలించారు. ఈసందర్భంగా ముందుగా కలెక్టరేట్ నుంచి వెబ్‌కాస్టింగ్ ద్వారా వివిధ మండలాల పోలింగ్ సరళిని పరిశీలించారు. అనంతరం లింగాలఘణపురం మండలం నెల్లుట్ల, రఘునాథపల్లి మండలంలోని నిడిగొండ గ్రామ పంచాయతీ పరిధిలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను ఎన్నికల అబ్జర్వర్ రవికిరణ్, జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా సందర్శించారు. ఈసందర్భంగా ఓటరు జాబితాలో ఓటర్లకు క్రమసంఖ్య సరిచూసుకొని ఓటింగ్ ప్రక్రియను నిర్వహించాలని ప్రిసైడింగ్ అధికారులకు సూచించారు. పోలింగ్ నిర్వహణను, ఏర్పాట్లను పరిశీలించి సిబ్బందికి తగు సూచనలు ఇచ్చారు. ఆయా పోలింగ్ కేంద్రాల్లో ఓటింగ్‌శాతం ఎప్పటికప్పుడు నిర్దేశిత ఫార్మాట్‌లో నమోదు చేయాలని స్టేజ్-2 రిటర్నింగ్ అధికారిని ఆదేశించారు. మధ్యాహ్నం ఒంటిగంటలోపు పోలింగ్ కేంద్రం ఆవరణలో ఓటువేసేందుకు క్యూలో ఉన్న వారందరికి ఓటు సద్వినియోగం చేసుకునేందుకు అవకాశం కల్పించాలన్నారు.

- పోలింగ్ కేంద్రం సందర్శించిన అదనపు కలెక్టర్..:

స్టేషన్‌ఘన్‌పూర్ మండలం రాఘవాపూర్ పోలింగ్ కేంద్రాన్ని గురువారం జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్ సందర్శించి పరిశీలించారు. ఈసందర్భంగా ఎన్నికల సిబ్బందికి పలు సూచనలు చేశారు.

**-మధ్యాహ్నం ఒంటిగంట వరకు మండలాల వారీగా పోలైన ఓట్ల వివరాలు..:**

జిల్లాలోని చిల్పూర్‌లో మొత్తం 31129ఓట్లకు గాను పురుషులు 15380, మహిళా ఓటర్లు 15749మంది ఉన్నారు. ఉదయం 9గంటల వరకు 6,961ఓట్లు పోల్‌కాగా, 11గంటల వరకు 13,329ఓట్లు పోల్ నమోదు కాగా, మధ్యాహ్నం ఒంటి గంట వరకు 23,719ఓట్లు పోల్ (76.20శాతం) నమోదు అయినట్లు జిల్లా ఎన్నికల అధికారులు తెలిపారు. అదేవిధంగా స్టేషన్‌ఘన్‌పూర్‌లో మొత్తం 26031ఓట్లకు గాను పురుష ఓటర్లు 12906, మహిళా ఓటర్లు 13124మంది ఉన్నారు. కాగా, ఉదయం



9గంటల వరకు 6767ఓట్లు నమోదు కాగా, 11గంటల వరకు 14362ఓట్లు, మధ్యాహ్నం ఒంటిగంట వరకు 21184ఓట్లు పోల్ (81.38శాతం) నమోదు అయినట్లు తెలిపారు. అలాగే లింగాలఘణపురంలో మొత్తం 33356ఓట్లకు గాను పురుష ఓటర్లు 16323, మహిళా ఓటర్లు 17033 ఉన్నారు. కాగా, ఉదయం 9గంటల వరకు 6467ఓట్లు నమోదు కాగా, 11గంటల వరకు 16973ఓట్లు పోల్ కాగా, మధ్యాహ్నం ఒంటిగంట వరకు 23500ఓట్లు (70.45శాతం) నమోదు అయినట్లు తెలిపారు. అదేవిధంగా రఘునాథపల్లిలో మొత్తం 42007ఓట్లకు గాను పురుష ఓటర్లు 20780, మహిళా ఓటర్లు 21226మంది ఉండగా, వారిలో ఉదయం 9గంటల వరకు 8619ఓట్లు నమోదుకాగా, 11గంటల వరకు 23248ఓట్లు పోల్ కాగా, మధ్యాహ్నం ఒంటిగంట వరకు 33266ఓట్లు (79.19శాతం) నమోదు అయినట్లు తెలిపారు. జఫర్‌గడ్‌లో మొత్తం 33975ఓట్లకు గాను పురుష ఓటర్లు 16798, మహిళా ఓటర్లు 17176 ఉన్నారు. కాగా, ఉదయం 9గంటల వరకు 6127ఓట్లు నమోదు కాగా, 11గంటల వరకు 11874ఓట్లు పోల్ కాగా, మధ్యాహ్నం ఒంటిగంట వరకు 29154 ఓట్లు (85.81శాతం) నమోదు అయినట్లు తెలిపారు. మొదటి విడతలో భాగంగా నిర్వహించిన ఎన్నికల్లో మొత్తం 1,66,497మంది ఓటర్లకు గాను పురుష ఓటర్లు 82,187ఉండగా, మహిళా ఓటర్లు 84,308మంది ఉన్నారు. వారిలో ఉదయం 9గంటల వరకు జరిగిన పోలింగ్‌లో 34941ఓట్లు నమోదు కాగా, 11గంటల వరకు 79,786ఓట్లు, మధ్యాహ్నం ఒంటిగంట వరకు 1,30,823ఓట్లు (78.57శాతం) నమోదు అయినట్లు అధికారులు తెలిపారు.







## జిల్లాలో పూర్తయిన మొదటి విడత ఎన్నికల ప్రక్రియ

### - 87.33శాతం పోలింగ్ నమోదు

### - జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

రెండవ సాధారణ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో మొదటి విడత ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా పూర్తిచేయడం జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా తెలిపారు. గురువారం జిల్లాలోని స్టేషన్‌ఘన్‌పూర్, చిల్పూర్, రఘునాథపల్లి, జాఫర్గడ్, లింగాలగణపురం మండలంలో జరిగిన మొదటి విడుత ఎన్నికల సందర్భంగా 87.33శాతం పోలింగ్ నమోదు అయ్యిందన్నారు. జిల్లాలో పంచాయతీ ఎన్నికలు పకడ్బందీగా జరిగేందుకు పూర్తిస్థాయిలో చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు.మొదటి విడత ఎన్నికల ప్రక్రియలో సూక్ష్మ పరిశీలకులు, ఫ్లయింగ్ స్క్వాడ్, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, పంచాయతీ, కార్యదర్శులు, పోలీస్ సిబ్బంది, పోలింగ్ అధికారులు సమన్వయంతో సమర్థవంతంగా విధులు నిర్వహించారని తెలిపారు. ఎలాంటి ఇబ్బందులు తలెత్తే అవకాశం లేకుండా పారదర్శకమైన ఎన్నికలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈనెల 14, 17తేదీలలో జరగనున్న 2వ, 3వ విడతల ఎన్నికలను కూడా అధికారులు ప్రశాంత వాతావరణంలో జరిగే విధంగా సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు.



## ఎన్నికల సామాగ్రి స్వీకరణ కేంద్రాన్ని పరిశీలించిన సీఈవో

రాజాపేట, డిసెంబర్ 11 ప్రభాతవా

రాజపేట మండలంలోని గ్రామపంచాయతీ ఎన్నికల సామాగ్రి స్వీకరణ కేంద్రాన్ని అదనపు జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి శోభారాణి గురువారం పరిశీలించారు. భోజనశాలను పరిశీలించినారు

## తుర్కపల్లి మండలంలో గెలుపొందిన సర్పంచులు

తుర్కపల్లి ,డిసెంబర్ 11 ప్రభాతవా ర్త

తుర్కపల్లి మండలంలో గ్రామపంచాయతీ ఎన్నికలు నిర్వహించారు మండలంలో.33 గ్రామపంచాయతీలో 5 గ్రామపంచాయతీలు ఏకగ్రీవం అయ్యాయి. గురువారం నిర్వహించిన ఎన్నికల్లో 11 గ్రామపంచాయతీలు కాంగ్రెస్ అభ్యర్థులు గెలుపొందగా 3 గ్రామపంచాయతీలో బీఆర్ఎస్ అభ్యర్థులు గెలుపొందగా, 1 అభ్యర్థి ఇండిపెండెంట్గా గెలిచారు

## లక్కీడ్రాతో సర్పంచ్ అభ్యర్థి గెలుపు..

రాజాపేట, డిసెంబర్ 11, ప్రభాతవార్త



సర్పంచ్ ఎన్నికల్లో సమానంగా పోలైన ఓట్లు. దీంతో అదృష్టం వరించింది బిఆర్ఎస్ అభ్యర్థికి. వివరాల్లోకి వెళితే...యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండలం లక్ష్మక్క పల్లి గ్రామంలో బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు బలపరిచిన అభ్యర్థులకు ఓట్లు సమానంగా పోలయ్యాయి. బీఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థి ఇండ్ల రాజయ్యకు 148 ఓట్లు రాగా కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థి వేముల సురేందర్ రెడ్డి కి సైతం 148 ఓట్లు వచ్చాయి దీంతో అధికారులు లక్కీ డ్రా తీసి బీఆర్ఎస్ అభ్యర్థి ఇండ్ల రాజయ్య గెలుపొందినట్లు ధ్రువీకరించారు. దీంతో బిఆర్ఎస్ నేతలు హర్షం వ్యక్తం చేశారు.

## తాళం వేసిన ఇంట్లో చోరీ,



రాజాపేట, డిసెంబర్ 11 ప్రభాతవార్త:

తాళం వేసిన ఇంట్లో చోరీ జరిగిన సంఘటన గురువారం వెలుగులోకి వచ్చినది. సోమారం గ్రామానికి చెందిన భాస్కర్ రెడ్డి 15 రోజుల క్రితం హైదరాబాదుకు వెళ్లారు. గురువారం తిరిగి వచ్చి చూసే వరకు తలుపులు పగలగొట్టి ఉన్నాయి. బీరువాలో ఉన్న ఆరు తులాల వెండి మాణిక్యాలు, ఇత్తడి మాణిక్యాలు రెండు, మూడు ఇతడి బిందెలు, రెండు ఇత్తడి తాంబూలాలు, ఐదు ఇత్తడి గిన్నెలు, ఇంట్లో ఉన్న నాలుగుమోటార్లు, కేబుల్ వైరు చోరీ జరిగినట్లు తెలిపారు. బాధితుడు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.

## పోస్టల్ బ్యాలెట్‌లో మార్పులు రావాలి..

జనగామ టౌన్, డిసెంబరు 11 ప్రభాతవార్త :

ప్రజాస్వామ్యంలో ఓటుహక్కు వినియోగించుకోవడం అందరి బాధ్యతే అయినా రహస్యంగా వేయాల్సిన ఓట్ పోస్టల్ బ్యాలెట్ విషయంలో ఇబ్బందిగా ఉందని, వీటిలో మార్పులు చేయాలని టీఎస్‌యుటీఎఫ్ రాష్ట్రనాయకత్వం ఎన్నికల సంఘానికి ప్రాతినిధ్యం చేసినా మార్పులు రాలేదని టీఎస్‌యుటీఎఫ్ జిల్లా అధ్యక్షులు పి.చంద్రశేఖర్‌రావు ఒక ప్రకటనద్వారా తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రధాన అవరోధం పోస్టల్ బ్యాలెట్‌లో పెన్ ద్వారా రైట్ గుర్తు వేయడం అనేది దీని స్థానంలో సాధారణంగా ఇచ్చే స్వస్తిక్ మార్క్ ఇస్తే బాగుంటుందని అభిప్రాయం వ్యక్తంచేశారు. అదే విధంగా పోస్టల్ బ్యాలెట్‌లను అన్ని ఓట్లలో కలిపి లెక్కిస్తే గోప్యత ఉంటుందన్నారు. కానీ ఇప్పుడు పోస్టల్ బ్యాలెట్ ముందు లెక్కించడం వల్ల ఎవరు ఎవరికి వేశారో తెలిసిపోయి ఇబ్బందులు వస్తున్నాయని, ఈసందర్భంగా ఓటు వేయడానికి ఉపాధ్యాయులు ఆసక్తి చూపించడం లేదన్నారు. ఓటు వేయడానికి స్వస్తిక్ మార్క్ ఉపయోగించడం, పోస్టల్ బ్యాలెట్‌ను అన్ని ఓట్లతో కలిపి లెక్కిస్తే గోప్యత ఉంటుందని, ఈ రెండు మార్పులు చేయడం ద్వారా ఎన్నికల విధులలో ఉన్న ఉపాధ్యాయులు ఓటు వేయగలుగుతారన్నారు.

# మెజార్టీ స్థానాల్లో హస్తము హవా

## అధికారపక్షానికి గట్టి పోటీనిచ్చిన బిఆర్ఎస్
## గ్రామపంచాయతీ ఎన్నికల్లో ఊహించని ఫలితాలు
## కాంగ్రెస్ 87, బిఆర్ఎస్ 49, సిపిఎం 1, సిపిఐ రెండు, బిజెపి 3, ఇతరులు 10 చొప్పున కైవాసం

**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త:**

గ్రామపంచాయతీ ఎన్నికల ఫలితాలు రాజకీయ వర్గాల్లో కొత్త చర్చలకు దారితీశాయి. మెజార్టీ స్థానాల్లో కాంగ్రెస్"హస్తం హవా" కొనసాగించినప్పటికీ, ప్రధాన ప్రతిపక్ష పార్టీ బీఆర్ఎస్ అనూహ్యంగా అనేక గ్రామాల్లో గట్టి పోటీ ఇచ్చి అధికారానికి చెమటలు పట్టించింది. ప్రభుత్వ పథకాలు, అభ్యర్థుల వ్యక్తిగత ఇమేజ్ కలిసొచ్చినా, ప్రతిపక్ష తరఫున వచ్చిన ప్రతిస్పందన స్థానిక నాయకత్వ బలాన్ని స్పష్టంగా ప్రతిబింబించింది. తొలి విడత జరిగిన ఎన్నికల్లో 153 స్థానాలు 87 స్థానాల్లో కాంగ్రెస్, 49 స్థానంలో బిఆర్ఎస్ ,సీపీఎం ఒక స్థానంలో, సిపిఐ రెండు స్థానాల్లో ,బిజెపి మూడు స్థానాల్లో ,ఇతరులు 10 స్థానాల్లో గెలుపొందినట్లు సమాచారం .ఆత్మకూరు బొమ్మలరామారం మండలాల్లో బిఆర్ఎస్ పార్టీ ఘనంగా పుంజుకున్నట్లు కనిపిస్తుంది. ఈ మండలంలో 35 గ్రామపంచాయతీ ఎన్నికలు జరిగితే అందులో బిఆర్ఎస్ 16 స్థానాలు, కాంగ్రెస్ 12 స్థాలు, బిజెపి 1, ఇతరులు ఆరు చొప్పున గెలుపొందారు. అదే ఆత్మకూరు మండలంలో 23 గ్రామ పంచాయతీలు ఉంటే 13 స్థానాలు కాంగ్రెస్, 9 బిఆర్ఎస్, బిజెపి ఒకటి చొప్పున గెలుపొందాయి. తుర్కపల్లి మండలంలో 33 గ్రామ పంచాయతీలు ఉండగా అందులో కాంగ్రెస్ 19 ,బిఆర్ఎస్ 8, ఇతరులు ఐదుగురు చొప్పున గెలుపొందినట్లు సమాచారం. ఆలేరు మండలంలో 15 గ్రామ పంచాయతీలు ఉండగా అందులో బిఆర్ఎస్ 6, కాంగ్రెస్ 8, సీపీఎం ఒకటి చొప్పున గెలుపొందారు.

**మెజార్టీ స్థానాల్లో హస్తం విజయం.**

.జిల్లా వ్యాప్తంగా జరిగిన పోలింగ్‌లో కాంగ్రెస్‌కు అనుకూల గాలివానలే వీచినట్లు ఫలితాలు చెబుతున్నాయి. ముఖ్యంగా గత ఏడాది అసెంబ్లీ ఎన్నికల తర్వాత గ్రామస్థాయి నాయకత్వం బలపడిన కాంగ్రెస్, స్థానిక సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టడం, హామీల అమలు వంటి అంశాలు ఓటర్లను ఆకర్షించాయి.బలహీనంగా భావించిన కొన్ని మండలాల్లో కూడా హస్తం ఆశించిన దానికంటే మెరుగైన ఫలితాలను సాధించింది.మహిళా ఓటర్లు, పింఛనుదారుల ఓట్లలో కాంగ్రెస్‌కు కొంత అధిక శాతం నమోదయ్యిందని రాజకీయ విశ్లేషకుల అంచనా.

**అధికారానికి గట్టి ఎదురుదెబ్బగా బిఆర్ఎస్**

అనూహ్యంగా, బీఆర్ఎస్ అనేక స్థానాల్లో భారీ పోటీతత్వాన్ని ప్రదర్శించింది. స్థానికంగా కోరుకుంటున్న అభివృద్ధి పనులు, గ్రామాల్లో పార్టీకి ఉన్న పాత నెట్వర్క్, మాజీ ప్రజాప్రతినిధుల ప్రభావంఇవి బీఆర్ఎస్‌ను మరింత బలపరిచాయి.కొన్ని కీలక గ్రామాల్లో తక్కువ తేడాలతో ఓటమి పాలవ్వడం గమనార్హం.బీఆర్ఎస్ క్యాడర్ క్రమశిక్షణ, గ్రామస్థాయిలో ఏర్పాటు చేసిన వర్గీకరణలు ప్రత్యేకంగా పనిచేశాయి.

**గ్రామాల్లో ఊహించని ఫలితాలు**

ఈ ఎన్నికలలో పెద్ద అనూహ్యాలు కనిపించాయి.దశాబ్దకాలంగా ఒకే పార్టీ ఆధిపత్యంలో ఉన్న పలు గ్రామాల్లో ప్రజలు వ్యతిరేక తీర్పు ఇచ్చారు.యువత, కొత్త ఓటర్ల నిర్ణయం పలు చోట్లసమీకరణాలను మార్చేసింది.కొన్ని గ్రామాల్లో స్వతంత్ర అభ్యర్థులు సైతం ప్రధాన పార్టీలను ఢీకొని విజయం సాధించడం ఆసక్తికరం.

**పోలీసుల కట్టుదిట్టమైన బందోబస్తు**

..ఎన్నికల రోజు జిల్లాలో పోలింగ్ శాంతియుతంగా కొనసాగింది.సమస్యాత్మకంగా గుర్తించిన కేంద్రాల్లో అదనపు ఫోర్స్, వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేయడంతో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు నమోదు కాలేదు.పోలింగ్ శాతం కూడా ఊహించిన దానికంటే అధికంగా నమోదై గ్రామస్థాయి ప్రజాస్వామ్యం బలపడినట్లు కనిపించింది.ఈ ఫలితాలు రాబోయే ఎన్నికల రాజకీయ సమీకరణాలకు ముందస్తు అంచనాలు చెప్పినట్లుగా ఉన్నాయి.అధికార పక్షం ప్రజా అనుసంధానాన్ని మరింత బల పరచుకోవాల్సిన అవసరాన్ని ఈ ఫలితాలు సూచించగా..బీఆర్ఎస్ మళ్లీ పునర్వ్యవస్థీకరణ దిశగా అడుగులు వేస్తుందని పార్టీ అంతర్గతంగా చర్చ.

## ఎన్నికల ప్రక్రియను పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఎస్పీ



**.నూతనకల్.. డిసెంబర్ 11 ప్రభాతవార్త..**

మండల కేంద్రంతోపాటు మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో ఎన్నికల ప్రక్రియ లెక్కింపు ను సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందు లాల్ పవర్ ఎస్పీ నరసింహులు గురువారం పరిశీలించారు.అనంతరం వారు మాట్లాడుతూ ఎన్నికలను ప్రశాంతంగా జరిగేందుకు సహకరించాలని గ్రామంలో అలజడులు సృష్టిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.గ్రామంలో శాంతియుత వాతావరణం నెలకొల్పడం కోసం పౌరుల సామరస్యం,సమన్వయం ముఖ్యమని తెలిపారు. చట్టబద్ధంగా జరిగిన ఎన్నికల ఫలితాలను ప్రతిఒక్కరూ గౌరవించాలని కోరారు.ఎవ్వరూ ప్రతీకార చర్యలకు పాల్పడవద్దని పేర్కొన్నారు.ముఖ్యంగా యువకులు కేసుల్లో చిక్కుకొని తమ బంగారు భవిష్యత్తుని ఆగం చేసుకోవద్దు అని కోరారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి రవీందర్ రెడ్డి,సీఐ నరసింహారావు, ఎమ్మార్వో శ్రీనివాస్ రావు ఎంపీడీవో సునీత ఎస్సై నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో గెలుపొందిన సర్పంచులు

**మద్దిరాల/ డిసెంబర్ 11:ప్రభాత వార్త**

:కాంగ్రెస్ పార్టీకి చెందిన 8 మంది సర్పంచులు గుమ్మడవెల్లి చెవిటి లింగమ్మ మెజార్టీ 173 రెడ్డిగూడెం తీగల ఉపేంద్ర వెంకన్న మెజార్టీ 96 రామచంద్రపురం బోయిని శ్రీదేవి తిరుమలేష్ 38 చౌవుల తండా భానోత్ అఖిల నాగు నాయక్ మెజార్టీ 79 గోరంట్ల అంగిరేకుల రామ్మూర్తి యాదవ్ 115 కుక్కడం మద్దెల మల్లమ్మ 210 బిఆర్ఎస్ కు చెందిన 8 మంది సర్పంచులు తూర్పు తండా వీరన్న ఒకటి చందుపట్ల పాల్వాయిక్ కరుణాకర్ 95 జి కొత్తపల్లి మునగాల భాస్కరరావు 125 కుంటపల్లి కుందూరు విష్ణువర్ధన్ రెడ్డి 40 మల్లు కళింగ రెడ్డి 18 గుట్ట కింది తండా ఏకగ్రీవం రమేష్ ముకుందాపురం మీసాల సాగరిక మోహన్ 265 మద్దిరాల రాంపాక నాగరాజు మెజార్టీ 57 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు

## రాజాపేట మండలంలో కాంగ్రెస్ పైచేయి.

**రాజాపేట, డిసెంబర్ 11 ప్రభాతవార్త.**

రాజపేట మండలంలో సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీపై చేయి సాధించింది. 23 గ్రామ పంచాయతీలకు గానుకాంగ్రెస్ పార్టీ 11, బీఆర్ఎస్ పార్టీ 7, బీజేపీ 1 సాధించారు. ఏకగ్రీవంగా కాంగ్రెస్, బీ ఆర్ఎస్ పార్టీ చెరొకటి పొందారు. గెలుపొందిన వారు ఇలా ఉన్నారు. కాంగ్రెస్ పార్టీ సర్పంచులు..కాల్వపల్లి ఇంజ లక్ష్మి ,బసంతాపురం మెండు రత్నమాల, జాల గంధ మల్ల నవనీత నరసింహులు, పాముకుంట రంగా నరేష్ గౌడ్, నర్సాపురం ఎమ్మ శిరీష నాగరాజు, చల్లూరు భీమగాని రూప బాల నర్సయ్యగౌడ్, పారుపల్లి మోత్కుపల్లి జ్యోతి ప్రవీణ్, నెమిల పులి రాజు, దూది వెంకటాపురం నడిమింటి నరేష్, సోమారం గొలుసుల అనూషయాకుబ్ , కొండ్రెడ్డి చెరువు ఉప్పరీ నరేష్, బీఆర్ఎస్ సర్పంచులు..బూరుగుపల్లి చింతల సంపత్, లక్ష్మక్కపల్లి ఇండ్ల రాజయ్య, సింగారం కొండ ప్రమీల పండరి, రఘునాధపురం పల్లె సంతోష్ గౌడ్, న్యూజాల ఠాకూర్ లావణ్య ధర్మేందర్ సింగ్, రేణికుంట కర్రె వెంకటేశం, కుర్రారం బొడ్డు భాస్కర్ ఎన్నికయ్యారు. బీజేపీ 1 రాజాపేట కోయ మధు ఎన్నికయ్యారు. బొందుగుల,బేగంపేట కౌంటింగ్ కొనసాగుతున్నది.

## ఆలేరు మండలంలో కాంగ్రెస్ జోరు

**ఆలేరు, డిసెంబర్ 11, ప్రభాతవార్త**

:తెలంగాణ రాష్ట్ర 2వ సాధారణ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ఆలేరు మండలంలో రాజకీయ వేడి పెరిగింది. మండలానికి చెందిన 16 గ్రామ పంచాయతీలలో బైరాం నగర్ సర్పంచ్ పదవికి కాంగ్రెస్ అభ్యర్థి కంపరాజు వెంకటేశ్వరరాజు ఎవరూ ప్రత్యర్థిగా నిలవకపోవడంతో ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.మిగిలిన 15 గ్రామ పంచాయతీ ఎన్నికలు గురువారం నిర్వహించగా, కాంగ్రెస్–బీఆర్ఎస్ మధ్య నువ్వానేనా అనేట్టుగా పోటీ చోటుచేసుకుంది. హోరాహోరీగా సాగిన ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ 8 సర్పంచ్ స్థానాలు, బీఆర్ఎస్ 6 స్థానాలు, సీపీఐఎం 1 స్థానం కైవసం చేసుకున్నాయి.కాంగ్రెస్ గెలిచిన సర్పంచ్ అభ్యర్థులు పటేల్ గూడెం, గ్యార కుమారస్వామి కందిగడ్డ తండా, బోరి లాల్ సాయి గూడెం, గ్యార కవిత సంపత్,మందనపల్లి సిరామర్తి రేణుక నర్సయ్య,కొల్లూరు జనగాం సుధారాణి శ్రీపాల్ రెడ్డి,శారజీపేట కాంతి మధు,గొలనుకొండ యదిరెడ్డి,మంతపురి పసుల సతీష్ రెడ్డి ,బీఆర్ఎస్ గెలిచిన సర్పంచ్ అభ్యర్థులు కొలనుపాక బెదరబోయిన యాకమ్మ వెంకటేష్,శ్రీనివాసపురం వడ్ల శోభన్ బాబు, రాఘవాపురం పరిదే మమతా సంతోష్ గుండ్లగూడెం ఏ.సి.రెడ్డి మంజుల మహేందర్ రెడ్డి,టంగుటూరు జుకంటి అనిల్ కుమార్, శర్బనపురం మొగులగాని నర్సయ్య,మొత్తం ఫలితాలు కాంగ్రెస్ - 9,బిఆర్ఎస్ - 6సీపీఐఎం - 1

## నేడు విద్యుత్ సరఫరా లో స్వల్ప అంతరాయం

**త్రిపురారం, డిసెంబర్ 11. ప్రభాతవార్త:.**

త్రిపురారం 33/11 విద్యుత్ ఉపకేంద్రం నుండి నిడమనూరు మండలం ముకుందాపురం 11 కె.వి పారిశ్రామిక ఫీడర్ పరిధిలో బ మ రమత్తు పనులు ఉన్నందున ఈనెల 12న ఉదయం పదిన్నర గంట నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయపడుతున్నట్లు విద్యుత్ ఏఈ అడా వత్ బా లు తెలిపారు. గురువారం పరిధిలోని కంప సాగర్ ఆదర్శ పాఠశాల, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం, కృషి విజ్ఞాన కేంద్రం, వ్యవసాయ పరిశోధనా స్థానం, పాలిటెక్నిక్ కళాశాల పరిధిలోని విద్యుత్ వినియోగదారులకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతున్నందున వినియోగదారులు విద్యుత్ సిబ్బంది, అధికారులకు సహకరించాలన్నారు.


విలేకరులు కావలెను

ప్రముఖ తెలుగు జాతీయ దిన పత్రిక వార్త లో
పనిచేయుటకు ఈ కింది సెంటర్‌లో
అనుభవం కలిగిన విలేకరులు కావలెను.
అనుభవం కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత

నల్లగొండ జిల్లా : దేవరకొండ, మునుగోడు, కేతుపల్లి, శాలిగౌరారం, నల్లగొండ, కన్నెగల్,
సూర్యాపేట జిల్లా : పెన్‌పహాడ్, అనంతగిరి, పాలకవీడు, ఆత్మకూర్ ఎస్

వార్త
సంప్రదించ వలసిన చిరునామా
జె. వెంకట రత్నం
రీజినల్ మేనేజర్
సెల్ : 8008003364